అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్.
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్.
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :22 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 23 - సెప్టెంబర్- 2025

## కాంగ్రెస్?కు అది బాగా అలవాటు అందుకే ఈశాన్య రాష్ట్రాలు పరిస్థితి ఇలా!:

కష్టతరమైన అభివృద్ధి పనులను వదిలేయడం కాంగ్రెస్ స్వాభావికమైన అలవాటు - ప్రధాని విమర్శలు



ఢిల్లి : కష్టతరమైన అభివృద్ధి పనులను వదిలేయడం కాంగ్రెస్ పార్టీకున్న 'స్వాభావికమైన అలవాటు' అని, దీని వల్ల ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడిందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. అరుణాచల్?ప్రదేశ్?లోని ఇటానగర్?లో రూ.5,100 కోట్లకుపైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించిన మోదీ, ఇందిరా గాంధీ పార్క్?లో జరిగిన ర్యాలీలో ప్రసంగించారు. ఈ సందర్భంగా, 'నవరాత్రి మొదటి రోజు నుంచి జీఎస్టీ 2.0 అమల్లోకి రావడం, దైనందిన వస్తు, సేవల రేట్లు తగ్గడంతో, పండుగ సీజన్?లో ప్రజలు డబుల్ బొనాంజా పొందుతారని' మోదీ పేర్కొన్నారు. "ఢిల్లీ నుంచి ఈశాన్య భారతదేశాన్ని అభివృద్ధి చేయలేమని నాకు తెలుసు. అందుకే నేను కేంద్ర మంత్రులను, అధికారులను ఈ ప్రాంతానికి తరచుగా పంపించా. నేను స్వయంగా 70 సార్లు ఇక్కడకు వచ్చాను. అయితే కాంగ్రెస్?కు ఒక సహజమైన అలవాటు ఉంది. అది ఏమిటంటే, వారు ఎప్పుడూ అభివృద్ధి పనులు చేపట్టరు. ఒక వేళ ఏ పనైనా కష్టమని అనిపిస్తే, దానిని వదిలేస్తారు. కాంగ్రెస్? పార్టీకి ఉన్న ఈ అలవాటు వల్ల అరుణాచల్?ప్రదేశ్?తోపాటు ఈశాన్య రాష్ట్రాలన్నింటికీ గణనీయమైన స్థాయిలో హాని కలిగింది. కొండలు, అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం సవాల్?తో కూడుకున్న పని. అందుకే కాంగ్రెస్ ఈశాన్యాన్ని వెనుకబడిన ప్రాంతంగా ప్రకటించి, దీని అభివృద్ధిని మరిచిపోయింది. కానీ మా హయాంలో ఒకప్పుడు రోడ్లు నిర్మించడం అసాధ్యం అని భావించిన ప్రాంతాల్లో ఇప్పుడు ఆధునిక రహదారులు నిర్మితమయ్యాయి." మిగతా..2లో

## సమస్యలు తీరకుంటే స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించండి




కేటీఆర్‌ను కలిసిన నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఆర్ఆర్ఆర్ బాధితులు

ఆర్ఆర్ఆర్ బాధితులు ఐక్యంగా ఉండాలన్న కేటీఆర్

స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరిస్తే సమస్య ఢిల్లీ వరకు వెళుతుందని వ్యాఖ్య

హైదరాబాద్: ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరించని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## యుద్ధం అక్కర్లేదు... పీవోకే మనదే అవుతుంది

- మొరాకో పర్యటనలో భారతీయ సమాజాన్ని ఉద్దేశించి రాజ్ నాథ్ ప్రసంగం
- పీవోకే ప్రజలు మేం కూడా భారతీయులమే అంటున్నారని వెల్లడి
- పీవోకే తనంత తానే భారత్ లో విలీనం అవుతుందని వ్యాఖ్యలు




పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను స్వాధీనం చేసుకునేందుకు యుద్ధం చేయాల్సిన అవసరం లేదని, అది తనంతట తానుగానే భారత్‌లో విలీనం అవుతుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. పీవోకేలో పరిస్థితులు మారుతున్నాయని, అక్కడి ప్రజలే పాకిస్థాన్ పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. మొరాకో పర్యటనలో ఉన్న ఆయన, అక్కడి భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీవోకేలో ప్రజలు పాకిస్థాన్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, స్వేచ్ఛ కోసం ఉద్యమిస్తున్నారని ఆయన తెలిపారు. "పీవోకేలో డిమాండ్లు ఇప్పటికే మొదలయ్యాయి.

## హీరోయిజం చూపిస్తున్నావా.. ఎక్కడికి రావాలో చెప్పు నేనే వస్తా: రెచ్చిపోయిన కవిత




- గాజుల రామారంలో హైడ్రా కూల్చివేతల బాధితులను ఇవాళ కవిత పరామర్శించారు.
- వచ్చే నెల 6వ తేదీ లోపు బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

హైదరాబాద్ : శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. అరెకపూడి గాంధీ కబ్జా చేసిన 12 ఎకరాల సంగతేందీ? అని ప్రశ్నించారు. గాజుల రామారంలో హైడ్రా కూల్చివేతల బాధితులను ఇవాళ కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..

## తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ అభివృద్ధిపై
# సీఎం రేవంత్ స్పెషల్ ఫోకస్

తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు.

ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సీఎంకు వివరించారు అధికారులు.

మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.




హైదరాబాద్, సెప్టెంబర్ 22 : తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(సోమవారం) వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు అధికారులు. ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సీఎంకు వివరించారు అధికారులు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను

## అమెరికా నిబంధనల వల్ల మన వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న పొన్నం




- విదేశాల్లో ఉన్న 100 మంది భారతీయ సీఈఓలు దేశానికి సేవ చేయాలని పిలుపు
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని విదేశాల్లోని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి

అమెరికాతో దౌత్య సంబంధాలను సమర్థంగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికాలోని కఠిన నిబంధనల వల్ల ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం వెళుతున్న మన దేశ విద్యార్థులు, యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## గుజరాత్ తీరంలో మంటల్లో చిక్కుకున్న నౌక

గుజరాత్‌లోని పోర్‌బందర్ జెట్టీ వద్ద ఓ నౌకలో భారీ అగ్నిప్రమాదం

బియ్యం, పంచదార లోడుతో సోమాలియా వెళ్లాల్సి ఉండగా ఘటన

వేగంగా వ్యాపించిన మంటలు



గుజరాత్‌లోని పోర్‌బందర్ తీరంలో తీవ్ర కలకలం రేగింది. జెట్టీ వద్ద నిలిపి ఉంచిన ఓ భారీ సరుకు రవాణా నౌక అగ్నికి ఆహుతైంది. మంటలు వేగంగా వ్యాపించి నౌక మొత్తాన్ని చుట్టుముట్టడంతో పరిస్థితి అదుపు తప్పింది. తీరంలో పెను ప్రమాదం జరగకుండా నివారించేందుకు, అధికారులు మండుతున్న నౌకను సముద్రంలోకి నెట్టివేశారు. వివరాల్లోకి వెళితే, జామ్‌నగర్‌కు చెందిన హెచ్ఆర్ఎం అండ్ సన్స్ అనే సంస్థకు చెందిన ఈ నౌకలో పంచదార, బియ్యం వంటి సరుకులు ఉన్నాయి. ఈ లోడుతో నౌక సోమాలియాలోని మిగతా..2లో

## వందే భారత్ వచ్చేస్తోంది - ఈ రైళ్లను ఆపేయండి!'

గంటల తరబడి నిలిపే రైళ్లతో ప్రయాణికుల అసహనం

ప్రధాన స్టేషన్ అయినా ప్రాధాన్యత లేని భువనగిరి

విజ్ఞప్తులు చేసినా స్పందనలేని అధికారులు



హైదరాబాద్: 'ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చింది' అన్నచందంగా వందే భారత్ సూపర్ ఫాస్ట్ రైళ్ల రాకపోకల మూలంగా ప్యాసింజర్ల, ఎక్స్‌ప్రెస్ రైళ్లను గంటల కొద్ది ఆపడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మధ్యాహ్న టైంలో యాదాద్రి భువనగిరి, ఆలేరు, కాజీపేట, జనగామ, వరంగల్‌కు వెళ్లే ప్రయాణికులు గోల్కొండ రైలు ఎక్కాలంటేనే వామ్మో అని అంటున్నారు. ఆర్టీసీ బస్సుల్లో సీట్లు దొరక్క రైలు ఆశ్రయిస్తే గంటల తరబడి నిలిపివేస్తున్నారు. చేరాల్సిన టైమ్ పెంచుతూ రైల్వేశాఖ ప్రయాణికులకు చుక్కలు చూపుతోంది. మిగతా..2లో


## కొత్త జీఎస్టీ శ్లాబులపై స్పందించిన మాజీ సీఎం వైఎస్ జగన్




- పన్నుల వ్యవస్థలో ఇదొక విప్లవాత్మక పరిణామం ప్రశంస
- సామాన్య ప్రజానీకానికి ఎంతో మేలు జరుగుతుందని వ్యాఖ్య
- ప్రయోజనాలు తుది వినియోగదారులకు చేరాలని ఆశాభావం
- ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహం లభిస్తుందని వెల్లడి

## జీఎస్టీ సంస్కరణలతో మేడిన్ ఇండియా
# మరింత బలోపేతం: సీఎం చంద్రబాబు

- జీఎస్టీ సంస్కరణలతో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.
- బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.
- స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు.




అమరావతి, సెప్టెంబర్ 22: జీఎస్టీ సంస్కరణలతో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ.8వేల కోట్ల లాభం కలుగుతుందని తెలిపారు. స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు. ఇవాళ(సోమవారం) జీఎస్టీ సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో మాట్లాడారు సీఎం చంద్రబాబు.

దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి..

## టీటీడీ పరకామణి అక్రమాలపై సిట్ వేస్తున్నామన్న లోకేశ్



- వైసీపీ హయాంలో కేసును నీరుగార్చారని విమర్శ
- 106 కేసులను ఎదుర్కొని మెగా డీఎస్సీ విజయవంతం చేశామని వెల్లడి

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి విభాగంలో జరిగిన అవకతవకలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ కేసును నీరుగార్చారని, అసలైన దొంగను అరెస్ట్ చేయకుండా కేవలం 41ఏ నోటీసులు ఇచ్చి వదిలేశారని ఆయన ఆరోపించారు. ఈరోజు అసెంబ్లీ ప్రాంగణంలో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన లోకేశ్.. జగన్ బృందం మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

## టీటీడీ పరకామణి అక్రమాలపై సిట్ వేస్తున్నామన్న లోకేశ్

దేవుడి దగ్గర నాటకాలు ఆడటం వల్లే, ఆ దేవుడే వారికి తగిన శిక్ష వేశాడని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కేసులో మరిన్ని వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉందని, తిరుపతి కల్తీ నెయ్యి వ్యవహారంలోనూ కీలక ఆధారాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజా-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో అభివృద్ధి పనులు చేపడుతుంటే, వాటిని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ జగన్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని లోకేశ్ విమర్శించారు. సామాన్యులకు వేగంగా, మెరుగైన సేవలు అందించేందుకే వైద్య కళాశాలలు, విమానాశ్రయాలు, రోడ్ల నిర్మాణంలో పీపీపీ విధానాన్ని అనుసరిస్తున్నామని వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు ఏ పనీ చేయని జగన్, ఇప్పుడు తాము చేస్తుంటే అడ్డుకోవడం సరికాదన్నారు. తన అనుచరులకు ఇచ్చిన కాంట్రాక్టులు చేజారిపోతున్నాయనే కడుపుమంటతోనే జగన్ ఇలా ప్రవర్తిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అక్టోబరు నుంచి రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ స్పష్టం చేశారు. జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటర్ అందుబాటులోకి వస్తుందని, తాత్కాలికంగా దాని కార్యకలాపాలను విట్ యూనివర్సిటీ నుంచి నిర్వహిస్తామని తెలిపారు.

## యుద్ధం అక్కర్లేదు... పీవోకే మనదే అవుతుంది: రాజ్ నాథ్ సింగ్

మీరు నినాదాలు వినే ఉంటారు. 'నేను కూడా భారతీయుడినే' (మెయిన్ భీ భారత్ హూన్) అంటూ అక్కడ నినాదాలు మిన్నంటుతున్నాయి. కాబట్టి మనం బలప్రయోగం చేయాల్సిన అవసరం రాదు" అని రాజ్‌నాథ్ వివరించారు. ఐదేళ్ల క్రితం కశ్మీర్ లోయలో సైనికులతో మాట్లాడినప్పుడు కూడా ఇదే విషయాన్ని తాను చెప్పానని ఆయన గుర్తుచేశారు. పీవోకేను తిరిగి చేజిక్కించుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' సమయంలో చేజార్చుకుందంటూ విపక్షాలు విమర్శలు చేస్తున్న తరుణంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మే 7న జరిగిన ఆ ఆపరేషన్‌లో భారత్‌కు పైచేయి ఉన్నప్పటికీ, కేవలం కాల్పుల విరమణ ఒప్పందంతో సరిపెట్టుకుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇదే ప్రసంగంలో, ఇతర దేశాల చర్యలపై భారత్ సంయమనంతో వ్యవహరిస్తుందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎగుమతులపై 50% సుంకాలు విధించినా, రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు 25% జరిమానా విధించినా తాము వెంటనే స్పందించలేదని అన్నారు. "విశాల హృదయం ఉన్నవారు ప్రతీదానికి వెంటనే స్పందించరు" అంటూ ఆయన భారత దౌత్య వైఖరిని పరోక్షంగా సమర్థించుకున్నారు.

## గుజరాత్ తీరంలో మంటల్లో చిక్కుకున్న నౌక

బొసాసో నగరానికి బయలుదేరాల్సి ఉంది. అయితే, జెట్టీ వద్ద ఉండగానే ఒక్కసారిగా నౌకలో మంటలు చెలరేగాయి. అవి క్షణాల్లోనే విస్తరించి భారీ ఎత్తున ఎగసిపడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో, జెట్టీకి, సమీపంలోని ఇతర నౌకలకు ప్రమాదం జరగకుండా ఉండేందుకు అధికారులు ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. మంటల్లో కాలిపోతున్న నౌకను తీరం నుంచి దూరంగా సముద్రంలోకి తరలించారు. ప్రస్తుతం ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

### కొత్త జీఎస్టీ శ్లాబులపై స్పందించిన

## మాజీ సీఎం వైఎస్ జగన్

దేశవ్యాప్తంగా నేటి నుంచి అమల్లోకి వచ్చిన కొత్త జీఎస్టీ (వస్తు, సేవల పన్ను) శ్లాబులపై ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. జీఎస్టీలో చేపట్టిన క్రమబద్ధీకరణను ఆయన స్వాగతించారు. సరళమైన, న్యాయమైన పన్నుల వ్యవస్థను రూపొందించే దిశగా ఇది ఒక విప్లవాత్మక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కొత్త విధానం వల్ల వస్తువులు, సేవలు ప్రతి పౌరుడికి మరింత సులభంగా, అందుబాటు ధరల్లో లభించేందుకు మార్గం సుగమం అవుతుందని జగన్ పేర్కొన్నారు. "జీఎస్టీ పునర్నిర్మాణం సరళమైన, న్యాయమైన పన్ను వ్యవస్థ వైపు ఒక విప్లవాత్మక అడుగు. వస్తువులు, సేవలను ప్రతి పౌరుడికి మరింత సరళంగా, సరసమైనదిగా మార్చడానికి ఈ చర్యలు ఎంతో తోడ్పడతాయి" అని ఆయన అన్నారు. అమలు ప్రక్రియలో తొలినాళ్లలో కొన్ని ఫిర్యాదులు, నిర్వహణలో లోపాలు ఉండవచ్చని అభిప్రాయపడుతూనే, ఇదొక నిరంతర ప్రక్రియ అని జగన్ తెలిపారు. అంతిమంగా దీని ప్రయోజనాలు సామాన్య వినియోగదారులకు కచ్చితంగా చేరుకుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ఇది కచ్చితంగా ఆర్థిక వ్యవస్థలో వినియోగానికి, మరింత పెట్టుబడులకు అవసరమైన ప్రోత్సాహాన్ని ఇస్తుంది" అని ఆయన తన పోస్టులో వివరించారు.

## సమస్యలు తీరకుంటే స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించండి

నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన ఆర్‌ఆర్‌ఆర్ బాధితులు సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్‌ఆర్‌ఆర్ బాధితులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తే మీ సమస్య ఢిల్లీ వరకు వెళుతుందని ఆయన అన్నారు. సమస్యలపై మాట్లాడటానికి తమకు అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు. కత్తి వాళ్ల చేతిలో పెట్టి యుద్ధం బీఆర్‌ఎస్‌ను చేయమంటే ఎలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల భూముల్లో నుంచి రోడ్డు వెళ్లకుండా అలైన్‌మెంట్ మార్చడం కొత్తేమీ కాదని అన్నారు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు వేసినప్పుడు కూడా అష్టవంకర్లు తిప్పారని విమర్శించారు. గతంలో ఓఆర్‌ఆర్‌కు భూసేకరణ సమయంలో భూమికి బదులు భూమిని ఇచ్చారని గుర్తు చేశారు. ట్రిపుల్ ఆర్ వల్ల భూమి కోల్పోతున్న రైతులకు భూమి కావాలంటే పోరాటం చేయవచ్చని కేటీఆర్ అన్నారు. అలైన్‌మెంట్ శాస్త్రీయంగా ఉండాలని ఉద్యమం చేద్దామని ఆయన అన్నారు.

## తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ అభివృద్ధిపై సీఎం రేవంత్ స్పెషల్ ఫోకస్

ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్‌తో పాటు, విచ్చలవిడిగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీ-లొకేట్ చేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## అమెరికా నిబంధనల వల్ల మన వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న పొన్నం

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పర్యటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మన దేశానికి చెందిన సుమారు 100 మంది ప్రముఖులు ఇతర దేశాల్లోని కంపెనీలకు సీఈఓలుగా పనిచేస్తున్నారని పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. వారి తెలివితేటలు, సేవలు మన దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. పరిశ్రమల స్థాపనకు ఇక్కడి ప్రభుత్వాలు రెడ్ కార్పెట్ పరుస్తున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా, విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసులు తిరిగి రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టాలని, తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధికి చేయూతనివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకుముందు, మంత్రి పొన్నం ప్రభాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి హుస్నాబాద్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులతో పాటు, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను కూడా ఆయన పరిశీలించారు.

## కాంగ్రెస్?కు అది బాగా అలవాటు- అందుకే ఈశాన్య రాష్ట్రాలు పరిస్థితి ఇలా!:

### మొదటి పేజి తరువాయి

"ఒకప్పుడు ఎవరూ ఊహించని సెలా సొరంగం ఇప్పుడు సాకారమైంది. ఇది అరుణాచల్?ప్రదేశ్?కు గర్వకారణమైన గుర్తింపు. హొలొంగి విమానాశ్రయంలో కొత్త టెర్మినల్? నిర్మించాం. అందువల్ల నేరుగా ఇక్కడి నుంచి నేరుగా ఢిల్లీకి విమాన సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. దీని వల్ల విద్యార్థులు, పర్యాటకుల ప్రయాణం ఎంతో సులభతరం అయ్యింది. అంతేకాదు రైతులు తమ ఉత్పత్తులను పెద్ద మార్కెట్లకు తరలించడానికి ఇది ఎంతో సహాయపడుతుంది" అని ప్రధాని మోదీ అన్నారు.

**కాంగ్రెస్? అందుకే పట్టించుకోలేదు!**

అరుణాచల్?ప్రదేశ్?లో కాంగ్రెస్?కు కేవలం 2 లోక్?సభ స్థానాలు మాత్రమే ఉన్నాయి. అందుకే ఈ ప్రాంతాన్ని కాంగ్రెస్ పట్టించుకోలేదని మోదీ ఆరోపించారు. "2014లో మేము అధికారంలోకి వచ్చాక, దేశాన్ని కాంగ్రెస్? మనస్తత్వం నుంచి విముక్తి చేయాలని నేను సంకల్పించాను. ఏ రాష్ట్రంలోనైనా సరే ఓట్లు లేదా సీట్ల సంఖ్య అనేది మా ప్రభుత్వానికి ముఖ్యంకాదు. దేశంగా మాకు ఫస్ట్?. మా ఏకైక మంత్రం 'నాగరిక్? దేవో భవ' (పౌరుడే మాకు దేవుడు)" అని మోదీ అన్నారు. "మా హయాంలో అరుణాచల్?ప్రదేశ్ ముందుకు సాగుతోంది. ఈ రోజు ప్రకటించిన కొత్త విద్యుత్ ప్రాజెక్టులు రాష్ట్రాన్ని ప్రధాన విద్యుత్? ఉత్పత్తిదారుగా మారుస్తాయి. వేలాది ఉద్యోగాలను సృష్టిస్తాయి. తక్కువ ధరకే విద్యుత్ సౌకర్యం అందిస్తాయి. అలాగే విద్య, వైద్యం, వ్యాపారం, ప్రయాణ సౌకర్యాలు ప్రతి పౌరుడికి అందుబాటులోకి తెచ్చి, వారి జీవితాన్ని సులభతరం చేయడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోంది."



- ప్రధాని మోదీ

ప్రధాని మోదీ సోమవారం అరుణాచల్?ప్రదేశ్?లోని షి యోమీ జిల్లాలోని యార్జెప్? నదిపై 2 జలవిద్యుత్ ప్రాజెక్టులకు, తవాంగ్?లో ఒక కన్వెన్షన్? సెంటర్?కు శంకుస్థాపన చేశారు. వీటితోపాటు రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 2030 నాటికి భారత్? 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మోదీ తెలిపారు.

**ఇకపై ఢిల్లీకి ఈశాన్యం దూరం కాదు!**

ఇకపై ఢిల్లీ (కేంద్ర ప్రభుత్వం)కి ఈశాన్య ప్రాంతం దూరం కాదని, గత దశాబ్దకాలంలో కేంద్ర మంత్రులు ఈ ప్రాంతాన్ని కనీసం 800 సార్లు సందర్శించారని, తరచూ మారుమూల ప్రాంతాల్లో ఉంటున్నారని మోదీ అన్నారు. "ప్రధానికి నేను ఈశాన్య రాష్ట్రాలకు 70 కంటే ఎక్కువ సార్లు వచ్చాను. గతవారమే, నేను మిజోరం, మణిపూర్?, అసోంలలో పర్యటించాను. ఈశాన్యం హృదయపూర్వకంగా మాకు దూరంగా లేదు. మేము ఢిల్లీని మీ ఇంటి ముందుకు తీసుకువచ్చాం. దేశంలో మొదటిసారిగా సూర్యోదయాన్ని చూసే రాష్ట్రం అరుణాచల్?ప్రదేశ్?. దశాబ్దాల నిర్లక్ష్యం తరువాత ఇది అభివృద్ధి అనే మొదటి కిరణాలను అందుకుంటోంది" అని మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈశాన్య రాష్ట్రాల్లోని సరిహద్దు గ్రామాలను నిర్లక్ష్యం చేశాయని, అందువల్లే ఈ ప్రాంతాల నుంచి ప్రజలు వలస వెళ్లారని మోదీ ఆరోపించారు. "వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ ద్వారా అరుణాచల్?లోని 450కి పైగా సరిహద్దు గ్రామాలకు రోడ్లు, విద్యుత్?, ఇంటర్నెట్?, పర్యాటక సౌకర్యాలను కలిగించాం. ఇవి కొత్త పర్యాటక కేంద్రాలుగా మారుతున్నాయి. అలాగే ఉడాన్ పథకం కింద మారుమూల ప్రాంతాల్లో హెలీపోర్టులను అభివృద్ధి చేస్తాం" అని మోదీ అన్నారు.

**జీఎస్టీ సంస్కరణలు**

"అరుణాచల్?ప్రదేశ్?లో తన పర్యటన మూడు ముఖ్యమైన సందర్భాలతో అనుసంధానమైందని- అవి నవరాత్రి ప్రారంభం, జీఎస్టీ సంస్కరణల అమలు, అభివృద్ధి ప్రాజెక్టుల ఆవిష్కరణ. నయా జీఎస్టీ సంస్కరణల వల్ల పండుగ సీజన్?లో ప్రజలకు రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయి. ముఖ్యంగా మహిళలకు ఇది ఆర్థికంగా ఎంతో సహాయపడుతుంది" అని మోదీ చెప్పారు. మునుపటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పన్నులను పెంచుతూ ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపేదని, కానీ తమ ప్రభుత్వం పన్నుల భారాన్ని తగ్గించి, ప్రజలకు ఉపశమనం కల్పించదని మోదీ పేర్కొన్నారు.


## జీఎస్టీ సంస్కరణలతో మేడిన్ ఇండియా మరింత బలోపేతం: సీఎం చంద్రబాబు

### మొదటి పేజి తరువాయి

గృహోపయోగ వస్తువుల వినియోగం బాగా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. దేశీయ ఉత్పత్తులు కొనాలని.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశం చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగు వారాల్లో జీఎస్టీపై 65 సమావేశాలు ఏపీలో నిర్వహిస్తామని వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్ అని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో అనేక మార్పులు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వర్ణాంధ్ర దిశగా ముందుకెళ్లేందుకు జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

**జీఎస్టీపై యాక్షన్ ప్లాన్..**

'జీఎస్టీపై ఓ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని ప్రధానమంత్రి నరేంద్ మోదీ చెప్పారు. జీఎస్టీ ఫలితాలు పేదలు, అన్నివర్గాల స్టేక్ హోల్డర్‌లకు చేర్చాలి. దీనికి 30 రోజులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. దీని అమలుకు ఒక కమిటీ వేశాం. హెచ్‌ఆర్డీ మంత్రి లోకేష్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లతో ఈ కమిటీ వేశాం. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త దశకు నాంది పలుకుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఏపీకి సంబంధించి ప్రగతిశీల విధానాల ద్వారా పేద, మధ్యతరగతి జీవితాలను మార్చాలి. దీనికి సూపర్ జీఎస్టీ, సూపర్ సిక్స్, పీ4లు ఏపీని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి. ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికీ బెనిఫిట్ వస్తుంది. మన రాష్ట్రానికి రూ.8వేల కోట్ల లబ్ధి ఉంటుంది. చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుంది. ఎంఎస్‌ఎంఈలకు ఊపు వస్తుంది. మేక్ ఇన్ ఇండియాకు దోహదం చేస్తుంది. మన బ్రాండ్‌లు అంతర్జాతీయ బ్రాండ్‌లు అవుతాయి. సెల్ఫ్ రిలయంట్ ఎకానమీకి ఇది దోహదం చేస్తుంది. భారతీయ ఉత్పత్తులను కొంటే అది కేవలం ఒక లావాదేవి మాత్రమే కాదు.. అది మన సమాజ అభివృద్ధికి హామీ' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు..



**జీఎస్టీపై అవగాహన...**

'ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్లి అగ్రికల్చర్, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తాం. జీఎస్టీ సవరణలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. చాలా వరకూ 15వేల గ్రామ సచివాలయాల్లో మీటింగ్‌లు పెట్టి అందరినీ ఇన్వాల్వ్ చేస్తాం. 10వేల రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం. అక్టోబర్ 7, 8 తేదీల్లో విద్యాసంస్థల్లో జీఎస్టీ గురించి వివరిస్తాం. అక్టోబర్ 9న విలేజ్ హెల్త్ సెంటర్‌లు, వెల్ నెస్ సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. బిల్డింగ్ వర్కర్లతో అక్టోబర్ 11న 850 సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. విలేజ్ సెక్రటేరియట్, రైతు సేవా కేంద్రాల్లో ఎక్కడికక్కడ ఒక్కొక్కరినీ ఏర్పాటు చేసి ప్రజల్లోకి తీసుకెళ్తాం. మీడియా, హోర్డింగ్స్, ఇంటర్వ్యూలు ఇవ్వడం, పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలు, సెలబ్రెటీలతో మాట్లాడించి అన్ని చేస్తాం. ఎమ్మెల్యేలు ఇచ్చే అంశాలను కూడా మంత్రి వర్గ ఉపసంఘం ఇంక్లూడ్ చేస్తుంది. ఈ సంవత్సరం బ్రహ్మాండంగా ఆనందంగా పండుగలను ప్రజలు చేసుకోవాలి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## వందే భారత్ వచ్చేస్తోంది - ఈ రైళ్లను ఆపేయండి!'

### మొదటి పేజి తరువాయి

ప్రయాణికుల విలువ అయిన టైం వృథా : సికింద్రాబాద్ - యాదాద్రి భువనగిరి - కాజీపేట జంక్షన్ రైలు మార్గంపై విశాఖపట్నం, నాగ్‌పూర్‌లకు వెళ్లే 2 వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు ప్రతి రోజూ ఉదయం, మధ్యాహ్నం ఒంటి గంట మధ్య రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ 2 రైళ్లను కేవలం సికింద్రాబాద్ ఆ తరువాత వరంగల్ రైల్వే స్టేషన్‌లలో మాత్రమే నిలుపుదల చేస్తున్నారు. వీటి కోసం కాజీపేట జంక్షన్ వయా భువనగిరి నుంచి సికింద్రాబాద్‌కు, సికింద్రాబాద్-భువనగిరి-కాజీపేటల మధ్య ప్రయాణం చేయాల్సిన గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లను అదే పనిగా గంటల తరబడి ఆపేస్తున్నారు.దీనివల్ల ప్రయాణించే టైం పెరగడమే కాకుండా ప్రయాణికుల విలువైన సమయం వృథా అవుతోంది. రైల్వే ట్రాక్‌లు సరిపడా ఉన్నా ఎందుకు ఇలా నిలిపేస్తున్నారని అధికారులను అడిగితే సమాధానం ఇవ్వడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆందోళన చెందుతున్న సూపర్ ఫాస్ట్ రైలు ఎక్కే ప్రయాణికులు : యాదాద్రి భువనగిరి రైల్వేస్టేషన్‌లో డిజిటల్ డిస్‌ప్లే కోచ్ పొజిషన్ సిస్టం లేకపోవడంతో మ్యాన్‌వల్‌గానే రైల్వే టీసీ సిబ్బంది రైళ్లకు సంబంధించిన రిజర్వేషన్ కోచ్‌ల సమాచారం చదివేస్తున్నారు. ఇలా చేయడం వల్ల నిమిషం సేపు నిలిచే సూపర్ ఫాస్ట్ రైలు ఎక్కే ప్రయాణికులు గాబరా పడుతున్నారు. వెంటనే డిజిటల్ డిస్‌ప్లే ఏర్పాటు చేయాలని ఎన్ని విజ్ఞప్తులు వెళ్లినా అధికారులు పట్టించుకోవడం లేదని సమాచారం. భువనగిరికి ప్రాధాన్యం లేదా? : భువనగిరి రైల్వే స్టేషన్‌లో ఉన్న 3 ప్లాట్ ఫారాలపై మొత్తం 26 రైళ్లు మాత్రమే నిలుపుదల చేస్తున్నారు. వాటిలో 4 ప్యాసింజర్లు, 8 సూపర్ ఫాస్ట్‌లు, 14 ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. దక్షిణ్, సిర్పూర్ కాగజ్ నగర్, గౌతమి, కృష్ణా, పుష్‌పుల్, కాకతీయ, గోల్కొండ, భాగ్యనగర్, ఈస్ట్‌కోస్ట్, బీదర్, ఇంటర్‌సిటీ రైళ్లు మాత్రమే ఆగుతున్నాయి. వందే భారత్, శాతవాహన, తెలంగాణ, పద్మావతి తదితర రైళ్లు ఆగడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్‌కు సుమారు 49 కిలోమీటర్ల దూరంగా ఉండే శ్రీయాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి కొలువైన భువనగిరి జిల్లా ప్రధాన రైల్వే స్టేషన్‌కు దక్షిణ మధ్య రైల్వే (ద.మ.రై.) ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలా పక్షపాత ధోరణి వీడి వెంటనే భువనగిరి రైల్వే స్టేషన్?లో సూపర్ ఫాస్ట్‌లు, ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఎక్కువ సేపు నిలిపివేయడం ఆపివేయాలని ప్రయాణికులు రైల్వే అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



## హీరోయిజం చూపిస్తున్నావా?.. ఎక్కడికి రావాలో చెప్పు నేనే వస్తా: రెచ్చిపోయిన కవిత

### మొదటి పేజి తరువాయి

అరెకపూడి గాంధీ కబ్జా చేసిన 12 ఎకరాలను తొలగించాలన్నారు. కూలీ చేసుకొనే వాళ్ల ఇళ్లను కూల్చేస్తూ హీరోయిజం చూపిస్తున్నారా?అని హైడ్రా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దోళ్లను వదిలి పేదలపై ప్రతాపమా? కోర్టు చెప్పినా సరే ఆదివారం ఇళ్లు కూల్చుతారా? అంటూ హైడ్రాపై ఫైర్ అయ్యారు. పండుగ పూట పేదల ఉసురు తీసుకోకండని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రూ. 50 వేలు తక్షణ సాహాయం అందించాలని డిమాండ్ చేశారు. మళ్లీ హైడ్రా బుల్డోజర్ వస్తే నేనే అడ్డుగా నిలుచుంటానని హెచ్చరించారు. వెంచర్లు చేసి అమ్మటంతో చాలా మంది లక్షలు పెట్టి కొనుక్కున్నారు. వాళ్లకు ప్రభుత్వం డబ్బులు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎకరాల కొద్దీ పెద్దవాళ్లు చేసిన కబ్జాలు ప్రభుత్వానికి కనబడటం లేదా? పేదవాళ్ల భూములు మాత్రమే ప్రభుత్వానికి కనబడుతున్నాయా? ముందు వాటిని కూల్చాలన్నారు. వచ్చే నెల 6వ తేదీ లోపు బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

**రేవంత్ సర్కార్ పై ఎంపీ ఈటల ఫైర్....**

స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి వైఎస్ ప్రభుత్వంలో భూములు ఇచ్చారు. ఆనాడే కంచె వేసి ఉంటే ఈ భూములు కబ్జా అయ్యేవి కావన్నారు. పోచమ్మ బస్తీ చుట్టు పక్కల ఉన్న దాదాపు 4 వందల ఎకరాల్లో కబ్జాలు జరిగాయి. చాలా ప్రభుత్వాలు మారినప్పటికీ భూముల రక్షణను పట్టించుకోలేదని హైడ్రా హడావుడిగా వచ్చి పెద్ద వాళ్ల జోలికి పోకుండా...పేదల ఇళ్లను రాత్రికి రాత్రికి కూలగొట్టటం దారుణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు ఉన్నారు. మరోపక్క పండుగ ఉంది. ఈ సమయంలో వారి ఇళ్లు కూలగొట్టటం అమానుషం అన్నారు. గతంలోనే కోర్టు శని, ఆదివారాలు ఎవరి జోలికి వెళ్లవద్దని స్పష్టంగా చెప్పింది. వాళ్లకు న్యాయం కోసం కోర్టుకు వచ్చే అవకాశం ఇవ్వాలని కోరింది. అయినప్పటికీ ఆదివారం రోజు ఇళ్లను కూలగొట్టారని మండిపడ్డారు. గ్యాస్ బిల్లు, కరెంట్ బిల్లు ఉన్న వాళ్ల ఇళ్లను కూడా కూలగొట్టారు. పిల్లలు, ముసలి వాళ్లు ఉన్న కూడా పట్టించుకోలేదని పైగా నోటీసులు ఇచ్చామంటూ అబద్దాలు చెబుతున్నారని దుయ్యబట్టారు.

**వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్: సీఎం రేవంత్ రెడ్డి**



ఇక్కడ మొత్తంగా 200 లోపు కుటుంబాలు మాత్రమే ఉన్నాయని వీరికి డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలన్నారు. బాధితులతో కలిసి వారి వివరాలు తీసుకొని నేనే వస్తా. ఎక్కడకి రమ్మంటారో చెప్పాలన్నారు. ముఖ్యమంత్రే మున్సిపల్ మంత్రిగా ఉండి గడీలో ఉంటున్నారని ఆఫీస్ కు, సెక్రటేరియేట్ కు రారావడం లేదన్నారు. ఎక్కడ బాధలు చెప్పుకోవాలి. ప్రజా పాలన పేరుతో సమస్యలు చెప్పుకోవాలని అంటున్నారు. రెండేళ్లలో ముఖ్యమంత్రి ఒక్కసారి మాత్రమే ప్రజాపాలన వద్దకు వచ్చారని విమర్శించారు. అసలు ప్రజలు తమ బాధలు ఎవరికీ చెప్పుకోవాలి. బాధితుల వివరాలు తీసుకుంటున్నామన్నారు.

## అక్కడ విగ్రహం లేకుండానే దేవీ నవరాత్రులు- అమ్మవారికి గన్ సెల్యూట్

గూరా? సైనికుల దుర్గాపూజ చాలా స్పెషల్- దేవీ శరన్నవరాత్రుల వేళ విగ్రహం లేకుండా పూజలు- భక్తిశ్రద్ధలతో కలశ స్థాపన- దుర్గామాతకు గన్ సెల్యూట్

దేవీ శరన్నవరాత్రులు సోమవారం ప్రారంభం కావడంతో దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది. సాధారణ భక్తులంతా దుర్గాదేవి తొమ్మిది రూపాల ఆరాధనలో లీనమవగా, ఒకచోట మాత్రం విగ్రహం లేకుండానే దుర్గామాతకు పూజలు చేస్తున్నారు. విగ్రహానికి బదులుగా కలశాన్ని స్థాపించి నవరాత్రి పూజలను మొదలుపెట్టారు. కలశ స్థాపన సందర్భంగా తుపాకులతో గాల్లోకి కాల్పులు జరిపి మరీ అమ్మవారికి భక్తిపూర్వక వందనాలను సమర్పించారు. ఈ సంప్రదాయాన్ని భారత్‌లోని గూరా? సైనికులు 1880వ దశకం నుంచి కొనసాగిస్తున్నారు. ఏటా దేవీ శరన్నవరాత్రుల వేళ 1వ రోజున, 7వ రోజున, 9వ రోజున అమ్మవారికి గన్ సెల్యూట్ చేస్తున్నారు. ఈసారి తొలిరోజున (సెప్టెంబరు 22న) ఏమేం చేశారు? గత 145 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయంతో ముడిపడిన విశేషాలేమిటి? గూరా? సైనికులు ఎందుకు ఫేమస్? 'ఈటీవీ భారత్' కథనంలో తెలుసుకోండి.

బ్రిటీష్ కాలం నుంచే ఈ సంప్రదాయం

భారత్‌లోని గూరా? బెటాలియన్ సైనికులు ధైర్య సాహసాలకు మారుపేరు. 1815 సంవత్సరం నుంచే ఈ బెటాలియన్ ఉందని చెబుతుంటారు. మన దేశానికి స్వాతంత్ర్యం రాకముందు గూరా? బెటాలియన్ రెజిమెంట్లు బ్రిటీష్ ఇండియన్ ఆర్మీలో పనిచేసేవి. ఆ తర్వాత అవి భారత ఆర్మీలో చేరాయి. గూరా? బెటాలియన్ సైనికులు నీతి, నిజాయితీ, ధైర్య సాహసాలకు నిలువెత్తు నిదర్శనాలు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాలు నిర్వహించిన ఆపరేషన్లలో, వీఐపీలకు భద్రత కల్పించే వ్యవహారాల్లో ఈ విషయం చాలా సార్లు నిరూపితమైంది. దుర్గామాత ప్రసాదించే శక్తి వల్లే తాము ఇంత బాగా పనిచేస్తున్నామని గూరా? బెటాలియన్ సైనికులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. అందుకే ఝార?ండ్ రాజధాని రాంచీలోని గూరా? బెటాలియన్ సైనికులు 1880వ దశకం నుంచి ఏటా దేవీ శరన్నవరాత్రులను నిర్వహించడం మొదలుపెట్టారు.

గూరా? సైనికులు

పేర్లు మారినా- సంప్రదాయం కొనసాగుతోంది!

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 'గూరా? బెటాలియన్' పేరును 'బిహార్ మిలిటరీ పోలీస్'(బీఎంపీ)గా మార్చారు. బిహార్ రాష్ట్రం దక్షిణ భాగంలోని పలు జిల్లాలతో 2000 సంవత్సరం నవంబరు 15న ఝార?ండ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం 'బిహార్ మిలిటరీ పోలీస్' (బీఎంపీ) పేరును 'ఝార?ండ్ సాయుధ పోలీస్ 1'(జేఏపీ 1 - %జీూూ% 1)గా మార్చారు. పేర్లు తరచుగా మారినప్పటికీ, గూరా? సైనికులతో కూడిన ఈ బెటాలియన్ తమ సంప్రదాయాన్ని యథావిధిగా కొనసాగిస్తోంది. గత 145 ఏళ్లుగా దేవీ శరన్నవరాత్రుల వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తోంది.

దుర్గమ్మ పూజ చేస్తున్న గూరా? మహిళలు

గూరా? సైనికుల దేవీ నవరాత్రి పూజలు

దుర్గామాత శక్తిని ప్రసాదించే దేవత. దేశానికి సేవ చేసేందుకు తమకు శక్తియుక్తులను ఇస్తున్నది దుర్గామాతే అని 'ఝార?ండ్ సాయుధ పోలీస్ 1' 1) విభాగంలోని గూరా? సైనికులు ప్రగాఢంగా నమ్ముతారు. అయితే దేవీ నవరాత్రుల వేళ అమ్మవారిని ఆరాధించే వినూత్న సంప్రదాయం ద్వారా వీరు అందరి కంటే భిన్నంగా నిలుస్తున్నారు. దేవీ నవరాత్రుల వేళ అంతటా అమ్మవారి విగ్రహాన్ని నెలకొల్పుతారు. కానీ గూరా? సైనికులు దుర్గామాత శక్తికి ప్రతీకగా ఒక కలశాన్ని స్థాపిస్తారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వీటిలో గూరా? సైనికుల కుటుంబాలన్నీ పాల్గొంటాయి. కలశ స్థాపన చేసే సమయంలో, వారు తుపాకులతో గాల్లోకి కాల్పులు జరిపి అమ్మవారికి భక్తిభరిత వందనాన్ని

## ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులన్నీ తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లింగా నాయక్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 158 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు డి ఆర్ ఓ మంగీ లాల్ లకు విన్నవిస్తూ ఫిర్యాదు లు సమర్పించారు. అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. భూ సమస్యలు,ఆసరా పెన్షన్ లకు సంబంధించి పిర్యాదు లు వచ్చాయన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా పంచాయతీ రాజ్ ఈ ఈ ఉమేష్ కుమార్ రెవెన్యూ అధికారులు, సెక్షన్ సూపరింటెండెట్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవిశరన్నవరాత్రులు సందర్భంగా శ్రీ కనకదుర్గ విగ్రహ ప్రతిష్టాపన





**అక్షర విజేత మెంటాడ:** మండల కేంద్రమైన మెంటాడలో ఈరోజు నుండి (సోమవారం) దేవి శరన్నవరాత్రులు ప్రారంభం కావడంతో పెద్ద ఎత్తున భవాని మాలాధారణ భక్తులు, మహిళలు, యువత, పెద్దలు, చిన్నలు దుర్గాదేవి విగ్రహాన్ని మెంటాడ సంత తోట నుండి పురవీధులలో మేళ తాళాలతో ఊరేగింపుగా వచ్చి మండల వీధి మండపము నందు దుర్గాదేవి విగ్రహాన్ని గ్రామ పురోహితులు శ్యాంబాబు పంతులు గారిచే ప్రతిష్టింప చేశారు. అనంతరం చోడ చోపచారా, అష్టోత్తర శతనామావళి వేదమంత్రాలతో విశేష పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. మాలాధారణ చేసిన భవనిలు దుర్గాదేవి శరణు ఘోషను చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి దుర్గాదేవి ఆశీస్సులను పొంది అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## అధికార పార్టీ నాయకుల చేతిలో సీట్లు-అన్నదాతలకు పాట్లు

### యూరియా కోసం వెళ్లిన అన్నదాతలు అగచాట్లు



**అక్షర విజేత మెంటాడ :** మండల కేంద్రమైన మెంటాడలో ఉన్నత అధికారులు ఎంత ఆదేశాలు ఇచ్చిన వ్యవసాయ అధికారుల తీరు మారలేదు గతంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది స్థానిక అధికార పార్టీ నాయకుల చేతికి ముద్దగా యూరియా పంపిణీ సీట్లు ఇచ్చిన తర్వాత అన్నదాతలకు అరకొరగా యూరియాకు సీట్లు పంపిణీ చేశారు. ఆ నాయకులు వారి అనునయాలకు మూడు లేక రెండు సీట్లు పంపిణీ చేయడం జరిగింది. అధికార పార్టీనాయకులు వారి మనుషుల దగ్గర రెండు లేక మూడు సీట్లు ఉండడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. యూరియా కోసం వచ్చిన అన్నదాతలు ఉసురుమంటూ వెను తిరగడం జరుగుతుంది. ప్రభుత్వం అయితే మారింది గాని పరిపాలన ఒకేలా ఉందని అన్నదాతలు ఆశ్చర్యపోతున్నారు. యూరియాను అందరికీ అందేలా పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు

## రైతన్న నీకు ఎన్ని కష్టాలు..!

### గోపాల్పేట్ మండల కేంద్రంలో యూరియా కోసం ఎదురుచూపులు

### యూరియా కావాలా అయితే రేవంత్ రెడ్డిని అడుక్కోమన్న సిబ్బంది

### అయితే రేవంత్ రెడ్డి ఫోన్ నెంబర్ ఇవ్వాలన్న రైతులు

### సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ వీడియో



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండల కేంద్రంలోని యూరియా కోసం రైతులు కంటతడి పెట్టి కోవలసిన పరిస్థితి ఏర్పడింది. 1200 బ్యాగులు వస్తాయి రమ్మని చెప్పినా అధికారులు తీరా అక్కడికి వచ్చి చూస్తే ఒక్క బస్తా ఏరియా కూడా రాకపోవడంతో అధికారులను రైతులు ప్రశ్నించడం జరిగింది. దీంతో అక్కడ సిబ్బంది రేవంత్ రెడ్డిని అడుక్కోమని సమాధానం ఇచ్చారని. ఆగ్రహించిన రైతులు అయితే రేవంత్ రెడ్డి ఫోన్ నెంబర్ ఇవ్వాలని రైతులు సిబ్బందిని అడగడం జరిగింది. ఇదంతా వాట్సప్ గ్రూప్ సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతుంది

# దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన బతకమ్మ సంబరాలు









**అక్షర విజేత ఖమ్మం రూరల్:-** కళాశాల ఆవరణలో ప్రారంభమైన బతకమ్మ సంబరాలకి ముఖ్య అతిథిగా వచ్చిన కళాశాల దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు సేకరించిన ఆకులు మరియు పువ్వులతో ప్రకృతికి హాని కలిగించే రంగులను వాడకుండా కళాశాల లేడీ ఫ్యాక్టరీ మరియు విద్యార్థినులు బతుకమ్మలను అంగరంగ వైభవంగా సుందరికరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు కోలాటాలతో పాటలతో మరియు డీజే తో బతుకమ్మ పాటలకు డాన్సులు వేస్తూ కళాశాల ఆవరణకు మంచి శోభ ని తీసుకొని వచ్చారు. కళాశాలలో బీ.టెక్, ఎం.టెక్, ఎం.బీ.ఏ, ఒకేషనల్, పాలిటెక్నిక్ డిప్లమా, డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ మరియు తదితర వివిధ రకాల కోర్సులతోపాటు న్యూ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను కళాశాల ఖమ్మం నగరానికి పరిచయం చేస్తూ తద్వారా బహుళజాతి కంపెనీలని కళాశాలలకు రప్పించి విద్యార్థినీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా ఇస్తున్నామన్నారు. ప్రతిభ ఉండి 75 శాతం కన్నా ఎక్కువ మార్కులు డిగ్రీ కోర్సులో సాధించిన విద్యార్థినీ విద్యార్థులు తమ కళాశాలలో ఐసెట్ ద్వారా జాయిన్ అయితే విద్యార్థిని విద్యార్థులకు కళాశాల నందు యూనివర్సిటీ కి చెల్లించే ఫీజులు మరియు ఎగ్జామినేషన్స్ మరియు ఇతర ఫీజులు అన్నియు కూడా మెరిట్ స్కాలర్ షిప్ క్రింద కళాశాల నుంచి అందచేయగలమని దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ సందర్భంగా అందరికీ తెలియజేశారు. అదేవిధంగా కళాశాలలో ఏ సబ్జెక్ట్ లో నైనా నూటికి నూరు మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ లు కళాశాల నందు అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ కళాశాలలో ఎక్స్పిరియన్స్ బోధన సిబ్బంది తో ప్రైవేట్ కార్పొరేట్ హైదరాబాద్ కళాశాలలకు దీటుగా మంచి విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ వేడుకలలో డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ విద్యార్థినులు పావని, యామిని, సమత, సంధ్య, నాగమణి, చైతన్య, రక్షిత, స్రవంతి, దీక్షిత శ్రీ సాయి ఆట పాటలతో బతుకమ్మ ప్రాంగణాన్ని ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ ఇంచార్జ్ ప్రసాద్, శ్రీనివాస్, కళాశాల ఏవో చిరంజీవి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ చైతన్య , డిడియుజికెవై కళాశాల సిబ్బంది చరణ్, కోటి, రేష్మా, రమాదేవి, ఈశ్వరి, హేమలత విద్యార్థిని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉమ్మడి గోపాల్ పేట్ లో ఏ పార్టీ బలం ఎంత..?

### కొత్త ఓటర్లు జై కొట్టేది ఎవరికో..!?

### గోపాల్పేట్, రేవల్లి, ఏదుల, పార్టీకి మెజార్టీ ఇచ్చే మండలం ఏది?

### స్థానిక ఎలక్షన్స్ దగ్గర పడుతున్న సమయంలో తీవ్ర చర్చ

### అభివృద్ధి చేయడంలో మేము ముందున్నాం కనుక మేమే గెలుస్తాం అధికార పార్టీ

### ఈసారి ఓటర్లు బిఆర్ఎస్ వైపే అంటున్న ఆ పార్టీ నాయకులు

### కేంద్రం నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి, బిజెపి పార్టీ ప్రచారాలు

### బహుజన ఎజెండాతో ముందుకు వెళుతున్న బీఎస్పీ



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** స్థానిక ఎలక్షన్స్ దగ్గర పడుతుండడంతో వనపర్తి జిల్లా ఉమ్మడి గోపాల్పేట్ మండలంలో గల మూడు మండలాలలో ఏ పార్టీ బలం ఎంత అసలు అక్కడ ప్రజలు ఏ పార్టీకి పట్టం కడతారో తెలియక పార్టీ నాయకులు తలలు బాదుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్థానిక ఎలక్షన్లలో ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో తెలియకపోవడం ఉమ్మడి గోపాల్పేట్ మండల స్థాయిలో పరిస్థితి అర్థం కాకపోవడంతో పోటీ దారులు ఎటు తేల్చుకోలేకపోతున్నారు. ప్రస్తుత పరిస్థితులు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల మధ్య టపు ఫైట్ నడుస్తున్నట్లు కనిపిస్తుంది. అదేవిధంగా బహుజన ఎజెండా తో ఈసారి బీఎస్పీ కూడా బరిలో దిగే అవకాశం బలంగా కనిపిస్తుంది. కానీ ఈ పార్టీలో ఎవరి వైపు ఓటర్లు మొగ్గ చూపే అవకాశాలు ఉన్నాయో తెలియడం లేదు. రోజులు గడుస్తున్నాడంతో ఈసారి బరిలో ఉండే నాయకులు ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి తీవ్రస్థాయిలో అష్ట కష్టాలు పడుతున్నారనేది బహిరంగంగానే వినిపిస్తున్న మాట. ఉమ్మడి గోపాల్పేట్ మండలంలో మూడు మండలాలు ఉండగా అవి గోపాల్పేట్, రేవల్లి, ఏదుల ఈ మండల పరిధిలోని గ్రామాలలో లీడర్లు ఇప్పటికే తమ స్థాయిలో తాము లోలోపల ప్రచారాలు మొదలుపెట్టినట్లు వినిపిస్తున్న మాట. అలాగే ఓటర్ల నాడిని పసిగట్టడానికి ప్రయత్నిస్తూ మరోవైపు ప్రచార అస్త్రాలకు పదును పెడుతున్నారు. ఈ సమయంలో ఓటర్ల నాడిని అంచనా వేయడంలో ప్రధాన రాజకీయ పార్టీలు నాయకులు ముప్పు తిప్పలు పడుతున్నారనేది ఉమ్మడి గోపాల్పేట్ మండల స్థాయిలో జరుగుతుంది. అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాలు కూడా ఎత్తుకు పై ఎత్తు వేస్తూ ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి గోపాల్పేట్ మండల పరిధిలోని ఉన్న గ్రామాల కుటుంబాలు జీవన ఉపాధి కోసం పట్టణాలకు బతుకుతెరువుకు కోసం వెళ్లిన కుటుంబాలను కలుస్తూ ఓటింగ్ రోజు సొంత గ్రామాలకు వచ్చేలా ప్రాణాలిక చేస్తున్నారు. ఉమ్మడి గోపాల్పేట నుండి చాలామంది కుటుంబాలు పట్టణాలకు వలస వెళ్లిరన్న అంచనా బలంగా ఉండడంతో విరు కచ్చితంగా ఓట్ల సమయంలో సొంత గ్రామానికి వస్తారు అని వీరిని ప్రసన్నం చేసుకుంటే ఓట్లు తమ వైపు పడతాయని అభ్యర్థులు తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తున్నారు.

**చేరికలకు మరింత పదును**

ప్రస్తుతం ప్రధానంగా అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. రానున్న స్థానిక ఎలక్షన్స్ దృష్టిలో ఉంచుకొని లీడర్లు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. దీనికి తోడు రాష్ట్రంలో ఇటు ఉమ్మడి గోపాల్పేట్ మండలంలో అధికారంలో ఉండడంతో నామినేట్ పోస్టుల భర్తీలో, కాంట్రాక్ట్ పనులు, ఇతర వ్యవహారాల్లో అవకాశాలు దక్కుతాయన ఆశతో పలువురు నేతలు, కార్యకర్తలు, కుల సంఘాల నేతలు, కాంగ్రెస్ లో చేరడానికి ఆసక్తిని చూపుతున్నారు. మరికొంతమంది గతంలో చేసిన అక్రమాలు బయటకు రాకుండా ఉండడానికి జాగ్రత్త పడుతూ కాంగ్రెస్ వైపు మొగ్గ చూపుతున్నట్లు సమాచారం.

**ఎవరికి వారే గొప్పలు చెప్పుకుంటున్న పార్టీలు**

ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పథకాలతో ప్రజలను ప్రసన్నం చేసుకునే పనిలో అధికార పార్టీ కాంగ్రెస్ బరిలో నిలువగా, ప్రత్యేక రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకం అందించామని బిఆర్ఎస్, తెలంగాణలో జరిగిన ప్రతి పనిలో కేంద్రం వాటా ఉందంటూ బిజెపి ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో యువకులు, కుల సంఘాలు ఓట్లు కిలకంగా మారనున్నాయి. గెలుపు విషయంలో ప్రతి ఓటు కీలకంగా మారనున్న నేపథ్యంలో ఏ కులానికి సంబంధించిన ఓట్లను కూడా వదలడం లేదు. పార్టీలకు అతీతంగా ఉన్న ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు అనుకూలంగా ఉన్న వారితో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

**ఈసారి జనం మా వైపే పార్టీల ధీమా**

**కాంగ్రెస్ పార్టీ :** రాష్ట్రం అభివృద్ధి చేయడంలో మేము ముందు ఉన్నామని ప్రజలు మా వైపు ఉన్నారని బల్లగుద్ది మరి చెబుతుంది అధికార పార్టీ

**బిఆర్ఎస్:** 6 గ్యారెంటీల విషయంలో అధికార పార్టీ విఫలం కావడంతో ఈసారి ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని బిఆర్ఎస్ శ్రేణులు చెప్తున్నారు.

**బిజెపి:** ఉమ్మడి మండల పరిధిలోని అక్కడక్కడ అంతంత మాత్రమే కనిపించిన బిజెపి నాయకులు ప్రతి పనిలో బిజెపి వాటా ఉందని వారు ప్రజలకు తెలియజేస్తున్నారు కావున ఈసారి స్థానిక ఎలక్షన్లో బిజెపి పై చేయి సాధిస్తుందని వారంటున్న మాట

**బీఎస్పీ:** ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యత వర్ధిల్లాలి, బహుజన రాజ్యాధికారమే మా ఎజెండా అంటూ ఈసారి కూడా మేము బరిలో ఉంటామని బహుజన రాజ్యాధికారం వైపు మా అడుగులు వేస్తున్నామని బహుజన నాయకులు, కార్యకర్తలు అంటున్నారు.

**గంపగుత్తగా ఓట్లపై...**

ఈసారి అభ్యర్థుల తరపున పాల్గొని గ్రామాల వారిగా పలు సామాజిక వర్గాలకు చెందిన ఓట్లను గంపగుత్తగా తమవైపు తిప్పుకునేందుకు అష్ట కష్టాలు పడుతున్నారు. రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ప్రధాన వ్యక్తుల వద్దకు వెళ్లి తమ పార్టీకి ఓట్లు పడేలా చూడాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. అంది వచ్చినా అవకాశాన్ని ఏ పార్టీ కూడా వదిలిపెట్టడం లేదు. ముఖ్యంగా వలస ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారనే దానిపై ఆరాధిస్తున్నారు. వలస కుటుంబాలకు వాట్సాప్ కాల్ లో టచ్ లో ఉంటూ ఓట్లు వేయాలని అభ్యసిస్తున్నారు.

**ఉమ్మడి గోపాల్ పేట్ పై ఏ పార్టీకి ఎంత బలం ఉంది**

ఈసారి స్థానిక ఎలక్షన్లో ఉమ్మడి గోపాల్పేట్ మండల ప్రజలు ఏ పార్టీకి పట్టం కడతారో వేచి చూడాల్సి ఉంది. మారుతున్న రాజకీయ పరిస్థితులను బట్టి ఓటర్ నాడీ ఎటువైపు ఉంది అనేది రాబోయే స్థానిక ఎలక్షన్ల వరకు వేచి చూడాలి.

## కంటోన్మెంట్ సి ఇ ఓ,డి ఇ ఓ లతో ఎంఎల్ఏ భేటీ



**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఈనెల 10 వ తేదీన నిర్వహించిన కంటోన్మెంట్ వాణి కార్యక్రమంలో వచ్చిన వినతుల పరిష్కారంపై, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బస్తీలలో, కాలనీలలో వచ్చిన వరదలతో ఇబ్బందులపై, కంటోన్మెంట్ ఎమ్మెల్యే నారాయణన్ శ్రీ గణేష్ సోమవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో సి ఇ ఓ మధుకర్ నాయక్, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారి దేవేందర్, వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారి రాజ్ కుమార్ లతో ,క్రిస్టియన్ సెమెట్రీ గురించి డిఫెన్స్ ఎస్టేట్ ఆఫీసర్ దినేష్ రెడ్డి తో చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తేలుకుంట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శి స్కూల్లో బతుకమ్మ సంబరాలు




**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలంలోని గుడెబల్లూరు గ్రామంలోని మార్గదర్శి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సోమవారం బతుకమ్మ సంబరాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా విద్యార్థులు టీచర్లు తీరొక్క పువ్వులను సేకరించి బతుకమ్మలు పేర్చి వాటికి పూజా కార్యక్రమం నిర్వహించారు. తదా నంతరం విద్యార్థులు, టీచర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు బతుకమ్మ డాన్సులు,కోలాటాలతో ఈ కార్యక్రమానికి ఎంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ డి. నర్సింలు, మేనేజ్మెంట్ అధ్యక్షులు ప్రహ్లాద్ రెడ్డి,మాగనూరు మార్గదర్శి విద్యాలయము ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి, పాఠశాల కోశాధికారి పూజారి లక్ష్మన్న మార్గదర్శి స్కూల్ గుడేబల్లూర్ పాఠశాల ప్రిన్సిపల్. డి.భీమ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, ఉపాధ్యాయులు రేణుక, మహేశ్వరి,నికిత,భవాని, స్వాతి, ఊర్మిళ, చైతన్య, లక్ష్మణ్, నవీన్ కుమార్ రెడ్డి.గ్రామ పెద్దలు యువకులు తదితరులు అందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# రహదారుల కోసం భూసేకరణ నెలాఖరులోగా పూర్తి చేయాలి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, డీఎఫ్ఓ వికాస్ మీనా, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, ప్రగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 89 ఫిర్యాదులు









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 89 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తో పాటు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీడీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అండర్ - 19 రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ క్రీడా పోటీలకు 24 న జిల్లా జట్టు ఎంపిక









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25, 26, 27 తేదీలలో జనగాంలో రాష్ట్ర స్థాయి అండర్ 19 ఫుట్ బాల్ (బాలురు) క్రీడ పోటీలకు గాను ఈ నెల 24న జిల్లా జట్టు ఎంపిక చేయనున్నట్టు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జూనియర్ కళాశాల స్థాయి బాలురు ఈ పోటీలలో పాల్గొనేందుకు గాను ఈ నెల 24న ఉదయం 10 గంటలకు నిజామాబాద్ లోని రాజారాం క్రీడ స్టేడియం మైదానానికి హాజరు కావాలని తెలిపారు. అండర్ 19 ఫుట్ బాల్ రాష్ట్ర స్థాయి జట్టు ఎంపిక పోటీలలో పాల్గొన దలచిన విద్యార్థులు స్వంత ఖర్చులతో హాజరు కావలసి ఉంటుందని తెలియజేశారు. ఈ ఫుట్ బాల్ క్రీడా పోటీల్లో ఎంపికైన జట్టు ఈనెల 25, 26, 27 తేదీల్లో జనగాంలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్ - 19 ఫుట్ బాల్ పోటీలలో పాల్గొనాలని తెలియజేశారు.

# ఎలైట్ రెంటల్ కార్ స్టోర్ ప్రారంభోత్సవం

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌లి



**అక్షరవిజేత,షాద్నగర్ :** హైదరాబాద్ రోడ్డులో దండు చంద్ర శేఖర్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ రెంటల్ కార్ స్టోర్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిధిలుగా హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ షాద్ నగర్ నియోజకవర్గం లోని ప్రజలు ఎలైట్ రెంటల్ కార్ల సేవలను వినియోగించుకోవాలని చట్టపరమైన భద్రతాపరమైన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రజలకు రెంటల్ కార్ సర్వీసులు అందించాలని యాజమాన్యానికి సూచించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నటరాజ్,మాజీ జడ్పి వైస్ చైర్మన్ఈట గణేష్,వంకాయల నారాయణ రెడ్డి,కౌన్సిలర్స్ మాధురి నందకిషోర్, జూపల్లి కౌసల్య శంకర్,కానుగు అనంతయ్య,చెట్ల పావని నరసింహ,మానస యాదగిరి,పిల్లి శేఖర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నడికూడ రఘునాథ్ యాదవ్, నాయకులు మాజీ జడ్పి టిసి తనయుడు రామక్రిష్ణ,నక్కల వెంకటేష్,గౌస్ జానీ,చీపిరి రవి,మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,బిక్షపతి, పాండు,తదితరులు పాల్గొన్నారు

# నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా బిజెపి స్వచ్ఛభారత్



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఇచ్చిన వివిధ కార్యక్రమలలో స్వచ్ఛాభారత్ కార్యక్రమం కూడ ఒకటి. ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం యాచారంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న వాటర్ ట్యాంక్ పరిసరాలలో శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు గోగికర్ రమేష్ ఆంబోజి జగదీశ్ యాదవ్, రాయకంటి విజయ్ కుమార్, దేవరకొండ ఈశ్వర్, నారిమల్ల రమేష్, పుప్పాల శాంతి కుమార్, నడుకుడి కృష్ణ, పల్లపు నరేష్, కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి, పల్లపు రవి, పల్లపు విజయ్, జపాలా శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

## రాష్ట్ర ప్రజలకు వరంగా మారిన ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం

## గ్రామ నాయకులు పరమేశ్వర్ ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం బి జి వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొంతం దర్శన్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్య సమస్యల కారణంగా హాస్పటల్ పాలయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామ యువ నాయకులు చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్ ఇట్టి విషయాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి కి చేరవేసి వారి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి 60 వేల రూపాయలు మంజూరయ్యే విధంగా చేశారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్ చేతుల మీదుగా అర్హునికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సమస్యలు ఆర్థిక ఇబ్బందులను చూసిన దృష్ట్యా గత ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టిందని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు మంజూరు అయ్యే విధంగా సహకరించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి గ్రామ యువ నాయకుడు చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్ కు కొంతం దర్శన్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాజు మల్లేశం కర్ణాకర్ సుధాకర్ గణేష్ రమేష్ కిషోర్ బాలరాజు వెంకటేష్ మల్లేశం రూపేష్ నందు సుదర్శన్ నర్సింలు ఉపేందర్ గణేష్ హరీష్ వెంకటేష్ బాల్ నర్స్ బోయినీ వెంకటేష్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల దుర్గాదేవికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్













## వైభవంగా దేవీ శరన్నవరాత్రులు ప్రారంభం

## దుర్గాదేవి అమ్మవారి పల్లకీ సేవలో ఎమ్మెల్యే రోహిత్ రావు

## శ్రీ బాలాత్రిపురసుందరిదేవీ- శైలపుత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన వనదుర్గాదేవి

**అక్షరవిజేత,పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వన దుర్గాభవానిమాత పుణ్యక్షేత్రంలో సోమవారం దేవీశరన్నవ దసరా మహోత్సవాలు అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ రాజగోపురంలోని ఉత్సవమూర్తి వనదుర్గాదేవి అమ్మవారికి, దేవిశరన్నవ రాత్రుల మండపంలో ప్రతిష్టించిన శ్రీబాలాత్రిపురసుందరి దేవి అలంకారంలో ఉన్న దుర్గాదేవికి పట్టువస్త్రాలును మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సమర్పించారు. విశేష పూజల అనంతరం వనదుర్గాదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు కు అంకురార్పణ చేసి వేద బ్రాహ్మణ పండితులు, ఆలయ అర్చకుల మంత్రోచ్చారణలు, భక్తుల జయ జయ ధ్వాన్యాల మధ్య దేవీ నవరాత్రుల ఉత్సవాలను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు. రాజగోపురంలో, గోకుల్ షెడ్ ఉత్సవ మండపంలో అమ్మవారికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,ఎంపీపీ మాజీ అధ్యక్షురాలు పి చందన ప్రశాంత్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి లింగన్నగారి మల్లప్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, మాజీ చైర్మన్ పార్శీ నర్సింలు, కాంగ్రెస్ నాయకులు శేరి శ్రీకాంత్ రెడ్డి, శెట్టి శ్రీకాంత్, ఆకుల శ్రీనివాస్, ఎల్ నరేందర్ గౌడ్,తొడుపునూరి శివరామకృష్ణ, కొండా శ్రీనివాస్,ఉప్పల రాజేష్, మాజీ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ పి మోహన్ రెడ్డి, ఈఓ చంద్రశేఖర్ తదితరులు కుంకుమార్చన, వివిధ విశేష పూజలు నిర్వహించారు. దేవిశరన్నవ రాత్రుల ఉత్సవాలకు ముస్తాబు చేసిన ఉత్సవమూర్తి దుర్గాదేవికి ఆలయ అర్చకులు విశేష పూజలు చేసి, పూలతో అత్యంత సుందరంగా అలంకరించిన పల్లకీలో అమ్మవారిని ప్రతిష్ఠించి ఆలయం నుండి భారీ ఉరేగిపుగా భక్తుల మధ్య ఎమ్మెల్యే రోహిత్ రావు, కాంగ్రెస్ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, ఎల్ మల్లప్ప, ఈఓ చంద్రశేఖర్,శేరి శ్రీకాంత్ రెడ్డి, తదితర భక్తులు పల్లకీ సేవలో పాల్గొన్నారు. పల్లకీలో అమ్మవారిని దేవీశరన్నవ రాత్రుల ఉత్సవాల కోసం ప్రత్యేకంగా గోకుల్ షెడ్ లో ఏర్పాటు చేసిన ఉత్సవ మండపానికి భాజభజంత్రీల మధ్య భారీ ఉరేగిపుతో తరలించారు.గోకుల్ షెడ్ ఉత్సవ మండపంలో వేద బ్రాహ్మణ పండితులు, అర్చకుల ఆద్వర్యంలో ఉత్సవాల విశేష పూజలు జరిగాయి.ఉత్సవ మండపంలో మొదటి రోజైన సోమవారం దుర్గాదేవి అమ్మవారు శైలపుత్రీదేవీ- బాలాత్రిపురసుందరీ దేవి గా పట్టువస్త్రంలో భక్త జనావళి కి దర్శనమిచ్చారు. శైలపుత్రీ బాలాత్రిపురసుందరి దేవి అమ్మవారికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎంపీపీ పి చందన ప్రశాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, ఎల్ మల్లప్ప, గోవింద్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, పార్శి నర్సింలు, శెట్టి శ్రీకాంత్ అప్ప, ఆకుల శ్రీనివాస్,లింగంపేట నరేందర్ గౌడ్ తదితరులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు వీరికి తీర్థప్రసాదాలు ను, అమ్మవారి అనుగ్రహాన్ని అందజేశారు. ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో చంద్రశేఖర్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చిఉత్సవ మండపంలో దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు ను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్, ప్రధాన అర్చకులు శంకర్ శర్మ, సనాతన శర్మ, పార్థివ శర్మ,మురలీధర్ చారి, రాజేశ్వర్ శర్మ,ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,పి మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, బ్రహ్మచారి తదితర సిబ్బంది చర్యలు తీసుకున్నారు.వనదుర్గా అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, ఎమ్మెల్యే రోహిత్, నాయకులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. రూ 50 వేలు విలువ చేసే వనదుర్గాభవానీ మాత అమ్మవారి ఉత్సవమూర్తి విగ్రహాన్ని ఏడుపాయల మాజీ ఎన్ ఇంద్రసేనారెడ్డి బహుకరించారు.

# మృతురాలు కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మర్పల్లి మండల పరిధిలోని నర్సాపూర్ పెద్ద తండా గ్రామానికి చెందిన అంగోత్ ధమికి బాయి ఆకస్మికంగా మరణించడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి సోమవారం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల కొరకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం పంపడంతో గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు హరి సింగ్ గోపాల్ రాందాస్, బి ఆర్ ఎస్ నాయకులు మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గోపాల్, రాందాస్, నరేష్, నిలిసింగ్ హరీ సింగ్ సురేష్, రాజేష్, విజయ్,రాజు, హరీ సింగ్, చరణ్, మహేందర్ లాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు





**అక్షర విజేత పటాన్చెరువు :** అమీన్ పూర్ మండలం మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ సాయిభగవాన్ కాలనీలో ఆదివారం ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు.తంగడి పూలు, బంతి, రకరకాల పూలతో బతుకమ్మను అందంగా పేర్చి గౌరీ దేవిని పూజించి,నూతన వస్త్రాలు ధరించి అందరూ ఒకచోట కలసి ఆడుతూ పాడుతూ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. బతుకమ్మ పండగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి,మన అస్తిత్వానికి నిలువుటద్దమని అన్నారు.ప్రకృతిని ఆరాధిస్తూ భూమి నీరు మానవ సంబంధాలను గుర్తు చేసుకుంటూ జరుపుకునే గొప్ప పండుగ అని తెలిపారు.మహాలయ అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పూల జాతర తెలంగాణ సంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెపుతుందని అన్నారు. మహిళలు, ఆడపడుచులు ఐక్యంగా జరుపుకునే ఈ బతుకమ్మ పండుగ వారి మధ్యఅనుబంధాలను,ఐక్యతను, పెంపొందిస్తుందని,గౌరీ దేవి ఆశీస్సులు అందరిపై ఉండాలని కాలనీ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకలను ఇంత ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు

# ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం:శాస్త్రవేత్త లక్ష్మీ ప్రసన్న






**అక్షర విజేత మాసాయిపేట :** ప్రతీ గ్రామానికి క్యూఎస్ఈవి (క్వాలిటీ సీడ్ ఇన్ ఎవ్రీ విలేజ్) ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించామని, తద్వారా గ్రామానికి అంతటా నాణ్యమైన విత్తనాలు అందిస్తామని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త లక్ష్మీ ప్రసన్న అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఎం ఏ ఓ. ఝాన్సీ ఎల్దుర్తి మరియు రజిత మాసాయిపేట తో కలిసి సోమవారం ఎల్దుర్తి మరియు మాసాయిపేట గ్రామాలలో పర్యటించి యూనివర్సిటీ ద్వారా విత్తనాలు అందించి సాగుచేస్తున్న ఏం టి యు 1010 రకాన్ని పరిశీలించారు. రైతులు కృష్ణయ్య, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూర్య హౌసింగ్ సొసైటీలో నర్మద మల్లిఖార్జున్ కు ఘన సన్మానం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కారా?నా వార్డు6లోని సూర్య హౌసింగ్ సొసైటీలో నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ ని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు భూగర్భ డ్రైనేజీ మరియు రోడ్డు నిర్మాణానికి సంబంధించిన వినతి పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా నర్మద మల్లిఖార్జున్ మాట్లాడుతూ మీరు ప్రస్తావించిన సమస్యలను రాబోయే బోర్డు సమావేశంలో మంజూరు చేయిస్తాను, పనులు త్వరలోనే ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటాను, భవిష్యత్తులో కాలనీ మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలను విడతలవారీగా చేపడతాము, అవసరమైతే స్థానిక పార్లమెంట్ సభ్యుడుఈటెల రాజేందర్ సహకారం తీసుకుని నిధుల కేటాయింపుకు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఎం. ఉపేందర్, కార్యదర్శి ఏ. విజయ్ కుమార్, జె.కె. సోమయాజులు, హెమంత్ రావు, డి. రుషికేష్, గౌతం జైన్, మునిందర్, విశ్వేశ్వరరెడ్డి, సందీప్ అగ్రవాల్, అజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని వార్డ్ 1 బోయినపల్లి శ్రీ సిద్ధిధాత్రి దుర్గాభవాని దేవాలయం వారి ఆధ్వర్యంలో 31వ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నేటి ప్రత్యేక సమహ్వన కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న నర్మద మల్లికార్జున్ ప్రత్యేక పూజల్లో పాల్గొని దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవాలయ నిర్వాహకులు ఆమెకు సన్మానం చేశారు.

# సెపక్ తక్రా రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో మహిళా జట్టు ప్రథమ, పురుషుల జట్టు తృతీయ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 20 నుండి 22 వరకు జరిగిన 11 వ సెపక్ తక్రా సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ మహిళల, పురుషుల టోర్నమెంట్లో జిల్లా మహిళల జట్టు ప్రథమ స్థానం, పురుషుల జట్టు తృతీయ స్థానం సాధించిందని జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాదరి సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల జట్టు అత్యంత ప్రతిభ కనబరిచి లీగ్ లో వరంగల్, నల్గొండ, ఆదిలాబాద్ రంగారెడ్డి పై విజయం సాధించి సెమీఫైనల్ కు చేరింది. సెమీఫైనల్ లో కరీంనగర్ జట్టుపై సునాయాసంగా విజయం సాధించి ఫైనల్ చేరింది. ఫైనల్ మ్యాచ్ లో హైదరాబాద్ జట్టుపై ఘన విజయం సాధించింది. హైదరాబాద్ జట్టులో అంతర్జాతీయ క్రీడాకారులు ఉండటం విశేషం. అయినా ఆ జట్టును ఓడించడంపై నిజామాబాద్ జిల్లా అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. పురుషుల జట్టు లీగ్ లో కరీంనగర్ వరంగల్ మెదక్ పై విజయం సాధించి సెమిస్ కు చేరుకుంది. సెమీఫైనల్ లో అదిలాబాదు పై ఓడిపోయి మూడవ స్థానం కనీసం చేసుకోంది. విజయం సాధించిన క్రీడాకారులకు వనపర్తి డిఎస్పి, సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిక్క శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా క్రీడాకారులు బహుమతులు అందుకోవడం జరిగింది. జిల్లా జట్ల విజయంపై సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కేశవ వేణు, గాధరి సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు దీపిక, ల్యాబ్ గంగారెడ్డి, బాగా రెడ్డి సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రకృతిని పూజించే ఆడపడుచుల పండుగ బతుకమ్మ : ముద్దం నర్సింహా యాదవ్



## ఏడాది పొడవునా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థన







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బతుకమ్మ తల్లి ప్రజలను ఏడాది పొడవునా చల్లగా చూడాలని 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ ప్రార్థించారు. బోయిన్పల్లి డివిజన్ హనుమాన్ నగర్ సొసైటీ అధ్యక్షుడు సిహెచ్ పోచయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆయన మహిళలతో కలిసి సందడి చేశారు. కెసిఆర్ పాలనలో బతుకమ్మ పండుగకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని గుర్తు చేశారు. పూల పండుగ తెలంగాణ మహిళలకు ప్రత్యేకమని, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం ద్వారా అమ్మవారి అనుగ్రహానికి పాత్రులవుతున్నారని నర్సింహా యాదవ్ తెలిపారు. పూలను పూజించే సాంప్రదాయం కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని ఆయన విశేషంగా పేర్కొన్నారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన నర్సింహా యాదవ్ ప్రజలతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్రీ జంగయ్య, యాదగిరి, ఉపాధ్యక్షుడు నర్సింహా, రమేష్, ప్రధాన కార్యదర్శి రవీందర్, రాజు, కమిటీ సభ్యులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్ పై తక్షణ చర్య తీసుకోండి కలెక్టర్ కు ఫిర్యాదు

## అధ్వాన రోడ్లతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్న పట్టించుకోని అధికారులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో రహదారుల పరిస్థితి అధ్వానంగా తయారైందని తరచుగా ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్లపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయని, సోమవారం ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కు రాజీవ్ నగర్ కాలనీవాసి ఎల్. అనులేక్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ. వికారాబాద్ జిల్లా కేంద్రంలో వాహనదారులకు, వివిధ పాఠశాల విద్యార్థులకు రోడ్ల పరిస్థితి అద్వానంగా తయారై చాలా ఇబ్బందికరంగా మారిందని, పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడం వలన వాహనదారులకు,పాదచారులలో గందరగోళానికి దారితీస్తుందని, తరచుగా చౌరస్తాల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని పట్టణంలో రద్దీ సమయాల్లో ట్రాఫిక్ జామ్‌లకు కారణమవుతుందని ఇలాంటి విషయాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.

# దుర్గ మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

## మాదారం గ్రామంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా పరిగి మండలం మాదారం గ్రామంలో అమ్మవారి విగ్రహంను ఏర్పాటు చేశారు. తొలి పూజ దోమ ఈశ్వరప్ప దంపతులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదారం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ సర్పంచ్ బోయిని రాములు, మాదారం కాంగ్రెస్ పార్టీ బూత్ ఎన్రోలర్ బోయిని కృష్ణయ్య, గ్రామ పెద్దలు రామచంద్ర రావు పంతులు, వడ్ల లక్ష్మయ్య, చాకలి రాందాస్, వడ్ల పాండురంగ చారి, అనంతగిరి గోపాల్, పట్లోళ్ల మైపాల్ రెడ్డి, ఎల్కిచెర్ల కృష్ణయ్య, మంగళ శ్రీనివాస్, వడ్ల పాండురంగ చారి, అనంతగిరి కిష్టయ్య, చాకలి సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్



**అక్షర వివిధ వరంగల్ ప్రతినిధి :** సోమవారం రోజు ఉదయం 11 గంటలకి హనుమకొండ అలంకార్ దగ్గర శరత్ హాస్పిటల్ నుండి కొత్తవాడ వరంగల్ వెళుతున్న ప్యాసింజర్ షేక్ రబ్బాని ఆటో లో ఒక క్యాష్ బ్యాక్ మర్చిపోవడం జరిగింది ఆ బ్యాగులో పదివేల రూపాయలు ఉన్నాయి షేక్ రబ్బాని నిజాయితీగా మళ్లీ ఆ క్యాష్ బ్యాగును ఆ ప్యాసింజర్ కి ఫోన్ చేసి అతనికి ఇవ్వడం జరిగింది.షేక్ రబ్బాని ఎల్బి నగర్ ఆటో డ్రైవర్ల తరఫున అందరం ధన్యవాదాలు తెలిపారు వ్యాపారవేత కొమ్మినేని కిరణ్ కుమార్ గోపి మాట్లాడుతూ మానవత్వం మిగిలే ఉంది అందుకు ఇదే ఒక చక్కటి ఉదాహరణ అని తెలిపారు ప్రజలు బాటసారులు ఆటో డ్రైవర్ కి ధన్యవాదాలు తెలిపారు ఆటో డ్రైవర్ల ఐక్యత వర్ధిల్లాలి అని అని నినాదించారు

# బి ఆర్ఎస్ నాయకుని పిల్లల పట్టు వస్త్రాల కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల పరిధిలోని మొరంగపల్లి బి ఆర్ ఎస్ కార్యకర్త సమ్మని పరమేష్ కూతురు, కొడుకుల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా హాజరైన వికారాబాద్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దబ్బాని వెంకట్, వికారాబాద్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చంద్రశేకేర్, వికారాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మర్పల్లి మండలం బి ఆర్ ఎస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మోమిన్ పేట్ మండలం మైనారిటీ అధ్యక్షులు మహబూబ్ అలీ, మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు క్రిష్ణ, మోమిన్ పేట్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సహేందర్, మోరంగపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మోరంగపల్లి బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మల్ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రమేష్, దేవదాస్, దళిత అవార్డు గ్రహీత బిచ్చన్న, జైపాల్, సందీప్, మాణిక్, యేసు, నర్సిములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణ కష్టాలు తీర్చనన్ను సిసి రోడ్డు,ప్రయాణం సాఫీగా సాగేలా చర్యలు?



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బొల్లారం వార్డు 8లోని గంగపుత్ర సంఘం కార్యాలయం నుంచి కార్గిల్ వార్ రామచంద్ర విగ్రహం వరకు సిమెంట్ రహదారి నిర్మాణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ లో భాగంగా కేటాయించిన 97 లక్షల రూపాయలతో ఈ రహదారి నిర్మాణం చేపట్టబడుతోంది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ తో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం వేలాది మంది ఉపయోగించే ఈ రహదారి ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైంది, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నుంచి 97 లక్షల రూపాయలు మంజూరు కావడంతో రహదారి నిర్మాణం ప్రారంభమైంది, ఈ రహదారి పూర్తి అయితే స్థానిక ప్రజలకు భారీగా ఉపయోగం కలుగుతుంది, నియోజకవర్గానికి మరిన్ని స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ తెచ్చి సమగ్రాభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కదిర్వన్, బాలరాజు, బిజెపి వార్డ్ అధ్యక్షులు పింజర ప్రవీణ్ కుమార్,బిజెపి సీనియర్ నాయకులు ధనుంజయ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ 6వేలకు పెంచాలి

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రదాన కార్యదర్శి జేర్కోని రాజు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** వికలాంగుల పెన్షన్ 6000/- రూపాయలకు పెంచాలని, కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక విజ్ఞప్తి చేస్తూ నయబ్ తహసీల్దారు ప్రవీణ్ కి సోమవారం జిల్లా ప్రదాన కార్యదర్శి జేర్కోని రాజు మేమోరండం అందించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్బంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 4016 నుండి 6000/- రూపాయలకు, వృద్ధులు, వితంతువులతో పాటు మిగతా చేయూత పెన్షన్స్ 2016 నుండి 4000/- రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 21 నెలలు అవుతుంది. కానీ పెన్షన్ పెంపు కోసం ఎలాంటి చర్యలు తీసుకువడం లేదు. పెన్షన్ పెంచకుండానే ప్రస్తుతం ఇస్తున్నా పెన్షన్స్ లలో 1.92 లక్షల మంది పెన్షన్స్ 21 నెలల కాలంలో రద్దు చేశారు. 2023 డిసెంబర్ నెలలో ప్రజాపాలన పేరుతో కొత్త పెన్షన్స్ కోసం ప్రభుత్వం లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తే 24.85 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. 21 నెలల నుండి కొత్త పెన్షన్స్ కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదు. పెన్షన్ పెంపు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 21 నెలల నుండి రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు. 2025-26 బడ్జెట్లో నిధుల కేటాయింపులో ప్రభుత్వం చేయూత పెన్షన్స్ కోసం అవసరమైన నిధులు కేటాయించలేదు. పెన్షన్ పెంపు, కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ విభాగం తాళ్ల నిర్మల, జిల్లా నాయకులు బస్సు పాండురంగారెడ్డి, ఇబ్రహీంపట్నం మండల నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్పల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ పరిధిలోని హస్మత్పేట్ ప్రాంతంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి సహాయంతో ఉచిత కంటి పరీక్షలు, అద్దాల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు. పుష్ప గిరి హాస్పిటల్, ఉమేష్ చంద్ర చారిటబుల్ వారి సహకారంతో ఉచిత నేత్ర చికిత్స వైద్య శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఉచిత నేత్ర వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు తలపెట్టగా స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నట్లు వెల్లడించారు. ఉచిత కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి కంటి అద్దాలను ఈ నెల 26వ తేదీన ఎంఎంఆర్ గార్డెన్స్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి పంపిణీ చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కర్రీ జంగయ్య, బుర్రి యాదగిరి,హరినాథ్, మట్టి శీను, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి కామ్రేడ్ జియావుద్దీన్ సార్ సంస్మరణ సభ






**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మంలోనీ మంచి కంటి భవన్ నందు ఉపాధ్యాయ ఉద్యమ రథసారథి కామ్రేడ్ సయ్యద్ జియావుద్దీన్ సార్ సంస్మరణ సభ లో టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా టీజీజాక్ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి టీజీ ఈ హైట్స్ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ తెలంగాణ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జిల్లా కార్యదర్శి వినోద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కృష్ణార్జునరావ్ రాష్ట్ర బాధ్యులు అంతోటి తిరుపతిరావు తదితరులు పాల్గొని సార్ చిత్రపటానికి ఘన నివాళి అర్పించడం జరిగింది.

# బాధితులకు సీఎంర్ఫ్ చెక్కు అందజేసిన గ్రామ శాఖ అధ్యక్షుడు బోరా దయాకర్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం డబ్బగూడ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం అల్వాల బాల్రాజ్,కు సీఎం రిలీఫ్ ఫ చెక్కు అందించారు, పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే లక్ష్యంతో ఆరోగ్యశ్రీని నాటి వైఎస్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే వైద్య సేవలను నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ.చికిత్సకు అయ్యే ఖర్చులను రూ.10 లక్షలకు పెంచింది. అత్యవసర ఆరోగ్య చికిత్సలు చేయించుకున్నమధ్య, పేద తరగతికి సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరంగా మారింది. మహేశ్వరం నియోజకవర్గంలో ఇవాళ డబ్బగూడ గ్రామం లో చెక్కులను రోగులు, వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నేతల సమక్షంలో ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఆరోగ్యం బాగు చేసుకునేందుకు అనేక మంది పేదలు ఉన్న ఆస్తులు, బంగారం అమ్ముకోవటం, తనఖా పెట్టడం లాంటి పనులు చేస్తున్నారని కేఎల్ఆర్, ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి డబ్బులు రోగులకు కొంత ఉపసమనం కలిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జబ్బు బారిన పడి ఇంటికి వచ్చిన రోగుల కుటుంబాల్లో సీఎంర్ఫ్ సాంత్వన చేకూర్చుతుందని లబ్ధిదారులు, రోగుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైద్య సేవలకు అందించే సీఎంర్ఫ్ అప్లై చేసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసిన కిచ్చెన్నగారికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో డబ్బగూడ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్, నడికుడ శివ,మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి కార్మిక శాఖ అధ్యక్షులు ఇంద్రమ్మ కమ్మటి అధ్యక్షులు,బొర్రా జనార్ధన్ ,గ్రామ సెక్రటరీ పుష్పలత , మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రోత్సవాలు



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలంలోని ధర్మారావుపేట శివాలయ ప్రాంగణంలో శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో అశ్విజ మాసం శుక్లపక్షం బహుళ పాడ్యమి సోమవారం రోజునా దుర్గమతాను ప్రతిష్టించి పూజ కార్యక్రమాలకు అంకురార్పణ చేయడంజరిగింది .శ్రీఉమామహేశ్వరి సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. నవ దుర్గ వైభవంలొ భాగంగా మొదటి రోజు లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిందని పూజ కార్యక్రమంలొ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా అర్చకులు లంక కిషన్ శర్మ వచ్చిన భక్తులకు సంకల్పం చెప్పి తీర్థ ప్రసాదాలు ఇచ్చి అమ్మవారి తరుపున ఆశీర్వాదం ఇచ్చారు. ఈ కార్యక్రమంలొ సేవ సమితి సభ్యులు ఆకుల రవీందర్ ,వాలా నర్సింగరావు, దూలం శంకర్ ,బెనికి రాజు, సింగం రాజవిరు, పూజారి కుమారస్వామి, పనికెల శివకృష్ణ ,రత్నం మొగిలి, పాలకుర్తి సాంబయ్య, ఎల్లంకి రమేష్ ,గందే ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి పూజలో చిలుక మధుసూదన్ రెడ్డి



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామంలో డ్రీమ్ బాయ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు శ్రీ బాలత్రిపుర సుందర దేవి అమ్మవారికి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి లాస్య రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెబి వెంకట్ రెడ్డి-దీపిక రెడ్డి దంపతులతో పాటు నిర్వాహకులు గుత్తా రాజశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నాగరాజు గౌడ్, బాలకృష్ణ, శ్రీకాంత్, కరుణాకర్, జగదీశ్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన కార్పొరేటర్



**అక్షర విజేత ఖమ్మం: -** నగరంలోని 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ డివిజన్ లోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, గణేష్, శ్యామ్, లక్కీ, జానకి రామయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుల్ మైసమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన

## మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్, మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అమీర్పేట్ గ్రామం కల్వకోల్ మైసమ్మ, మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మహేశ్వరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్, వారితో పాటు మహిళ నాయకులు వారి కుటుంబ సభ్యులు మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ ,వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మనోధర్యము ఇచ్చారు,

# పానకంటి వెంకన్న ఆలయం లో నవరాత్రి ఉత్సవాలు!




**అక్షరవిజేత మామడ :** మండలం లోని పొన్కల్ గ్రామం లో శ్రీ మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ విజయదశమి వరకు జరుగు ఈ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి కుంకుమార్చనలు మరియు సాయంత్రం స్వామి వారి ఊరేగింపు సేవలు ఉంటాయని ఆలయ ప్రధానార్చకులు మరింగంటి రామచంద్రాచార్యులు వివరించారు. ఈసందర్భంగా ఆలయం ముంగిట ఆడపడుచుల బతుకమ్మ సంబరాల కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ చైర్మన్ చిట్యాల రాజారెడ్డి మాట్లాడుతూ భక్తులు కూడా అధిక సంఖ్యలో స్వామి వారి ఊరేగింపు సేవలో పాల్గొని స్వామి వారి కృపా కటాక్షములు పొందుతారని తెలిపారు.

# లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లికళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన కార్పొరేటర్



**అక్షర విజేత ఖమ్మం:-** నగరంలోని 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ డివిజన్ లోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, గణేష్, శ్యామ్, లక్కీ, జానకి రామయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాములపర్తి గ్రామంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## పూజలో పాల్గొన్న గాంధాల వెంకటేష్ యమున దంపతులు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా మొదలయ్యాయి.మొదటి రోజు గాంధాల వెంకటేష్ యమున దంపతులు అమ్మవారి పూజలో పాల్గొని పురోహితులు కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.శరావళి మాత ఉత్సవ సేవ సమితి ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరముల నుండి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం 30మంది అమ్మవారి దీక్ష తీసుకోవడం జరుగుతుందని,ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,ఈ సంవత్సరం ప్రత్యేకంగా 2.5గ్రాముల బంగారం ముక్కుపుడక టోకెన్ పెట్టడం జరిగిందని,301 రూపాయలతో టోకెన్ తీసుకొని భక్తులు వారి అదృష్టాన్ని,అమ్మవారి కృపా కటక్షాన్ని పొందగలరని శరావళి మాత ఉత్సవ సేవా సమితి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు,శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## అమ్మవారిని దర్శించుకున్న మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బాలాపూర్ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని మొదటి పూజ అనంతరం దర్శించుకున్న మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర జైహింద్, నాయకులు టేకుల శశిధర్ రెడ్డి, వంగేటి కొండల్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, తూళ్ళ నరహరి గౌడ్, ఇక్కే కొండల్, గండికోట యాదయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఉత్తమ మండల అధ్యక్షుడిగా శనిగరపు రాజేందర్




**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ వార్షికోత్సవం ఉమ్మడి వరంగల్ జిల్లా 21 09 2025 రోజున ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి అధ్యక్షతన ముఖ్యఅతిథిగా డాక్టర్ మధు పాక ఎల్లయ్య పాల్గొని ప్రపంచ మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ నినాదాలతో నీలిరంగు జెండాను ఎగురవేసి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ ఆశయ సాధనకు పే బ్యాక్ ది సొసైటీ నినాదంతో అంబేద్కర్ వాదాన్ని ఎస్సీ ,ఎస్టీ,బీసీ, మైనార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లి రాజ్యాంగంలో రాసిన హక్కులను, రిజర్వేషన్లను, మహిళా హక్కులను,కార్మిక ఉద్యోగ హక్కులను తెలుపుతూ అంబేద్కర్ సంఘాలను అంబేద్కర్ వాదానికి కృషి చేస్తున్న జయశంకర్ భూపాలపల్లి గణపురం మండలం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ను శాలువాతో సన్మానించి ఉత్తమ మండల అధ్యక్షుడిగా ప్రశంస పత్రాన్ని అందించడం జరిగింది.ఈ అవార్డు అందించిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి శనిగరపు రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల అంబేద్కర్ సలహాదారులు డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రైతు రమేష్ కుమార్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య, సీనియర్ నాయకులు కొమ్ముల సురేందర్ పాల్గొన్నారు

## మిషన్ భగీరథ ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలి



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్లో మిషన్ భగీరథ ఉద్యోగులను సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కలిశారు. గత 5 నెలలుగా జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఉద్యోగులనుపండుగకు పస్తులుంచుతోందని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు జీతాలు తీసుకుంటూ ఉద్యోగులు నరకం అనుభవించడం దారుణమని, వెంటనే బకాయిలు చెల్లించాలని, లేని పక్షంలో రోడ్డెక్కి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## గుర్తు తెలియని శవం లభ్యం



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలో గుడేబల్లూరు గ్రామానికి చెందిన అతర్జాతీయ రహదారి 167 వ రోడ్డు బ్రిడ్జి సమీపంలో రోడ్డు పక్కన ఎడమ డివైడర్ పక్కన ఒక గుర్తు తెలియని శవం పడియున్నదని గూడేబల్లూరు గ్రామ పంచాయతీ సెక్రెటరీ రఘు స్వామికు సమాచారం ఇవ్వగా రఘు స్వామి అక్కడకు వెళ్లి చూడగా ఒక గుర్తు తెలియని శవం బాగా డీ కంపోస్ అయినటువంటి ముఖము కూడ సరిగా కనిపించని మగపురుషుని శవం వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరములు ఉండవచ్చు అని నల్లని పాయింటు ,డార్క్ బ్రౌన్ కలర్ ఫుల్ షర్టు డ్రాయర్ ధరించి ఉన్నాడు అని శవం పై వెతకదా ఎటువంటి అడ్రసు తెలియలేదు గ్రామపంచాయతీ సెక్రటరీ రఘుస్వామి ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు

## మార్గదర్శి స్కూల్లో బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలంలోని గుడెబల్లూరు గ్రామంలోని మార్గదర్శి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సోమవారం బతుకమ్మ సంబరాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా విద్యార్థులు టీచర్లు తీరొక్క పువ్వులను సేకరించి బతుకమ్మలు పేర్చి వాటికి పూజా కార్యక్రమం నిర్వహించారు. తదానంతరం విద్యార్థులు, టీచర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు బతుకమ్మ డాన్సులు,కోలాటాలతో ఈ కార్యక్రమానికి ఎంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ డి. నర్సింలు, మేనేజ్మెంట్ అధ్యక్షులు ప్రహ్లాద్ రెడ్డి,మాగనూరు మార్గదర్శి విద్యాలయము ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి, పాఠశాల కోశాధికారి పూజారి లక్ష్మన్న మార్గదర్శి స్కూల్ గుడేబల్లూర్ పాఠశాల ప్రిన్సిపల్. డి.భీమ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, ఉపాధ్యాయులు రేణుక, మహేశ్వరి,నికిత,భవాని, స్వాతి, ఊర్మిళ, చైతన్య, లక్ష్మణ్, నవీన్ కుమార్ రెడ్డి.గ్రామ పెద్దలు యువకులు తదితరులు అందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## గ్రంథాలయాలను విద్యాలయాలుగా మార్చడమే మంత్రి లోకేష్ లక్ష్యం

### రాష్ట్ర గ్రంథాలయ బోర్డ్ డైరెక్టర్ మునస్వామి



**అక్షరవిజేత, రామకుప్పం :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల లో గల గ్రంధాలలో ఆధునికరణ మరియు వసతుల కల్పన కోసం దాదాపు 150 కోట్ల రూపాయలతో నిధులు మంజూరు చేసి అన్ని గ్రంథాలయాలను విద్యా దేవాలయాలుగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మునుస్వామి పేర్కొన్నారూ ప్రతి నియోజకవర్గంలోని సెంట్రల్ లైబ్రరీ ను ప్రపంచ స్థాయి లైబ్రరీగా మార్చడం కోసం 150 కోట్లు ఏమవుతుందని గ్రంథాలయాల అభివృద్ధికి శోభా డెవలపర్స్ వాళ్ళు 100 కోట్లు విరాళాలు ఇచ్చారన్నారు రానున్న 24 నెలల్లో అన్ని లైబ్రరీలను పూర్తిచేసి మంత్రి లోకేష్ రాష్ట్రానికి కానుకగా ఇవ్వనున్నారని ఆయన పేర్కొన్నారు అన్ని గ్రంథాలయాల్లో అవసరమైన పుస్తకాలు కొనగల కోసం డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయడం కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపారని దాని కనుగొనుముగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు గ్రామ సచివాలయంలో రీడింగ్ రూములు మరియు వసతుల్తో కూడిన సదుపాయాలు కల్పనాలకు మంత్రి నారా లోకేష్ మొదటి ప్రాధాన్యతనిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు కుప్పం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథాలయాలను ఆధునీకరించి మంచి ముఖ్యమంత్రి ఆశయ సాధన కోసం మరియు మంత్రి నారా లోకేష్ దిశా నిర్దేశంతో రాష్ట్రంలో ప్రత్యేకంగా నిలవడానికి కృషి చేస్తున్నట్లు మునుస్వామి ప్రకటనలో పేర్కొన్నారు.

## పిస్తా గింజలతో రూపొందించిన దుర్గాదేవి, బతుకమ్మ అద్భుతం

### భక్తితో చిత్రించి ఆవిష్కరించిన రామకోటి రామరాజు

### అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అన్నారు



**అక్షర విజేత గజ్వేల్ :** దుర్గాదేవి శరన్నవరాత్రుళ్ళో భాగంగా సోమవారం రోజు ఓ భక్తుడు వినూతన కళకు శ్రీకారం చుట్టి పిస్తా గింజలను మాత్రమే ఉపయోగించి 4అడుగుల పొడవుతో అత్య అద్భుతంగా దుర్గామాత చిత్రం ప్రక్కనే బతుకమ్మ చిత్రం రెండు ఒకే దగ్గర చిత్రించి భక్తులకు కనువిందు చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న కళారత్న, సేవారత్న, అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ దయ అందరికి కలగాలని కోరారు. గత 30 సంవత్సరాలనుండి ఆ భగవంతుని ఆశీస్సులతో ఎన్నో చిత్రాలను ఎన్నో రకాలుగా చిత్రించి ఆవిష్కరించానన్నారు. ప్రథమంగా ఈ సారీ పిస్తా గింజలను ఉపయోగించానన్నారు. 12 గంటలు శ్రమించి భక్తితో తయారు చేశానన్నారు. నవరాత్రులు భక్తులు భక్తి శ్రద్దలతో దుర్గాదేవిని కొలుచుకొని కోర్కెలు నెరవేర్చుకుంటారన్నారు.

## గుర్రంగూడ ముంపు ప్రాంతాలలో పర్యటించిన అందేలా శ్రీరాములుయాదవ్










**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ గ్రామంలో గల సాయి దుర్గా కాలనీ, బృందావన్ కాలనీ, పంచాయతీరాజ్ కాలనీ, శ్రీనివాసపురం కాలనీ, గడ్డం ఎన్క్లేవ్, ఆదిత్య నగర్ కాలనీలు గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా మునిగిపోయి తాగునీరు, మురుగు కాలువల నిర్వహణ లేని పరిస్థితుల్లో ఇండ్లలోకి నీరు ప్రవేశించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి ఈరోజు ఉదయాన్నే రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, ఆయా కాలనీలలో పర్యటించారు, స్థానిక ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. శ్రీరాములు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ ప్రజల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించాయని,గతంలోనూ ఇప్పుడు ఏ ప్రభుత్వం ఉన్న వర్షాకాలం వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బడంగ్ పేట్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి,కి ఫోన్ చేసి పరిస్థితిని వివరించిన సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా నివారణ చర్యలు తక్షణమే ప్రారంభించాలని స్పష్టం చేశారు. కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్చల భాస్కర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జక్కడి మధుసూదన్ రెడ్డి, జంగా రెడ్డి, కార్యదర్శి మంజులా రాణి, కోశాధికారి జనార్దన్ రెడ్డి, బిజెపి బీజేవైఎం నాయకులు పర్యటించారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థానికుల ఆందోళన







**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సంజీవయ్య కాలనీలో సోమవారం రైల్వే అండర్ బిడ్జి సర్వేకు వచ్చిన అధికారులకు కాలనీ వాసులు నిరసన తెలిపారు. చిన్న అండర్ బ్రిడ్జి కడతామని చెప్పి, ఇప్పుడు 60 ఫీట్ల అండర్ బిడ్జి వేస్తామని అధికారులు చెప్పడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబులెన్స్ రాకపోకల కోసం మాత్రమే మార్గం కల్పిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు పెద్ద రహదారి నిర్మాణం చేపడుతున్నారని వాసులు మండిపడ్డారు.

## హైడ్రా కూల్చివేతలపై గాజులరామారం సందర్శించిన ఈటెల రాజేందర్



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్లో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాల పేరుతో పేద కుటుంబాల ఇళ్లను కూల్చివేయడంతో నిరుపేదలు రోడ్డున పడ్డారని తెలుసుకున్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సోమవారం బిజెపి నాయకులతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు.

**బాధితులకు అండగా బీజేపీ**

ఈటెల రాజేందర్ గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి బాధిత కుటుంబాలను ప్రత్యక్షంగా కలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. "ఈ పేదల ఇళ్లను కూల్చివేసిన దోపిడీదారులను వెంటనే అదుపులోకి తీసుకొని, వారి ఆస్తులను జప్తు చేయాలి. నిరుపేదలను రోడ్డున పడేసి ప్రభుత్వం ఆలోచన హీనమైన పనులు చేస్తోంది" అని మండిపడ్డారు.

**రెవెన్యూ అధికారులపై తీవ్ర విమర్శలు**

కబ్జాలు రెవెన్యూ అధికారుల ప్రోత్సాహంతోనే జరిగాయని, మొదట్లోనే చర్యలు తీసుకొని ఉంటే ఈరోజు నిరుపేదలు ఇల్లు కోల్పోయే పరిస్థితి వచ్చేది కాదని అన్నారు.ఎమ్మార్వో కార్యాలయానికి కేవలం ఒక కిలోమీటర్ దూరంలో ఇన్ని ఇళ్లు కట్టినా రెవెన్యూ అధికారులు కనబడలేదా? లేక వారే కబ్జాదారులతో కలిసి ప్రోత్సహించారా? అని ప్రశ్నించారు.ఈ అక్రమాలకు సహకరించిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని, పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.నిరుపేదలకు న్యాయం చేయాలి "పేద కుటుంబాలపై అన్యాయం జరిగితే బీజేపీ నిశ్శబ్దంగా ఉండదు. కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. నిరుపేదలకు న్యాయం జరిగేలా మేము పోరాడతాం" అని హామీ ఇచ్చారు.గాజులరామారం పేదల ఇళ్ల కూల్చివేతపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కబ్జాదారులను అరెస్టు చేసి, పేద కుటుంబాలకు తక్షణ న్యాయం చేయాలని ఈటెల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భనలో జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సతీష్, మాజీ కౌన్సిలర్ రాజారెడ్డి, శివాజీ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు గారిగే శేఖర్, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు కృష్ణారెడ్డితో పాటు అనేక మంది నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన దేవీ నవరాత్రి ఉత్సవాలు



**అక్షరవిజేత,మునగాల :** మునగాల మండల కేంద్రంలో సోమవారం దేవీ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని పురవీధులనుండి అమ్మవారి విగ్రహాలను ఊరేగింపు చేసి విగ్రహ ప్రతిష్ట చేశారు. మండల కేంద్రంలోని శివాజీ యూత్ నిర్వహించడం దేవి నవరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఉత్తమ్ పద్మావతి రెడ్డి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు తొగరు యాలాద్రి పాల్గొన్నారు. పతాక ఆవిష్కరణ చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం ఈ కార్యక్రమంలో అనంతల సత్యం పసుపు పసుపులేటి గోపి సీతారాములు సురేష్ సైదులు వెంకన్న మట్టపల్లి తదితరులు పాల్గొన్నారు.

## కందికట్కూరు గ్రామానికి వీధి దీపాల వితరణ



**అక్షర విజేత ఇల్లంతకుంట :** ఇల్లంతకుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి, శ్రీనివాస్ కందికట్కూర్ గ్రామానికి సుమారు 100 వీధి దీపాలను, 4 హెవీ లైట్ల ను గ్రామనికి వితరణ చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా ఈ తొమ్మిది రోజులు బతుకమ్మ ఆడే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్నదే తన ఉద్దేశమని అన్నారు.గ్రామం మొదలయినా చోటు నుంచి మానేరు నది వరకు ఈ లైటింగ్ వ్యవస్థ ఉంటుందని అన్నారు.మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అడుగుజాడల్లో నడుచుకుంటూ ప్రజలకు సేవ చేయడమే తన బాధ్యత గా భావిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమర్ గౌడ్, సీనియర్ నాయకులు రోషల్ గౌడ్, కాంగ్రెస్ నేతలు వెలిశాల శ్రీనివాస్, దొమ్మాట్టి భాగ్య,దేవవ్వ,లక్ష్మి, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## బాలా త్రిపుర సుందరిగా బలుసులమ్మ తల్లి



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా :** బ్యూరో (తాడేపల్లిగూడెం) దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభ రోజైన సోమవారం తాడేపల్లిగూడెం ఇలవేల్పు బలుసులమ్మ అమ్మవారిని బాలా త్రిపుర సుందరిగా అలంకరించారు. అమ్మవారిని ఆలయ ప్రాంగణాన్ని ఆరు టన్నుల వివిధ రకాల పళ్ళతో చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరంగం అంజి మాట్లాడుతూ అమ్మవారి అంతరాలయం గర్భాలయం మండపాన్ని వివిధ రకాల ఫలాలతో వైభవోపేతంగా అలంకరణ చేసామన్నారు. స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తొలిసారిగా వివిధ రకాల ఫలాలతో కూడిన గజమాలను అమ్మవారికి సమర్పించామన్నారు. నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అన్నారు. జనసేన పార్టీ యువ నాయకులు బొలిశెట్టి రాజేష్, తోట రాజా, కాళ్ళ గోపికృష్ణ, నీలపాల దినేష్ అమ్మవారిని దర్శించుకున్నారు.

## ప్రారంభమైన దేవీ నవరాత్రి ఉత్సవాలు




**అక్షరవిజేత కృష్ణ :** కృష్ణ మండల కేంద్రంలో సోమవారం దేవీ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని గుడెబాల్లూరు కృష్ణ గ్రామాలలో పురవీధులనుండి అమ్మవారి విగ్రహాలను ఊరేగింపు చేసి విగ్రహ ప్రతిష్ట చేశారు. మండల కేంద్రంలోని గుడెబల్లూరు గ్రామం లో ఎస్ ఎస్ ఎల్ వి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అని దేవి నవరాత్రి ఉత్సవాలకు భక్తులు గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు అని తెలిపారు

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం







**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా :** బ్యూరో (తాడేపల్లిగూడెం) తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం లోని బాలా త్రిపుర సుందరి పీఠం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా పీఠం నిర్వాహకులు గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి సిబ్బంది అమ్మవారికి విశేష పూజలు నిర్వహించా రు. అనంతరం కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, స్వర్ణ ప్రద దంపతుల చేతుల మీదుగా కలశస్థాపన మహోత్సవం కన్నుల పండుగ గా నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారిని శైలపుత్రి దేవిగా అలంకరించి ప్రత్యేక అర్చనలు చేశారు. గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి మాట్లాడుతూ అమ్మవారి సేవా కార్యక్రమాల్లో శరన్నవరాత్రులు అత్యంత ప్రాముఖ్యమైనవని,అమ్మ అనుగ్రహాన్ని అత్యంత సులభంగా పొందేటువంటి పర్వదినాలని భక్తులందరూ ఈ పది రోజుల పాటు పీఠంలో నిర్వహించే నవరాత్రి వేడుకల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమానికి అనేకమంది రాష్ట్రస్థాయి ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళా భక్తులు 108 సార్లు నవరాత్రుల్లో లలితా సహస్రనామ పారాయణం చేయడానికి కంకణ ధారణ చేశారు. విచ్చేసిన భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

# కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం







## పటేల్ గూడలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**అక్షర విజేత పటాన్చెరు :** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని కాలనీల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాంఅని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు సోమవారం నాడు అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సిద్దార్థ ఎంక్లేవ్ కాలనీలో మాజీ ఎంపీపీ దేవానందం 5 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు పటేల్ గూడ గ్రామ పరిధిలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి ప్రతీకగా పటేల్ గూడను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నితీశా శ్రీకాంత్, కాలనీ అసోసియేషన్ సభ్యులు.

# రాజకీయ కారణాలే ప్రారంభించకపోవడానికి కారణమా...?

## 100 పడకల ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలి

## ఆసుపత్రి వల్ల 100 గ్రామాల ప్రజలకు ఉపయోగం.

## సిపిఐ (యం) పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు





**అక్షరవిజేత,మధిర :** మధిరలో 34 కోట్ల రూపాయలతో ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి పూర్తి చేసి రెండు సంవత్సరాలు అయినా నేటికీ ప్రారంభానికి నోచుకోలేదని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ బృందం వంద పడకల ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో మధిర 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఎన్నో పోరాటాలు నిర్వహించారని అయినా కానీ ఈ పాలకుల నిర్లక్ష్యం వల్ల నేటికీ కూడా ప్రారంభం కాకుండా నిరుపయోగంగా ఉన్నది. సిపిఎం పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న ఆనాటి బోడెపుడి వెంకటేశ్వరరావు , కట్టా వెంకట నరసయ్య మధిర ప్రాంతం పేద మధ్యతరగతి వర్గాలు వ్యవసాయ కూలీలు రైతులు ఎక్కువగా నివసించే ప్రాంతమని ఈ ప్రాంతానికి ఏరియా హాస్పిటల్ అవసరమని ఆనాడే గుర్తించి కృషి చేసినారు. ఇప్పటికైనా 34 కోట్ల రూపాయలతో నిర్మించి పూర్తి అయిన ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని రాజకీయాల చేయకుండా ప్రజల అవసరాలను దృష్టి పెట్టుకొని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆనాడు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాలతో చేపట్టిన కార్యక్రమాలు అయినా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమాలైన ప్రజలు చెల్లించిన పన్నుల నుండే ఖర్చు పెడుతున్నారని పాలకులు గుర్తించుకోవాలని తెలిపారు. మధిరలో పేద ప్రజలకు అనుకూలంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని చాలా విశాలముగా ఆహ్లాదకరముగా ప్రజల అవసరాల రిత్య ఉన్నదని, అట్లాంటి హాస్పిటల్ ని ప్రజలఅవసరాలకు అనుగుణంగా మరచకుండా రాజకీయాల చేయటం మానుకోవాలని హితోపలికారు. కొత్త ఆసుపత్రిని ప్రారంభించకపోవడం వల్ల పాత హాస్పటల్ని పట్టించుకోకుండా ఉండటం వల్ల ప్రజలు సౌకర్యాలు లేక ఇబ్బంది పడడమే కాకుండా, పాత హాస్పటల్ అభివృద్ధిపరిచే దిశ కూడా చేయటం లేదని, అందువల్ల ఈ ప్రాంత ప్రజలు ఏ కొంచెం అనారోగ్యమైన దూర ప్రాంతమైన ఖమ్మం వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సిపిఎం పార్టీ బృందం మధిర ప్రాంతంలో అనేక సర్వేలు నిర్వహించి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. దీనిలో ముఖ్యంగా అనారోగ్య సమస్యలు సరైన వైద్య సౌకర్యం అందటం లేదని ఇప్పటికే పరిశుభ్రంగా లేని ప్రాంతాల వల్ల డెంగ్యూ మలేరియా లాంటి భయంకర వ్యాధులతో ప్రజల అనేక ఇబ్బందులు పడుతున్నారని దీనిని నివారించటం కోసం వెంటనే వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించి దానిలో కనీస సౌకర్యాలతో పాటు అన్ని రకాల వైద్య పరికరాలతో పాటు డాక్టర్స్ ను మరియు సిబ్బందిని నియమించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి ప్రత్యక్ష ఉద్యమాలను నిర్వహించి హాస్పటల్ ప్రారంభించే దాకా నిరంతర పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి పడకండి మురళి, నాయకులు అనుమోలు భాస్కరరావు, తేలప్రోలు రాధాకృష్ణ, పెంటి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్పేట్ ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి











**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం బాలపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్గూడ గ్రామం జైశంకర్ కాలనీ, సాయిరాం కాలనీ ముంపుకు గురైన ప్రాంతాలను మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ప్రత్యక్షంగా పర్యటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముంపుకు గల అసలు కారణాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా మున్సిపల్ సిబ్బంది అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో కనీసం నాలాలలోని మట్టి, చెత్త తొలగించకపోవడం ప్రధాన కారణమని స్పష్టం చేశారు. వర్షాలు పడ్డాక నాలాల దగ్గరికి వెళ్లి పరిశీలించడం కాకుండా, ముందుగానే నాళాలను శుభ్రం చేస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తక్షణమే కమిషనర్తో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని బిఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి,ముత్యాల కృష్ణ,ఏనుగు రామిరెడ్డి,బోయపల్లి శేఖర్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# 23వ తేదీన జిల్లాలోని లేబర్ ఆఫీస్ ముంగల జరిగే ధర్నాను విజయవంతం చేయాలి




**అక్షర విజేత గరిడేపల్లి :** జిల్లా కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 23వ తేదీన జిల్లాలోని లేబర్ ఆఫీసుల ముందు భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించబడే ధర్నాను విజయవంతం చేయాలని గరిడేపల్లి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయు అనుబంధం) అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎండనకా, వాననకా శ్రమించే శ్రమజీవులు హక్కుల కోసం అనేక పోరాటాల్లో సమిదులై పోరాడినట్లు ఆయన పేర్కొన్నారు. సమరశీల పోరాటాల ఫలితంగా సాధించిన సంక్షేమ పథకాలను ప్రైవేటుపరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ, సంక్షేమ పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో గరిడేపల్లి మండల భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.




# కామ్రేడ్ పార్లి లక్ష్మక్క ఆశయాలను కొనసాగిద్దాం



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం రంగాపురంలో ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షురాలు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ నాయకురాలు కామ్రేడ్ పార్లి లక్ష్మక్క అకాల మరణం పార్టీకి, మహిళా ఉద్యమానికి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మందారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ "కామ్రేడ్ లక్ష్మక్క పార్టీ గాని, మహిళా సంఘం రాష్ట్ర కమిటీ గాని ఇచ్చిన ప్రతి పిలుపులో చురుకైన పాత్ర పోషించారు. పెళ్లి అయినా తన నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు పనిచేశారు. ఈ దేశంలో పేదరిక నిర్మూలన, పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో ముందుండి పోరాడారు. చంద్ర పుల్లారెడ్డి పిలుపునందుకొని ఎన్నో ప్రతిఘటన పోరాటాల్లో పాల్గొన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ ప్రాంతంలో అనేక సభలు, సమావేశాలు నిర్వహించి చైతన్యం కలిగించారు. ఆమె ఆశయాల కోసం ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, పార్టీ శ్రేణులు మరింత కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. సంతాప సభకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు మేకల కనకారావు అధ్యక్షత వహించగా, అరుణోదయ కళాకారులు ఆటపాటలతో, దరువులతో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు మేకల రాజేశ్వరి, కార్యదర్శి కంచర్ల నర్సక్క, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్, నాయకులు పోటు దుర్గారావు, పోటు వెంకటేశ్వరరావు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి ఎర్ర ఉమేష్, నాయకులు కోనుకుంట్ల సైదులు, గండు నాగేశ్వరరావు, పిడిఎస్యు జిల్లా నాయకులు భరత్, చిన్నకోటయ్య, మికేలు సుశీల, పోటు నాగేశ్వరరావు, చింతమల్ల అంజయ్య, సిహెచ్ సాంబయ్య, శ్యామకూరి వెంకటి, ఒకవంతుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ రైడింగ్ మైనర్ డ్రైవింగ్ రాష్ డ్రైవింగ్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీమ్ జిల్లా పోలీస్ శాఖ త్రిబుల్ రైడింగ్ రాష్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని మైనర్ వాహనం నడిపి పట్టుబడిన సందర్భాల్లో వాహన యజమాని పై కూడ కేసు నమోదు చేయబడతుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ హెచ్చరించారు వాహన యజమానులు మైనర్ వ్యక్తికి వాహనం ఇవ్వరాదనీ మైనర్ వాహనం నడిపినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి ఈ ప్రమాదాలు వాహన యజమాని మరియు ఇతర వ్యక్తులకు కూడా నష్టం కలిగించగలవని కాబట్టి మైనర్ల కు వాహనం ఇవ్వరాదని ఎస్పీ సూచించారు అలాగే లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం నెంబర్ ప్లేట్ దాచడం లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేయడం ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్ద కాలుష్యాన్ని సృష్టించే విధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహన దారులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు కొందరు వాహనదారులు నెంబర్ గుర్తించలేని ఫ్యాన్సీ డిజైన్ లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేస్తున్నారు వీలైనంత త్వరగా అన్ని వాహనాల నెంబర్ ప్లేట్లను నిబంధనలకు అనుగుణంగా సరిగ్గా ఏర్పాటు చేయాలి లేకపోతే వాహనదారులపై చీటింగ్ కేసులు నమోదు చేయబడతాయి వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని తెలిపారు నెంబర్ ప్లేట్ లేని వాహనాలు ఉపయోగించి చైన్ స్నాచింగ్ మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే అవకాశం ఉన్నందున నిరంతర తనిఖీలు జిల్లా పోలీస్ శాఖ చేపడుతుందని జిల్లా పరిధిలోని ప్రజలు పోలీస్ అధికారులకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు

# తెలంగాణ సంస్కృతి ప్రతి బింబించేలా ఘనంగా బతుకమ్మ సంబురాలు

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ సంబురాలను జిల్లాలో వైభోపేతంగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం ఆయన వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై బతుకమ్మ వేడుకల నిర్వహణ కోసం చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ ఉత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేపథ్యంలో, జిల్లాలోని అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో బతుకమ్మ శోభ ఉట్టిపడేలా వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అందంగా ముస్తాబు చేయాలని, ముఖ్య కూడళ్ళు, జన సంచారంతో రద్దీగా ఉండే ప్రదేశాలలో హోర్డింగ్స్, బతుకమ్మ నమూనాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బతుకమ్మ ఆడే ప్రదేశాలను, నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద లైటింగ్, సౌండ్ సిస్టమ్ వంటి వసతులను కల్పించాలని, పరిసరాలను శుభ్రం చేయించి ఆయా ప్రదేశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అన్నారు. బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువులు, నీటి వనరుల వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని, గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 26న ఎడపల్లి మండలం అలీసాగర్ రిజర్వాయర్ వద్ద బతుకమ్మ ఉత్సవాన్ని అట్టహాసంగా నిర్వహిచడం జరుగుతుందని, ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, బాలికలతో పాటు మహిళా ఉద్యోగులు పాల్గొనేలా చూడాలని, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగే బతుకమ్మ ఉత్సవాలలో అన్ని శాఖలు భాగస్వాములు కావాలని, ప్రతీ రోజు ఒక శాఖ తరఫున బతుకమ్మ పండుగను నిర్వహించాలని, 30వ తేదీన సద్దుల బతుకమ్మను పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ, జిల్లాలో బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సురేష్ కుమార్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శివంపేటలో కోదండ రామస్వామి దేవాలయంలో దుర్గ మాత కొలువుదీరే.!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో దుర్గామాత మండపం ఏర్పాటుచేసి దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య వేద పండితులు శ్రీ శాస్తుల రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్టించారు. సోమవారం రోజు నుంచి దేవి నవరాత్రులు కావడంతో ప్రారంభం కావడంతో పెద్ద ఎత్తున దుర్గామాత మాలాధారణ ధరించారు. అనంతరం శాస్త్రుల రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో అష్టోత్తర శతనామావళి వేదమంత్రాలతో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ధూప దీప నైవేద్యం అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పురహితులు మాట్లాడుతూ అమ్మవారికి 11 రోజులు విశేష అలంకార రూపంలో అమ్మవారు దర్శనం ఇస్తారని అన్నారు. ఒకటవ రోజు,సోమవారం శ్రీ బాల త్రిపుర సుందరి దేవి , 2 వ రెండవ రోజు మంగళవారం శ్రీ గాయత్రీ దేవి, 3 వ రోజు బుధవారం శ్రీ అన్నపూర్ణాదేవి, 4 వ రోజు గురువారం శ్రీ కాత్యాయని దేవి,5 వ రోజు శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి, 6 వ రోజుశనివారం లలిత త్రిపుర సుందరి దేవి, 7 వ రోజు ఆదివారం శ్రీ మహా చండీ దేవి, 8 వ రోజు సోమవారం, సరస్వతి దేవి, 9 వ రోజు మంగళవారం శ్రీ దుర్గా భవాని దేవి, 10 వ రోజు బుధవారం శ్రీ మహిషాసుర వర్ధిని దేవి , 11 వరోజుగురువారం శ్రీ రాజరాజేశ్వరి దేవి. రూపంలో 11 రోజులు అమ్మవారు విశేషాలు అలంకార రూపంలో దర్శనం ఇస్తారని అన్నారు. దుర్గాదేవి ఆశీస్సులు పొంది అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పురోహితులు శ్రీ శాస్తుల రాఘవేంద్ర శర్మ మరియు దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# కొలన్ కూడా ఎలిమినేడు గ్రామాల మధ్య రోడ్డు పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

### రోడ్డుపనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన సబితా ఇంద్రారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలోని కోలాన్ గుడా గ్రామం నుండి ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని వెలిమినేడు "సాగర్ హైవే" వరకు రోడ్డు పనులు కొన్ని అనివార్య కారణాలవల్ల అసంపూర్తిగా నిలిచిపోయి గుంతల మయంగా మారడంతో మాజీ సర్పంచ్ గీతేశ్వరి గణేష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, దృష్టికి తీసుకెళ్లిన గ్రామపెద్దలు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, అధికారులు డి ఈ అనిల్ కుమార్,ఏ ఈ సతీష్ కుమార్ రెడ్డి,తో కలిసి కొలాన్ గుడా గ్రామం చేరుకొని రోడ్డును పరిశీలించి %ాజ% తో ఫోన్లో మాట్లాడి సాధ్యమైనంత తొందరగా రోడ్డుపలలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కొలాన్ గూడ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు ,



# చండి గ్రామంలో చండిక మాత ఆలయంలో దేవినవరాత్రి ఉత్సవాలు ప్రారంభం!!

**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని చండి గ్రామంలో 16వ శతాబ్దంలో చంద్ర భాను ఆధ్వర్యంలో స్థాపితమైన చండికామాత ఆలయంలో దుర్గామాత నవరాత్రులు ప్రారంభం అయినాయని దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారిని అలంకరించారు. మండలంలోని వివిధ గ్రామాల భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొంది ,అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని చెందిగ్రామస్తులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# బిచ్కుందలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

### క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి:ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని పాలగుండం స్టేడియం వద్ద వి59 క్రికెట్ టోర్నమెంట్ ను జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్న క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్, ఉపాధ్యక్షులు రవి పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, పిసిసి డెలికేట్ విట్టల్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగ్నాథ్, అసద్ అలీ, వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, బాలకృష్ణ, బొగడ మీది సాయిలు, తుకారం,నౌషా నాయక్, ఖలీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నది ప్రవహిక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అక్షర విజేత మెంటాడ :** మండలంలోని అన్ని గ్రామాల నదీ ప్రవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ అరుణ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు తెలిపారు. 22 సోమవారం నుండి వారం రోజులపాటు భారీ వర్షాల కారణంగా వాగులు చెరువులు నదులు కాలినడకనగాని వాహనాలపై గాని దాటే ఎందుకు సాహసించకూడదని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు తహసిల్దార్ అరుణ్ కుమారి ఒక ప్రకటనలో తెలియజేశారు.



# శాస్త్రీయ భావాల వైపు ప్రజలను మరల్చాలి









### జెవివి కృషి అభినందనీయం,

### జెవివి జిల్లా ప్లీనం లో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.చంద్రశేఖర్ రావు.

### సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన సైబర్ క్రైమ్ ఏసీపీ సిహెచ్ ఆర్.వి. ఫణీందర్.

**అక్షర విజేత ఖమ్మం:-** శాస్త్రీయ భావాల వైపు ప్రజల్ని మరల్చాల్సిన అవసరం ఎంత గానో ఉందని, అందుకు జెవివి చేస్తున్న కృషి అభినందనీయమని ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక జిలా ప్లీనం ప్రారంభ సభ జిల్లా అధ్యక్షుడు వి.మోహన్ అధ్యక్షత న ఖమ్మం లోని మంచికంటి మీటింగ్ హాల్ లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రావు ప్రారంభోపన్యాసం చేశారు. మూఢ నమ్మకాల వంటి దురాచారాల పట్ల ప్రజల్ని చైతన్య పరచాలన్నారు. ప్రతి చిన్న విషయానికి గొడవలు పడి కేసుల దాకా వెళ్తున్నారని, వారికి చైతన్య న్యాయం పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టికల్ 31 ఏ ప్రకారం 1995 నుండి న్యాయ సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ఇవి మండలం నుండి సుప్రీంకోర్టు వరకుఉంటాయన్నారు. పేదలకు, న్యాయ వాదులు కూడా ముందుకు రాని కేసులలో కూడా న్యాయ సహాయ కేంద్రాలు న్యాయ సహాయం చేస్తాయన్నారు. వీటిని అందరూవినియోగించుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ ఏసీపీ సిహెచ్.ఆర్.వి ఫణీందర్ మాట్లాడుతూ మనిషి ఆశ, భయం అనే శక్తులు ఎప్పుడూ పిడిస్తుంటాయని , వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్ వాడేటప్పుడు వ్యక్తిగత వివరాలను ఎప్పుడు పడితే అప్పుడు, ఎవరికి పడితే వారికి ఇవ్వ వద్దని సూచించారు. అందరూ మాస్కడ్ ఆధార్ కార్డులను వాడాలన్నారు. దీని వల్ల సైబర్ నేరాలు జరుగబోవన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం కె.రాములమ్మ, వి.సునంద, వి.మోహన్ అధ్యక్ష వర్గంగా జరిగిన ప్లీనంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చెలిమల రాజేశ్వర్, రాజా దిశానిర్దేశం చేశారు. కార్యదర్శి కె.రామారావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం 7 సబ్ కమిటీల కన్వీనర్లు నివేదికను ప్రవేశపెట్టారు. తర్వాత సైన్స్ అండ్ టెక్నాలజీ, సార్వత్రిక విద్యా విధానం, పర్యావరణం, ఆరోగ్యం, లీగల్ అడ్వైజరి అంశాలపై ప్రవేశపెట్టిన తీర్మాణాలను ప్లీనం ఆమోదించింది. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లెం పాటి వీర భద్రరావు, మచ్చా సూర్యనారాయణ, వంజాకు లక్ష్మి నారాయణ, కోశాధికారి ఎల్.వి. రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎన్. శ్రీనివాస్, ఆర్.వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీ లో వరద ముంపు సమస్యపై మహిళల రాస్తారోకో





22 కాలనీల మహిళలు రోడ్డెక్కి నిరసన..




**అక్షరవిజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 22 కాలనీల ప్రజలు వరద ముంపు సమస్యతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి వర్షాకాలంలో తమ నివాస ప్రాంతాలు నీట మునిగిపోతుండటంతో, బహిరంగ రహదారులు కాలువలుగా మారుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో, సోమవారం ఉదయం పెద్ద సంఖ్యలో మహిళలు కలిసి నాగారం మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. మురికి నీటికి శాశ్వత పరిష్కారంగా మెయిన్ రోడ్డు వెంబడి పక్కా మురికి కాల్వ నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ రాస్తారోకోలో బీఎంఆర్ కాలనీ, సాయి రత్న కాలనీ, ఎస్ఎల్ఎన్ కాలనీ, తివారి ఎంక్లేవ్, అరవింద నగర్ కాలనీ, మనీ ఎంక్లేవ్, వీఆర్ నగర్ కాలనీ, సాయి సంజీవ్ నగర్, బిపిసి, బీబీసీ కాలనీ తదితర కాలనీల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ ప్రాంతాల్లో వరదనీరు ఇళ్లలోకి ప్రవేశించడం, రోడ్లు గుంతలు కావడం వంటి సమస్యలు కొన్ని ఏళ్లుగా కొనసాగుతున్నాయని, మున్సిపాలిటీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు.ప్రముఖ నినాదాలతో రోడ్డుపై దిగి తమ నిరసన వ్యక్తం చేసిన మహిళలు,అధికారుల నిర్లక్ష్యం వల్ల తమ పిల్లలు స్కూళ్లకు వెళ్లలేకపోతున్నారని, వృద్ధులు బయటకు రావలేని పరిస్థితి ఏర్పడిందని వివరించారు.ఆ తరువాత పోలీసులు వచ్చి మహిళలతో మాట్లాడి రాస్తారోకోను ముగింపునకు తీసుకువచ్చారు. సమస్యపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని మహిళలు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.


# చిరువ్యాపారుల సంక్షేమానికి "ప్రధానమంత్రి స్వనిధి పథకం"



**అక్షరవిజేత,రాయికల్ :** చిరు వ్యాపారుల సంక్షేమానికి ప్రధానమంత్రి స్వనిధి పథకం ద్వారా ఎంతోమందికి ప్రయోజనం చేకూరుతుందని రాయికల్ మున్సిపల్ కమిషనర్ టి. మనోహర్ గౌడ్ అన్నారు. మంగళవారం రోజున మెప్మా కార్యాలయంలో స్వనిది పథకానికి అర్హులైన అభ్యర్థుల నుండి అర్జీ పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా రాయికల్ మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పీ.ఎం. స్వనిధి పథకం ద్వారాచిరువ్యాపారులు,వీధి వ్యాపారులకు మరింత ప్రోత్సాహం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకం 'లోక్ కళ్యాణ్ మేళా' ఉత్సవాలు 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్02 వరకు జరపాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాయికల్ మున్సిపల్ పరిధిలో ఈ పథకంపై మెప్మా ఆర్పీలు చిరు వ్యాపారులకు, వీధి వ్యాపారులకు అవగాహనకల్పిస్తున్నారని గతంలో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు 10 వేల రూ:ల రుణాన్ని పొందగా,ఇప్పుడు ఆ మొత్తం 15 వేల రూ:లకు పెంచారని, ఇప్పటికే రుణం తీసుకుని చెల్లింపులు సక్రమంగా చేసినవారికి మరింత సహాయం అందిస్తూ 25 వేల రూ:ల రుణం పొందే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.వ్యాపార అవసరాలకు అనుగుణంగా ఈ రుణాలను అందించడం జరుగుతుందన్నారు.రాయికల్ మున్సిపల్ పరిధిలోని వ్యాపారులు,వీధి వ్యాపారులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని అవసరమున్న చిరు వ్యాపారులు ఆర్పీలను లేదా మెప్మా సీవో, టీ.ఎం.సీ అధికారులను సంప్రదించి తమ వ్యాపారాల వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులు, చిరువ్యాపారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఈ పథకం యొక్క ప్రయోజనాలను పొందాలని, ప్రధానమంత్రి స్వానిధి పథకం యొక్క ప్రయోజనాలను మెప్మా ఆర్పీ లు పట్టణ ప్రజలకు తెలుపుతూ, అవగాహన కల్పిస్తున్నారని సి.ఓ. శరణ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

# భారీ వర్షంలో వర్షపునీటికి స్థంభించిన ట్రాఫిక్ నియత్రించిన కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణ

**అక్షర విజేత కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రామండలం కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి నిన్న రాత్రి నేతాజీ చౌరస్తా నుండి కాప్రా చెరువు హైటెన్షన్ రోడ్డు ప్రధాన దారిపై వర్షపు నీరు నిలిచి వాహనాలు నిలిచి ట్రాఫిక్ జామవ్వడంతో చీకట్లో వర్షంలో వాహనాలను మళ్లించి ట్రాఫిక్ నియంత్రించారు. అలాగే వర్షపు నీటిని తొలగింపజేశారు. కార్పొరేటర్ చీకట్లో భారీ వర్షాన్ని లెక్కచేయక వర్షంలో ట్రాఫిక్ నియంత్రించడంతో పాటు హైడ్రా, జి హెచ్ ఎం సి సిబ్బంది కి సమాచారమిచ్చి వర్షపునీరు మళ్లించడంతో హర్షం వ్యక్తం చేసి అభినందించిన పరిసర కాలనీల ప్రజలు, వాహనాచోదకులు. కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి తో డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకుల సంతోష్, మనోజ్ కుమార్, దయాకర్, అభి వర్మ, శివ తదితరులు పాల్గొని ట్రాఫిక్ నియంత్రించారు.






# రైతులకు అవసరమైన యూరియాను వెంటనే అందించాలి

### పత్తి కింటా కి పదివేల 75 రూపాయలు నిర్ణయించాలి.

### అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్





**అక్షర విజేత.అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వారావుపేట మండలంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనుకూలమైనటువంటి పరిపాలన కొనసాగిస్తున్నామని మాటలు చెబుతూ మరోపక్క రైతుల కనీస అవసరాలు అయినటువంటి ప్రధానంగా యూరియా ఇతర ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమైనాయి. అలాగే పత్తి కింటాల్ కి 10075 రూపాయలు చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే అమెరికా ఇంగ్లాండ్ ప్రభుత్వ చేసుకున్న ఒప్పందం ప్రకారం పత్తి దిగుమతి పై ఉన్న 11 శాతం సుఖాన్ని ఎత్తివేయటం దుర్మార్గమైన చర్య అందుకని పత్తిమీద 11 శాతం సుఖాన్ని తిరిగి పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో పోడు భూముల సమస్య కూడా రోజురోజుకు తీవ్రమవుతుంది. ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం ప్రకారం గిరిజన గిరిజన ఇతర పేదలకు పట్టాలు ఇవ్వాల్సి ఉండగా గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మొక్కుబడిగా కొంతమందికే పట్టాలి ఇచ్చి చేతులు దులుపుకోవడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టాలు ఇవ్వకపోగా పోడు సాగుదారుల మీద దౌర్జన్యాలు పెరిగాయి. అందుకని సాగులో ఉన్న ప్రతి పోడు సాగుదారుడికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే పోడు భూముల్లో సాగు చేసిన పత్తిని మొక్కజొన్న పంటలను విధ్వంసం చేస్తున్నారు అడ్డుబోయిన సాగుదారుల మీద దౌర్జన్యం దాడులు చేస్తున్నారు అధికారులు వెంటనే స్పందించి పోడు సాగుదారులకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, పార్టీ మండల నాయకులు ధర్ముల శ్రీరాములు, కుంజా అర్జున్ కంగాల భూలక్ష్మి కారం మల్లేష్ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ మండల నాయకులు వాసం పోతురాజు సున్నం రామారావు మారుతి కుర్రయ్య పొట్ట సోమరాజు కొమరం భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో అర్జీదారులతో స్వయంగా మాట్లాడి చక్కని పరిష్కారం చూపాలి

**పిజిఆర్ యస్ లో అందిన ప్రతి అర్జీని చాలెంజీగా తీసుకుని పరిష్కరిస్తే అర్జీదారులు సంతృప్తి చెందుతారు**

**ధరఖాస్తులు పరిష్కారంలో అలసత్వం,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**పిజిఆర్ యస్ లో అందిన అర్జీలు 306**

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**



**అక్షరవిజేత., ఏలూరు:-** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయీ అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాఫ్, సర్వే ఏడి అన్సారీలు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మన దగ్గరకు వచ్చిన ఫిర్యాదుదారులతో ఆప్యాయతతో పలకరించి సమస్యలను పూర్తిగా విని చక్కని పరిష్కారం చూపాలని అన్నారు. పిజిఆర్ యస్ లో ప్రజలు సమర్పించిన అర్జీలుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయిలో అర్జీదారులతో స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. ఏ శాఖకు వచ్చిన అర్జీలు ఆయా శాఖ వారు మాత్రమే పరిష్కారం చూపాలని,వేరే శాఖకు పంపినట్లయితే కాలయాపనలు జరిగి సమస్యలు ఉత్పన్నం అవుతాయన్నారు. వచ్చిన ప్రతి అర్జీని ఒక ఛాలెంజీగా తీసుకుని పరిష్కారం చేసినట్టయితే జూనియర్ అధికారులకు మంచిస్పూర్తి కలుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలకు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం చేసి అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపినప్పుడు అర్జీదారులు సంతృప్తి చెందుతారని అటువంటి పరిష్కారాలను విజయగాథలుగా జిల్లా కార్యాలయంకు పంపించాలని, పిజిఆర్ యస్ పట్ల ప్రజల్లో మరింత నమ్మకం, గౌరవం కలుగుతుందని అన్నారు.

**అందిన అర్జీలలో కొన్ని.**

చింతలపూడి మండలం చింతపల్లికి చెందిన సయ్యద్ బదురున్నీసా నా భర్త మాజీ సైనికులు కాలం చేశారు. గతంలో 4.80 ఏకరాలు భూమి పట్టా ఇచ్చారు. రిజిస్ట్రేషన్ చట్టంలోని 22 (ఏ) క్రింద నమోదు కాబడి ఉండుట వలన ఇబ్బందులు ఏర్పడ్డాయి పరిష్కరించాలని కోరారు, కొయ్యలగూడెం మండలం కన్నాయిగూడెం చెందిన నిమ్మగడ్డ భవాని కిషోర్ మా పొలంలో గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు వెళ్ళుచున్నది, మా పొలాలకు ఒక పుంత ఉంది ఇరువైపులా డ్రైనేజీ ఉండుటవలన మురుగునీరు పొలంలోకి వస్తుంది, మాకు కల్వర్టరు నిర్మాణం మంజూరు చేయాలని కోరారు, ముదినేపల్లి మండలం సింగరాయపాలెం చెందిన కాకర్ల కల్యాణి మా గ్రామంలో రేషన్ డిపో ఖాళీ అయినది, ఆ రేషన్ డిపో మా డ్వాక్రా సంఘ గ్రూప్ కి కేటాయించాలని కోరారు, ఏలూరు మండలం గోల్లాయిగూడెం చెందిన కాళ్ళ సుమప్రియ మా పిల్లలు ఇద్దరు ప్రవేటు కాన్వెంట్లో చదువుతున్నారు, పేదరికం వలన ప్రభుత్వ స్కూల్లో జాయిన్ చేసాను కాని ప్రవేటు స్కూల్లో డబ్బులు కడితేనే గాని టిసిలు ఇవ్వమని చెపుతున్నారని సమస్యను పరిష్కారం చేయాలని అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.


# రంగాపురం గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలి

**రంగాపురం గ్రామం లో బేతెస్థ మినిస్ట్రీస్ పేరును ఆన్ లైన్ లో చేయకుండా లంచం డిమాండ్ చేస్తూ, రాజకీయం చేస్తున్నా కార్యదర్శి పై కలెక్టర్ కు పిర్యాదు**

**బిషప్ దుర్గం ప్రభాకర్**

**బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఈ రోజు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ సూర్యాపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కు గ్రీవెన్స్ డే లో రంగాపురం గ్రామం గరిడేపల్లి మండలం కార్యదర్శి పై పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ రంగాపురం గ్రామం, గరిడేపల్లి మండలం, జిల్లా సూర్యాపేట లోని ఇంటి నెం. 2-89/3 గల చర్చి ని గ్రామ పంచాయతి ఇంటిపన్ను రికార్డులలో అసెస్-మెంట్ నెం. 07 బేతెస్థ మినిస్ట్రిస్ గా పేరు మార్పు చేయుట గురించి కార్యదర్శి కీ లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసుకొని, ఎన్ని సార్లు అడిగిన చేయకుండా తీవ్ర ఇబ్బందులు గురించేస్తూన్నారని నువ్వు ఏమి చెయ్యలేవు నాకు రాజకీయ అండదండలు ఉన్నాయని బెదిరిస్తున్నాదని అన్నారు వివరాములకు వెలితే బిషప్, డా. దుర్గం ప్రభాకర్, బెతెస్థమినిస్ట్రిస్ సూర్యాపేట. నేను గత 5 సంవత్సరముల నుండి గరిడేపల్లి మండలం, రంగాపురం గ్రామంలో ఒక ఇంటిలో ప్రార్ధనలు నిర్వహిస్తునాను, అదే సమయంలో రంగాపురం గ్రామంలోని భీమిరెడ్డి లక్ష్మమ్మ, భర్త శ్రీను (లెట్) వారికి చెందిన ఇంటి నెం. 2-20 గల పాత ఇంటిని మరియు ఇంటి స్థలమును తేది: 28-11-2005న సెవెంత్ డే చర్చి వారు సిమెంట్ తో రెండు గదుల ఇంటిని కొనుగోలు చేసి,ఇంటి ముందు ఖాళీ స్థలములో చర్చి నిర్మించినారు. కాలక్రమేనా వారు అట్టి చర్చిని నిర్వహించలేక, మాకు అమ్ముటకు ఆ సంస్థ యొక్క ప్రెసిడెంట్ మరియు కమిటి సభ్యులు మమ్ములను పలుమార్లు సంప్రదించారు, ఇట్టి విషయం మా సంఘం సమక్షములో ప్రస్తుత చర్చి అసెస్-మెంట్ నెం. 2-89/3లోని %×అఀఖఅ ఖీఅఖఅఎఖశ్రీ ాంంశీఎఖ్అశీఅ శీట ాఀజవత్ప్ర ఖఎ ాఀఖత్వర్ ాఅఖఖస్త్రుతీ, జప్త్రవఅఖఅ% వారి వద్దనుండి తేది: 26-03-2025న నేను కొనుగోలు చేసినాము.ప్రస్తుతం ప్రార్ధనలు నిర్వహించుటకుగాను, కరెంట్ మీటర్ తీసుకొనుటకు గాను మరియు ఇట్టి ఇంటి నెంబర్ గ్రామ పంచాయతి అసెస్-మెంట్ రికార్డులలో బేతెస్థ మినిస్ట్రిస్, ఫాస్టర్ బిషప్, డా. దుర్గం ప్రభాకర్ గా మార్పు చేయగలరని తేది: 06-05-2025న గ్రామ పంచాయతి కార్యదర్శి శ్రీమతి లావణ్య కు ప్రత్యక్షంగా కలిసి లిఖితపూర్వక దరఖాస్తు ద్వారా కోరుతూ లింక్ డాక్యుమెంట్స్ మరియు కొనుగోలు అగ్రిమెంట్ లు జిరాక్స్ కాపీలు ఇచ్చి కోరనైనది, అందుకు గాను కార్యాలయ ఖర్చులకని రూ. 10,000-00 కార్యదర్శి శ్రీమతి లావణ్య నావద్ద నుండి తీసుకున్నారు. పలు మార్లు వారి స్వంత గ్రామం మాధవరాయిని గూడెం (హుజూర్-నగర్)లో వారిని ఇంటి వద్ద కలిసి కూడా వేడుకున్నాము. కానీ, పంచాయతి అసెస్-మెంట్ రికార్డులలో పేరు మార్పు చేయకుండా ఇంకా కొంత మొత్తము డబ్బులు ఇవ్వమని మమ్ము వేదిస్తున్నారు. ఉద్యోగాన్ని అడ్డుగా చూపి గ్రామములోని కొన్ని రాయకీయ పార్టీలకు అనుకూలంగా విధులు నిర్వహిస్తూ, గ్రామంలో ప్రతిపనికి లంచంగా కొంత మొత్తంలో నగదు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతూ వేదిస్తుందనీ అక్కడ కొంతమంది గుసగుసలు వినబడుతున్నాయి కావున ఇట్టి విషయమై నాకు న్యాయం చేయగలరని మరియు పంచాయతి అసెస్-మెంట్ రికార్డులలో ఇంటి నెం. 2-89/3ని బేతెస్థ మినిస్ట్రిస్ గా పేరు మార్పు చేయగలరని కలెక్టర్ ను వేడుకోవడం జరిగిందని, ఆమె పైగా ఈ చర్చ్ నీ నీకంటే ముందు వేరే వాళ్ళు కొన్నారని, డాక్యుమెంట్ చూపించండి అంటే బుకయిస్తూ నీ దిక్కున్న దగ్గర చెప్పుకో అనీ నా భర్త పోలీస్ శాఖలో పనిచేస్తున్నారని నువ్వు ఏమి చేయలేవని మమ్ములను నాలుగు నెలలుగా తిప్పుతూ బెదిరిస్తున్నారు అనీ ఆవేదన వ్యక్తం చేశారు



Regd. 642/2014

Cell : +91 9912971446

BETHESDA MINISTRIES - SURYAPET

BISHOP DURGAM PRABHAKAR

BETHESDA MINISTRIES-SURYAPET

# ఆడపడుచులందరికీ బతకమ్మ చీరలు ఇవ్వాలి



డ్వాక్రా గ్రూపులు( స్వయం సహాయక సంఘాలు)లకు మాత్రమే ఇవ్వడం

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** ఆడపడుచులను రేవంత్ సర్కార్ అవమానపరచడమేగత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలందరికీ బతుకమ్మ చీరలు ఇచ్చిన విషయం మరిచిపోయిన సీఎం రేవంత్ రెడ్డతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులుబిలి ధ్వజం

**సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా, బతుకమ్మ పండుగ ల సందర్భంగా ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా డ్వాక్రా గ్రూపులు( స్వయం సహాయక సంఘాలు)లకు మాత్రమే చీరలు పంపిణీ చేస్తామని చెప్పడం రాష్ట్రంలోని మహిళలను అవమానించడమేనని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు సోమవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డ్వాక్రా గ్రూపులలో ఉన్న 65 లక్షల మంది మహిళలకు మాత్రమే చీరల పంపిణీ చేస్తున్నామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. డ్వాక్రా గ్రూపులలో ఉన్నవారు మాత్రమే మహిళలేనా... మిగతావారు మహిళలు కాదా అని ప్రశ్నించారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు డ్వాక్రా మహిళలు మాత్రమేఓట్లు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం గెలవలేదని రాష్ట్రంలో ఉన్న అందరూ మహిళలు ఓట్లు వేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారన్న విషయాన్ని కాంగ్రెస్ పెద్దలు గుర్తించాలన్నారు . డ్వాక్రా గ్రూపులలో లేని మహిళలు రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్నారని వారికి దసరా బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేయకపోవడం మహిళలను అవమానించడమేనని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళలకు దసరా, బతుకమ్మ పండుగలకు చీరలు పంపిణీ చేసిందన్నారు. ఈ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు చీరలు పంపిణీ చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక మహిళలు పూట గడవక ఒక పూట మాత్రమే తిని బతుకుతున్న కుటుంబాలు రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్నాయన్నారు. అలాంటివారు డ్వాక్రా గ్రూపులలో చేరలేక ప్రతి నెల డబ్బులు కట్టుకోలేక దీనస్థితిలో ఉన్నవారు డ్వాక్రా గ్రూపులలో సభ్యులుగా లేరన్నారు. డ్వాక్రా గ్రూపుల లో ఉన్నవారికి చీరల పంపిణీ చేస్తామని చెప్పడంలో అర్థం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలను ఓటు అడిగి నైతిక అర్హత కాంగ్రెస్ పార్టీకి ఉండదన్నారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మహిళ కూలీల జిల్లా కన్వీనర్ జంపాల స్వరాజ్యం పాల్గొన్నారు.

# ట్రంప్ తీరుపై పెదవి విప్పని మోడీ...

**అమెరికాకు సాగిలపడే విధంగా పాలన కొనసాగిస్తున్న మోడీ...**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి...**




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** అమెరికా అధ్యక్షుడు ట్రంపు భారతదేశంపై విధిస్తున్న సుంకాలు మరియు హెచ్ వన్ బి వీసాల రుసుం విషయంలో దేశ ప్రధాని మోడీ పెదవి విప్పకపోవడం సరైనది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ అగ్రరాజ్యం అమెరికా తమ దేశంలోకి విదేశాల నుండి వచ్చే నిపుణులకు జారీ చేసే హెచ్ వన్ బి వీసా విషయంలో లక్ష డాలర్ల రుసుం కడితేనే వీసా జారీ చేస్తామని నిబంధన పెట్టడం సరికాదన్నారు. దీని మూలంగా సాఫ్ట్వేర్ రంగం కుదేలయ్యే పరిస్థితి ఉంటుందని అన్నారు. గతంలో భారత్ పాకిస్తాన్ల మధ్య జరిగిన ఆపరేషన్ సింధూర విషయంలో కూడా నేనే మధ్యవర్తిగా ఉండి భారత్ పాకిస్తాన్ యుద్ధం ఆపివేశానని పలుమార్లు ట్రంపు ప్రకటన చేసిన మోడీ దానిపై మాట్లాడకపోవడం వెనుక మర్మమేమిటో తేటతెల్లమ్ చేయాలన్నారు. భారత్ రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తుందనే పేరుతో దేశంపై 50 శాతం సుంకాలు ఎప్పుడూ లేనంత పెంచిన ఆ విషయంలో కూడా మోడీ స్పందించలేదని అన్నారు. అమెరికా విధానాలను ప్రతిఘటించకుండా ఆ దేశానికి సాగిలపడే విధంగా మోడీ పాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. దేశ ప్రయోజనాలను పరిరక్షించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని పేర్కొన్నారు. భారతదేశాన్ని లొంగదీసుకోవడం కోసమే అమెరికా హెచ్ వన్ బి వీసా విషయంలో ఇలాంటి కఠిన నిబంధనలు తెచ్చిందని తెలిపారు. ట్రంపు వ్యవహరిస్తున్న తీరుపై మోడీ స్పందన సరిగా లేదని ఇది భారతదేశానికి అవమానకరమని పేర్కొన్నారు. దేశంలో ఉన్న పౌరుల హక్కులు ప్రయోజనాలు కాపాడటం కోసం మోడీ సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా యొక్క ఆధిపత్యం రోజురోజుకు బలహీనపడుతూ ఉండటంతో తట్టుకోలేకనే ఇతర దేశాల మీద ఆంక్షలు పెడుతున్నారని విమర్శించారు. ట్రంపు విధించే ఆంక్షలు మూలంగా భారతదేశానికి నష్టం కలిగించే విధంగా ఉందని ట్రంపు విధానాలకు నిరసనగా విదేశాంగ శాఖ, భారత ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకొని దేశ ప్రయోజనాలు పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి వాహనమిత్ర పథకం లబ్ధి అందాలి



**దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి – జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**అక్షరవిజేత,.ఏలూరు:**వాహనమిత్ర పథకం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఎంపిడిఓ లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి సోమవారం వాహనమిత్ర పథకం కింద అందిన దరఖాస్తులపై జిల్లా పరిషత్ సీఈఓ, ఎంపిడిఓ లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వాహనమిత్ర పథకం కింద అందిన దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం వెంటనే పూర్తిచేయాలన్నారు. జిల్లాలో వాహనమిత్ర పథకానికి 11770 దరఖాస్తులు అందాయని, వాటిలో 7581 దరఖాస్తులు ఈ-కెవైసి పూర్తి అయ్యాయని, మిగిలిన దరఖాస్తుదారుల ఈ-కెవైసి పనులు వెంటనే పూర్తిచేసి, అర్హులైన దరఖాస్తుదారుల పరిశీలన వెంటనే పూర్తి చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం వాహనమిత్ర పథకం కింద అర్హులైన వాహన యజమానులకు ఆర్ధిక సహాయ అందిస్తున్న దృష్ట్యా, గ్రామ నయాలుదరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి, పెండింగ్ లో ఈ-కెవైసి ప్రక్రియ, దరఖాస్తుల పరిశీలనలను వెంటనే పూర్తి చేయాలనీ కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలన, అర్హుల ఎంపికలో ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, జిల్లాలోని ఎంపిడిఓ లు పాల్గొన్నారు...

# రైతులకు సరిపడా యూరియా బస్తాలు అందించాలి

**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి**




**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో యూరియా బస్తాల కోసం రైతులు తెల్లవారుజామున ఒకటి, రెండు, గంటల నుండి యూరియా బస్తాల కోసం పడికాపులు కాయడం జరిగింది. సొసైటీ సిబ్బంది కానీ, పోలీసు యంత్రాంగం కానీ అక్కడ లేకపోవడం వల్ల ఒక్కసారిగా రైతులు లోపలికి వెళ్లి తొక్కిసలాటకు గురి కావడం జరిగింది. గత వారం రోజుల నుండి సొసైటీకి యూరియా బస్తాలు రాక ఈ దుస్థితి దాపురించింది. గతంలో కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి ఈ మండలానికి వచ్చి పోవడం జరిగింది. గణపురం మండలానికి వస్తే రైతులకు జరిగిన ప్రయోజనం ఏమిటో ఈరోజు జరిగిన పరిస్థితి అర్థం అవుతుంది. పలుమార్లు అధికారులు వచ్చి పోతే ప్రజలకు ఒరిగేది ఏమీ ఉండదు అది ప్రచార ఆర్భాటం తప్ప క్రియా రూపం లోకి వచ్చినప్పుడు మాత్రమే ప్రజలకు న్యాయం జరుగుతుంది.నియోజకవర్గం ఎమ్మెల్యే గణపురం మండలం ఇది వెలిగిపోతుంది, అభివృద్ధి పరుగులు పెడుతుంది, అభివృద్ధినిచూసిఓర్వ లేక పోతున్నామని మాట్లాడుతున్నారు. అభివృద్ధి అంటే యూరియా దొరకక పంటలు నాశనం అవ్వడమేనా, ఆయకట్టు రోడ్లు నిర్మాణం చేయకపోవడం మే నా , ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడాలి నెల రోజుల నుండి రైతు కంటికి నిద్ర లేదు. మీకు రైతుల పైన నిజమైన గౌరవం ఉంటే ఇప్పటికైనా ఏ గ్రామానికి ఆ గ్రామానికి రైతుల పేర్లను సేకరించి మొత్తం ఎన్ని యూరియా బస్తా లు అవసరం ఉన్నాయో తెప్పించి రైతులకు అందజేయాలి. లేని పక్షంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రెండు రోజుల్లో మండలంలోని రైతులందరి తో కలిసి ధర్నా కార్యక్రమాన్ని చేపడతాం వచ్చే స్థానిక ఎలక్షన్లో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండెరవి హెచ్చరించారు.

# ఆస్తి కోసం అన్నను చంపిన తమ్ముడు



**అక్షర విజేత. వెంకటాపురం నూగురు :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం చిరుత పల్లి గ్రామంలో అన్నదమ్ముల ఘర్షణలో హత్యకు గురైన అన్న. గ్రామస్తుల సమాచారం మేరకు వెంకటాపురం మండలం చిరుతపల్లి గ్రామానికి చెందిన గొంది మాధవరావు. గొంది సాంబశివరావు ఇద్దరి మధ్య గత కొంతకాలంగా భూమి విషయంలో ఘర్షణ జరుగుతూ ఉంది. తన అన్న తనకు వచ్చిన వాటాన్ని అమ్మడానికి అడ్డుపడుతున్నాడని సోమవారం మధ్యాహ్నం సమయంలో మాధవరావు. సాంబశివరావు మధ్య తీవ్ర ఘర్షణ కు దారి తీయాగ ఈ ఘర్షణలో సాంబశివరావు ఆవేశానికి లోనై ఇంట్లో ఉన్న గడ్డపార తీసుకొని మాధవరావు తలపై బలంగా దాడి చేయడంతో దీంతో మాధవరావు అక్కడికక్కడే కుప్పకూలి వెంటనే మృతి చెందాడు. ఈ సంఘటనను చూసిన గ్రామస్తులు భయాందోళనలకు గురై వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించారు. మృతుడి మాధవరావు చెల్లెలు కోరం నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పని చేస్తున్న వివిధ విభాగాలకు చెందిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఐదు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలి..

**నెమ్మాది వెంకటేశ్వర్లు**

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి**




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిది ,:** ప్రభుత్వజిల్లా వైద్యశాల లో వివిధ విభాగాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఐదు నెలల నుండి వేతనాలు రాక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురై అవుతున్నారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు.. గురువారం నాడు ప్రభుత్వ జిల్లా వైద్య శాల వద్ద మూడు రోజులు గా దీక్షలు చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల దీక్షను సందర్శించి సంఘీభావం తెలియజేస్తూ మాట్లాడినారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ ఒకటి కాదు రెండు కాదు ఐదు నెలల పాటు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు లేక పోతే ఎలా కుటుంబాలు గడుస్తాయని నెమ్మాది ప్రశ్నించారు.. ఇప్పటికే సీఐటీయూ మరియు మెడికల్ అండ్ హెల్త్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ కమీషనర్ కు జిల్లా కలెక్టర్ తేజస్ నంద పవార్ కు వేతనాలు వెంటనే అందించాలని వినతి పత్రం ఇచ్చిన కానీ నేటికి పరిష్కారం లేదన్నారు.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పేద వర్గాలకు చెందిన వారేనని వేతనాలు నెల నెల అందక పోవడం తో పిల్లల ఫీజులు, ఇంటి అద్దెలు, ఆరోగ్య సమస్యలు, కుటుంబానికి కావాల్సిన నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయలేని పరిస్థితి ల్లో ఉన్నారని నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు..అర్హతలు ఉన్న ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ వెంటనే కాంట్రాక్ట్ ఇవ్వాలని నెమ్మాది డిమాండ్ చేశారు.. లేకుంటే విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు దిగవలసిన పరిస్థితి రాకుండా చూడాలని ఆయన అన్నారు.. ఈ సందర్భంగా యూనియన్ అద్యక్షుడు చికూరి అశోక్, రమాకాంత్, రమణ, జానకి రాములు, మధు, శ్యామ్, మోహినీ, స్వాతి, భవానీ, నారాయణ తదితరులు పాల్గొన్నారు

# వరి పంటను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి రాజలింగం







**అక్షరవిజేత,గాంధారి :** గాంధారి మండల కేంద్రంలోని శివారు ప్రాంతాల్లో ఉన్న వరి పంటనుమండల వ్యవసాయ అధికారి రాజలింగం వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో కలిసి గాంధారి శివారు లోని వరి పంటలను వ్యవసాయ విస్తరణ అధికారి మరియు రైతుల తో కలిసి పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజలింగం మాట్లాడుతూ ప్రస్తుతంవరిలో మోగిపురుగును, మెడవిరుపు మరియు వరి లో ఎండు తెగులు ను గమనించడం జరిగింది. మోగిపురుగు నివారణకు కార్టప్ హైడ్రో క్లోరైడ్ 50 ఈసి 400గ్రాములు లేదా క్లోరంటనిలిప్రోల్ 60 ఏం ఎల్ ఎకరానికి 200 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేస్కోవాలని, మెడవిరుపు నివారణకు అజాక్సిస్ట్రోబిన్ంటేబుకొనజోల్ 300 ఏం ఎల్ ఎకరానికి లేదా పైరక్సి స్ట్రోబిన్ం ట్రై సైక్లోజల్ 250 ఏం ఎల్/200 లీటర్ నీటిలో కలుపుకొని పిచికారీచెయ్యాలిఅని తెలియజేయడం జరిగింది మరియు వరి ఎండు తెగులు కు ప్లాంట మైసిన్ 80ఏం ఎల్ంకాపార్ ఆక్సీ క్లోరైడ్ 600గ్రాములు లేదా అగ్రి మైసిన్ 80ఏం ఎల్ంకాపార్ ఆక్సీ క్లోరైడ్ 600 ఏం ఎల్ ను ఎకరానికి 200 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని తెలియజేయడం జరిగింది. రైతులు నత్రజని సంబంధిత ఎరువులను తగ్ ఆరగించి వాడాలని ప్రత్యేకంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు నాగళూర్ గంగాధర్,బస్సి వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన నాయకులు ముందస్తు అరెస్ట్



**అక్షరవిజేత,గాంధారి :** గాంధారి మండలంలోని పెద్ద గుజ్జుల్ తండా క చెందిన గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రేమ్ నాయక్ ను సోమవారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు శనివారం గిరిజన విద్యార్థి సంఘం, లంబాడి హక్కుల పోరాట సమితి సంఘాల ఆధ్వర్యంలో చలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు నిరసన ధర్నా కు బయలు దేరుతున్న నాయకుల ను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు అనంతరం గాంధారి పోలీస్ స్టేషన్ కి తరలించారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక్కరికి ఒక రోజు జైలు శిక్ష

ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు తనిఖీలు

పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురిలో ఒక్కరికి ఒకరోజు జైలు శిక్ష, జరిమానా మరియు మరో ఐదుగురికి జరిమానా సూర్యాపేట కోర్టు విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తెలిపారు. సూర్యాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఆరుగురు పట్టుబడినట్లు తెలిపారు. వారిని కోర్టులో హాజరుపర్చగా ఒక్కరికి (01) ఒక రోజు జైలు శిక్ష మరియు .2000 జరిమానా, మరో ఐదుగురికి కలిపి రూ.5,000 జరిమానా విధిస్తూ సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి పి.వి రమణ తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు పోలీసులు చేసే వాహన తనిఖీలు ప్రజల ప్రాణరక్షణ కోసమే అని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# బషీరాబాద్ మార్కెట్ కమిట ఫర్నిచర్ కు రెండు లక్షల నిధులు మంజూరు

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో ఏఎంసీ, చైర్మన్ మాధవరెడ్డి



**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మార్కెట్ కమిటీ ఫర్నిచర్ కు ఎమ్మెల్యే సహకారంతో రెండు లక్షల నిధులు మంజూరు అయ్యాయని బషీరాబాద్ ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం బషీరాబాద్ మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్ రైతులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు సహకరిస్తూ రైతుల ద్వారా సీజన్లో పత్తి కొనుగోలు కూడా ఏఎంసీ కమిటీ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీకి సంబంధించిన ఫర్నిచర్ రెండు లక్షల నిధులు మంజూరయ్యాయి వెంటనే ఫర్నిచర్ ను కొనుగోలు చేస్తామని అన్నారు. బషీరాబాద్ మార్కెట్ కి సంబంధించిన అభివృద్ధి విషయంపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ద్వారా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, ఏఎంసి సెక్రెటరీ ఎం సిద్ధమ్మ, డైరెక్టర్ మహేందర్ రెడ్డి, కే నరేష్, మునీర్, పాండురంగం, అనూప్, సత్యం, హనుమంతు, వనమాల, పెంటప్ప, నరేష్ రాథోడ్, మార్కెట్ కమిటీ సిబ్బంది రాములు, శివ, బుచ్చిరెడ్డి, వివిధ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు జన్మదిన వేడుకలు......

జై వాసవి జై జై వాసవి





**అక్షర విజేత :** 22 వ తారీఖున ఏకైక ఆర్యవైశ్య కార్పొరేటర్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతూ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ మన 36 డివిజన్ కార్పొరేటర్ ఖమ్మం వాసవి క్లబ్ అధ్యక్షుడు పసుమర్తి రామ్మోహన్ రావు జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం వారి నివాసం రోడ్డులో వారి ఇంటిముందు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎన్నిల టి విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ మరియు వీన్ డైమండర్ కేపీఛాక్ కడవెండి శ్రీనివాస్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ వీసీ మరియు ఐ పసుమర్తి నాగలక్ష్మి కార్యక్రమంలో పాల్గొన్నారు వారు మాట్లాడుతూ పేద ప్రజలకి పుట్టినరోజునాడు అన్నదానం చేయడం మరియు అన్ని దానాల్లో కన్నా అన్నదానం చాలా గొప్పది అని కొనియాడారు కార్యక్రమంలో వాసవి క్లబ్ ఖమ్మం సెక్రటరీ వెచ్చా కృష్ణమోహన్ ట్రెజరర్ పసుమర్తి శ్రీనివాసరావు గాంధీ చౌక్ వాసవి క్లబ్ అధ్యక్షులు గన్నారం వాసవి వెచ్చ వీణ ధనారపు లక్ష్మీ భవాని శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ శిఖరం పై పిడుగుపాటు...

## పాక్షికంగా దెబ్బతిన్న గోపురభాగం





**అక్షరవిజేత మామడ:** సోమవారం మధ్యాహ్నం రోజున మండలం లోని కొరిటికల్ గ్రామం లో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ శిఖరం పై పిడుగు పడటంతో అది పూర్తిగా ధ్వంసమైంది. గోపురం కూడా స్వల్పంగా దెబ్బతిన్నది. ఆ సమయంలో ఆలయం లో భక్తులు ఎవరూ లేకపోవడం తో పెను ప్రమాదం తప్పినట్లైంది.శరన్నవరాత్రుల్లో మొదటి రోజు వర్షంవాన ఆకస్మికంగా జరిగిన ప్రమాద ఘటన తో భక్తులు, గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అవనీ జూనియర్ కాలేజీలో బతుకమ్మ పండుగ వేడుకలు...







**అక్షర విజేత, కమలాపూర్ :** హనుమకొండ,హసన్ పర్తి మండలం, స్థానిక భీమారంలోని అవని జూనియర్ కాలేజ్ లో బతుకమ్మ పండుగ సంబరాలను అట్టహాసంగా ప్రారంభించిన అవనీ జూనియర్ కాలేజ్ చైర్మన్ జక్కుల శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ వేములవాడ ప్రాంతం నుంచి ఉద్భవించిందని పలు పురాణాలు చెబుతున్నారు. తంజావూరులోని రాజరాజేశ్వర ఆలయంలోని మహా శివలింగం వేములవాడకు చెందినదిగా చెబుతారు..చోళరాజైన రాజరాజు పాలన కాలంలో వేములవాడ నుంచి బృహత్ శివలింగాన్ని తంజావూరు తరలించి బృహదీశ్వరాలయంలో ప్రతిష్టించాడం జరిగినది... బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగాన్ని వేరుచేసినందుకు గాను..అమ్మవారిని ఊరడించేందుకు, తమ దుఃఖాన్ని చోళులకు తెలియజేసేందుకు మేరు పర్వతంలా పూలను పేర్చి బతుకమ్మను నిర్మించాండం మొదలుపెట్టారు. అప్పటి నుంచి ఏటా బతుకమ్మను పండుగను ప్రతిఠగా జరుపుకుంటారు... అంటూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక..ఇది ప్రకృతితో మానవుల అనుబంధాన్ని సూచిస్తుంది...బతుకమ్మ అంటే 'జీవితం' మరియు 'అమ్మ' అని అర్థం, ఇది స్త్రీ జీవితాన్ని, జీవాన్ని గౌరవిస్తుంది... ఆదిప్యలందరూ ఆత్యవారింటి నుంచి పుట్టింటికి చేరి ఈ పండుగను సంతోషంగా జరుపుకుంటారు..తెలియజేస్తూ...అవని జూనియర్ కాలేజ్ కరెస్పాండెంట్ %d% సెక్రటరీ బొంపెల్లి రాము మాట్లాడుతూ బతుకమ్మ పండుగ భాద్రపద అమావాస్య (మహాలయ అమావాస్య) రోజున ప్రారంభమవుతుంది, ఎందుకంటే ఈ రోజున పూర్వీకులను స్మరించుకునే సాంప్రదాయం ఉంది మరియు గ్రామీణ మహిళల త్యాగాలను స్మరించుకుంటూ ఈ పండుగ మొదలవుతుంది... అంతేకాకుండా,శరన్నవరాత్రులలో భాగంగా భూమి, నీరు మరియు మానవుల మధ్య ఉన్న సంబంధాన్ని జరుపుకోవడానికి బతుకమ్మను అమావాస్య రోజున ప్రారంభించి, దుర్గాష్టమితో ముగిస్తారు. అమావాస్య రోజునే బతుకమ్మ పండగ ప్రారంభిస్తారు పూర్వీకుల స్మరణ మహాలయ అమావాస్య అనేది పూర్వీకులకు నివాళులు అర్పించే రోజు. ఈ రోజున బతుకమ్మను ప్రారంభించడం ద్వారా, పూర్వీకుల స్మరణతో పాటు గ్రామీణ ఆడపడుచుల త్యాగాలను స్మరించుకుంటారు.ప్రకృతితో అనుబంధం బతుకమ్మ పండుగ భూమి, నీరు మరియు మానవుల మధ్య ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది... అమావాస్యతో ప్రారంభించి, తొమ్మిది రోజుల పాటు ప్రకృతిలో లభించే పువ్వులతో బతుకమ్మను అలంకరించి, ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతారు... బతుకమ్మ పండుగ శరన్నవరాత్రులలో ఒక భాగం అమావాస్యతో మొదలై దుర్గాష్టమితో ముగుస్తుంది. ఈ సమయంలో స్త్రీలు గౌరీ దేవిని బతుకమ్మగా పూజిస్తారు... ఎంగిలి పూల బతుకమ్మ: అమావాస్య నాడు బతుకమ్మ పండుగ మొదటి రోజు వేడుకలను ఎంగిలి పూల బతుకమ్మ అంటారు... ఈ రోజున, పెద్దలకు నివేదన చేసి, భోజనం చేసి, ఆ తర్వాత బతుకమ్మను పేర్చడానికి పువ్వులను సిద్ధం చేస్తారు.భోజనం చేయడాన్ని 'ఎంగిలి పడటం' అంటారు, అందుకే దీనికి ఎంగిలి పూల బతుకమ్మ అని పేరు వచ్చింది.. అని తెలియజేశారు.. అవనీ జూనియర్ కాలేజ్ డైరెక్టర్స్ ఎర్రం రమేష్, అంబరగొండ సంతోష్, జక్కుల యాకాంత్, మరుపాల రాజ్ కుమార్, తోట రఘు, గుండెబోయిన రాజ్ కుమార్, జంకణూమ్ దయాకర్, మరియు లెక్చరర్స్ చిరంజీవి, దేవేందర్, విష్ణువర్ధన్, గణేష్, లోకానంద చారి, రమేష్, సంతోష్ రావు, నవీన్, సుభాష్, రాజేంద్రప్రసాద్, ప్రశాంత్, రాజ్ కుమార్, శారద, రాధిక, అరుణ, సంధ్య, శిరీష, సంపత్, స్కై స్కూల్ మిత్రుడు పిఈటి శ్రీధర్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# స్కేటింగ్ పోటీలో స్టేట్ లెవల్ కు సెలక్ట్ అయిన ఎస్ఎఫ్ఎస్ స్కూల్ స్టూడెంట్





**అక్షర విజేత ఖమ్మం:-** ఇటీవల ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన అండర్ సిక్స్ పోటీలో బల్లేపల్లి ఎస్ఎఫ్ఎస్ స్కూల్ లో ఎల్.కె.జి చదివే స్టూడెంట్ మాస్టర్ కె.సుశ్రీత్ రెడ్డి అత్యంత ప్రతిభ కనబరిచి 500,1000 మీటర్ల విభాగాల్లో సిల్వర్ మరియు బ్రాంచ్ పథకాలను సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ రాజీ రెడ్డి తెలిపారు.ఈసందర్భంగా సోమవారం స్కూల్ లో స్టూడెంట్ మాస్టర్ కె.సుశ్రీత్ రెడ్డిని కరస్పాండెంట్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ తల్లిదండ్రులు వినోద్ రెడ్డి,లక్ష్మి,స్కూల్ ఇంచార్జ్ రోశయ్య ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఉప్పల్లో ఘనంగా ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు

ప్రత్యేక పూజ లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు..





**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ మున్సిపల్ పరిధిలోని దేవి నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ మహంకాళి దేవాలయం,పోచమ్మ దేవాలయం లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో ఉప్పల్ మహంకాళి దేవాలయం చైర్మన్ తెల్లా మోహన్ రెడ్డి ,ఈగఅంజనేయులు ,భాస్కర్ ,గుమ్మడవెల్లి కృష్ణ, మంద మురళి కృష్ణారెడ్డి, అన్నపు రెడ్డి కృష్ణారెడ్డి, కన్నవెన నరేష్, పాగా శేఖర్ ,కర్ర మురిరాజ్,గొరిగ బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా నాయక్ నగర్ బంజారా కాలనీలో ఘనంగా మొదలైన నవరాత్రి ఉత్సవాలు

విఠల్ నాయక్ ఆధ్వర్యంలో..





**అక్షర విజేత కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని కాప్రా నాయక్ నగర్ బంజారా కాలనీలో శ్రీ దేవి శరన్నవరాత్రుల మొదటి రోజు పూజలో పాల్గొన్న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ దంపతులుసీనియర్ కాంగ్రెస్ నాయకులు-మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ఈరోజు కాప్రాలోని నాయక్ నగర్ బంజారా కాలనీలో భవాని మాత మండపంలో సతీసమేతంగా మొదటి రోజు పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ-నాయక్ నగర్ బంజారా కాలనీలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. భవాని మాత భక్తులైన తాను మరియు వారి కుటుంబ సభ్యులు భవానీ మాత విగ్రహం ఏర్పాటు చేసి బస్తీవాసులతో కలిసి నిష్ఠగా పూజలు నిర్వహిస్తున్నారు. శ్రీ దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు అమ్మవారిని శ్రీ బాలాత్రిపుర సుందరిదేవిఅవతారంలో అలంకరించి మొదటి పూజలో పాల్గొన్నామన్నారు. నవరాత్రి ఉత్సవాలలో రోజు ఒక రూపంలో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహిస్తామని, భక్తులు భవానీ మాత మాలలు ధరించి అమ్మవారి సేవలో పాల్గొంటారని తెలిపారు.కాప్రా పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించామన్నారు.ఈ కార్యక్రమంలో నాయక్ నగర్ బంజారా కాలనీ వాసులు, భవానీ మాత మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

# చెట్టు కొమ్మ విరిగిపడి తీవ్ర గాయాల పాలైన సుశాంత్ ను పరామర్శించిన

తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**అక్షర విజేత తాండూర్ :** తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో కబడ్డీ క్రీడా పోటీలకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యార్థి సుశాంత్ పై చెట్టు కొమ్మ విరిగిపడి తీవ్ర గాయాల పాలైన సుశాంత్ ను పరామర్శించిన తెలంగాణ శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి,వాల్మీకి నగర్ కు చెందిన కొత్తపల్లి నర్సిములు కుమారుడు హైదరాబాద్ లోని నగరంలోని అబిడ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుశాంత్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని మహేందర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. వైద్యులకు మెరుగైన చికిత్సలు చేయాలని సూచించారు. సుశాంత్ తండ్రి నర్సిములుకు మనో ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు కావాలి రాజేందర్,శివకుమార్ నాయకులు గద్దర రవిందర్ తదితరులు ఉన్నారు.

# జరగాల్సిన అభివృద్ధి పనులపై ఇండోర్ స్టేడియం గురించి గ్రీవెన్స్ కి వినతి



**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** ఈరోజు మున్సిపల్ కమిషనర్ గ్రీవెన్స్ సెల్ లో కలిసి మన ఓ సిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల పైన పలు సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడమైనది .అందులో ప్రధానంగా గతంలో ఓ సిటీలో ఉన్నటువంటి స్టేడియం మన కాలనీకి సంబంధించి విధంగా ఉండేది. దానిని ప్రస్తుతము డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ వారికి అప్పజెప్పారు అదే కాకుండా బయటి కాలనీ వ్యక్తులందరూ వాడుకుంటున్నారు ఇది మా కాలనీవాసులకే సంబంధించినది మీరు వెంచర్ చేసినప్పుడు తీసినటువంటి 10% ల్యాండ్ లో భాగంగా ఇచ్చారు కాబట్టి ఇప్పుడు వెంటనే దానిపై సమగ్ర చర్యలు తీసుకుని అట్టి స్టేడియంని ఓ సిటీ కాలనీవాసులకే చెందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశాము .మరియు అసంపూర్తిగా ఉన్నటువంటి ఆర్చిని వెంటనే నిర్మించాలని. డ్రైన్ లో గతంలో మీరు చెప్పిన విధంగా సెక్యూరిటీని నియమించాలని అదేవిధంగా ఇప్పుడు ప్రారంభించే స్విమ్మింగ్ పూల్ నిర్మాణాన్ని త్వరిత గతిన చేపట్టాలని అలాగే రోడ్ నెంబర్ 7 దగ్గర ఉన్నటువంటి పార్కు లెండర్లు పిలిచారు కానీ కాంపౌండ్ వాల్ నిర్మాణం మొదలు కాలేదని వెంటనే మొదలు పెట్టాలని తెలియజేయడం జరిగింది. ఓసిటీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సొల్లేటి శ్రీధర్ రెడ్డి దొంతుల సంతోష్ శోభన్ రిషి రవికుమార్ మెట్టిరెడ్డి అశోక్ ఘటిక శ్రీనివాస్ గజపతి శ్రీనివాస్ ప్రభాకర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో దుర్గామాత ప్రతిష్టాపన



**అక్షరవిజేత, రాయికల్:** రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామంలో నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యం లో దుర్గ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారి ఎదుర్కోలు కార్యక్రమంలో ఒగ్గు కళాకారుల విన్యాసాలతో, గ్రామ మహిళలు మంగళహారతులతో 'దుర్గామాత నామ సంకీర్తన' చేస్తూ ఊ భ స్వాగతం పలుకుతూ, అమ్మవారిని మంగళ వాయిద్యాలు, మేళ తాళాలతో ఊరేగింపుగా ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గ్రామ పురోహితులు చెరుకు మధుకర్ ఆధ్వర్యంలో దేవినవరాత్రులలో సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక మండపంలో దుర్గామాత ప్రతిష్ఠ మహోత్సవ పూజాది కార్యక్రమాలు జరిపించారు. నవదుర్గసేవాసమితి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ అభివృద్ధికి వ్యతిరేకం కాదు.. అక్రమాలకే

తెలంగాణ సంపద ఆంధ్రకి తరలిపోతుంది

అభివృద్ధి ముసుగులో అక్రమాలు చేస్తే సహించేది లేదు

జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు, మధిర నియోజకవర్గ కార్యదర్శి మడిపల్లి గోపాల రావు,జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య డిమాండ్





**అక్షర విజేత ఎర్రుపాలెం :** ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమాఫియా పై అధికారులు ముమ్మర తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఆదివారం ప్రముఖ దేవస్థానం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి పాదయాత్ర చేపట్టి ఎర్రుపాలెం తాసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర కొనసాగించారు. అనంతరం పాదయాత్ర గురించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాక రావు ఆధ్వర్యంలో నిరసన తెలిపి గత కొన్ని రోజులుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు,అభ్యర్థనలు,వినతి పత్రాలు అందించిన ఫలితం లేకపోవడంతో పాదయాత్ర చేపట్టవలసినదని తెలిపారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రకృతి సంపదను దోస్తే సహించేది లేదని దాని అడ్డుకొని ఆందోళన చేస్తాం,పోరాటాలు చేసి హక్కులు సాధించే దిశగ పయనిస్తామన్నారు.ప్రభుత్వం అలసత్వం వీడి అవినీతిపరులను కట్టడి చేయాలని ఆదేశించారు. తెలంగాణ సంపదను ఆంధ్ర రాష్ట్రానికి తరలిస్తుంటే ప్రభుత్వం ఆదాయాన్ని గండి కొడుతుంటే అధికార పార్టీ నాయకులు అడ్డుకోవాల్సింది పోయి సిపిఎం పార్టీ చేసే పోరాటాలను విమర్శించటం విడ్డూరంగా ఉందన్నారు. అభివృద్ధికి సిపిఎం పార్టీ వ్యతిరేకం కాదని అభివృద్ధి కోసం పోరాటాలు చేసేది ఎర్రజెండా మాత్రమే అని స్పష్టం చేశారు.స్వామి వారి సన్నిధానం నుండి అక్రమ మైనింగ్ వ్యతిరేకంగా మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని, అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ ప్రజా చైతన్య యాత్ర పాదయాత్రను సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి పెసరమెల్లి విమలమ్మ జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఏడు కిలోమీటర్లు సాగిన ఈ పాదయాత్రలో ప్రజలు స్వాగతాలు పలికి సంఘీభావంతెలిపారు. కొండలను గుట్టలను తోడేల్లాగా తోడేస్తుంటే గ్రావెల దందాలకు అధికారులు సహకరిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారని జిల్లా కలెక్టర్ ఈ అక్రమ మైనింగ్ క్వారీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తనిఖీలు చేయాలని,మండల అధికారులపై నమ్మకం లేదని అక్రమాలకు పాల్పడిన మట్టి మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలనిపేర్కొన్నారు.సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా తప్పక పోరాటాలు చేస్తుందని తెలిపారు.మైనింగ్, పోలీస్, ఫారెస్ట్,రెవెన్యూ తదితర శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. రాహుల్ గాంధీ పర్యావరణ సంపదను కాపాడాలని కేంద్రంపై పోరాటాలు చేస్తుంటే ఇక్కడ నాయకులకు ఆయన చేసే మంచి కార్యక్రమాలు మీకు కనిపించడం లేదని ప్రశ్నించారు. వీరయ్య మాట్లాడుతూ ఫారెస్ట్ భూములను ప్రభుత్వ సీలింగ్ భూములను కనపడిన గుట్టలన్నిటిని పిండుతున్న మట్టి మాఫియాకు అడ్డుకట్టవేయాలని, ప్రతి రోజు వందలాది వాహనాలు ద్వారా అక్రమరవాణా చేస్తున్న మండల అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ధ్వజమెత్తారు. పల్లె ప్రకృతి వనాన్ని ధ్వంసం చేసిన దానిని చుట్టూ ఉన్న ఫెన్సింగ్ తొలగించి 190 సర్వే నంబర్లు ఏర్పాటు చేశారని వాటిని తొలగించాలని కోరారు. అనంతరం తాసిల్దార్ మన్నే ఉషా శారదకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, ప్రైవేట్ టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుమ్మ ముత్తారం, సత్తెనపల్లి నరేష్, గొల్లపూడి కోటేశ్వరావు, నల్లమోతు హనుమంతరావు, సగ్గుర్తి సంజీవరావు, గామాస్ జోగయ్య, వెంకటేశ్వర్లు, రాంశెట్టి సురేష్,షేక్ నాగులమేరా, మేడగాని తిరుపతిరావు, షేక్ లాల, నాగలవంచ వెంకటరామయ్య, బసవయ్య ,బీతి శ్రీనివాసరావు, చిత్తూర్ కిషోర్, కూడిల్లి నాగేశ్వరావు, గవరాజు రాములు, అజ్మీర్ చంద్ర , రామిశెట్టి కోటేశ్వరావు, లగడపాటి అప్పారావు, చెరుకుపల్లి కుమారి, తదితరులు పాల్గొన్నారు

# గ్రామంలో చీకటి చేదించి వీధి లైట్లను వేయించిన ప్రభంజన్ గౌడ్, మోహన్ రెడ్డి





**అక్షర విజేత,చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేసే నాయకులు ప్రభంజన్ గౌడు, మోహన్ రెడ్డి. విరి సేవలు, ఇలాంటి నాయకులు గ్రామానికి ఎంతో అవసరం. విరు నిరంతరం ప్రజల్లో ఉండే నాయకులు. గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు వింటూ వారి అవసరాలు తీర్చే వివిధ కాలనీలలో పర్యటించి రాత్రి వేళలో స్తంభాలకు వెలగని లైట్లను గుర్తించి, వీధుల్లో లైట్స్ లేకపోతే ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతాయని గమనించి రాత్రి సమయంలో బయటికి రావడానికి ఇబ్బందిగా ఉందని ప్రజలు తెలియజేయడంతో, వారి సొంత ఖర్చులతో ఇప్పటివరకు 30 లైట్స్ వేయించడం జరిగింది. ఇంకా తక్కువ అయినటువంటి పరికరాలకు తెప్పించి పెట్టించడం జరుగుతదని చెప్పడం జరిగింది. గ్రామంలో ప్రధాన సమస్య మురికి కాలువ సమస్య ఎక్కువగా ఉన్నది. కాలువలు పూడిపోవడంతో నీళ్లు బయటకు వెళ్లే దారి లేక గ్రామంలో ఉన్న ప్రజలకు దుర్వాసనతో ఇబ్బంది కలుగుతున్నది అని గమనించి తక్షణమే జెసిబి సహాయంతో కాలువలలో పుడిక తీయించి ఈ సమస్యను పరిష్కారం చేయడం జరిగినది. ఒక సమస్య తరువాత ఒక సమస్య ఇలా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేస్తున్నందుకు ప్రభంజన్ గౌడ్ మరియు మోహన్ రెడ్డి కి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. అలాగే ఎస్సీ కాలనీ ప్రజలు సూచన మేరకు ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి వాటర్ ట్యాంకి దగ్గర గేటు వాళ్లు గత నాలుగు సంవత్సరాల అవుతున్న ఈ రోజు వరకు అ గేట్ వాళ్ళు పని చేయడం లేదు. ప్రభంజన్ గౌడ్, మోహన్ రెడ్డి ఆ సమస్యను గుర్తించి తక్షణమే నూతన గేట్ వాళ్లు ఏర్పాటు చేసి పరిశు భ్రమైన నీళ్లు అందించే విధంగా తోడ్పడాలని ఎస్సీ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# టింకు గౌడ్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి వేడుకలు









అమ్మవారు తో కొలువు తీరిన సీతారామ లక్ష్మన్ లు

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** అమ్మవారి కృపతోనే అన్ని విధాలుగా ఎదిగినట్లు బీఆర్ఎస్ నేత టింకు గౌడ్ స్పష్టం చేశారు. బోయినపల్లి పోలీసు స్టేషన్ పక్కనే అమ్మవారి నవరాత్ర ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. గడిచి 16 ఏళ్లుగా అమ్మవారి పూజలు చేస్తున్న తనకు అమ్మ అనుగ్రహంతో సుఖ సంతోషాలు పొందినట్లు వివరించారు. ఈ ఏడాది వేడుకల్లో అమ్మవారితో పాటు సీతారామ లక్ష్మణ్ ల విగ్రహాలను సైతం ప్రతిష్టించి పూజలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. భద్రాచలంలో సీతా రామున్ని చూసి భక్తులు తరించినట్లు ఈ నవరాత్రి వేడుకలు ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.తొలి రోజు పూజా కార్యక్రమం లో టింకు గౌడ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతీ రోజు అమ్మవారికి పూజలు,యాగా లు, యజ్ఞాలు చేస్తాని స్పష్టం చేశారు. అమ్మవారికి ఇష్టమైన ఆహార పదార్థాలను వండి అమ్మకి అర్పిస్తామన్నారు. ప్రతిరోజు సుమారు మూడు వేల మండి భక్తుల అమ్మవారిని దర్శించుకుంటారని ఆయన వెల్లడించారు.

# ఆ మండలంలో దొంగలున్నారు జాగ్రత్త..!

వరుస దొంగతనాలతో అడల్ పుట్టిస్తున్న గజదొంగలు..!!

ఒకే మండలంలో మూడు గ్రామాలలో దొంగతనాలు

గోపాల్పేట ఎస్సై నరేష్ కుమార్



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** వనపర్తి జిల్లా లోని ఓ మండలంలో దొంగల ఆగడాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాడంతో అక్కడి గ్రామవాసులు భయం భ్రాంతులకు గురవుతున్నారు వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా లోని గోపాల్పేట్ మండల మండల పరిధిలోని మూడు గ్రామాలలో గజదొంగలు తమ తెలివిని ప్రదర్శించారు. గోపాల్పేట్ ఎస్సై నరేష్ కుమారు వివరాల ప్రకారం పాడిగడ్డ తాండ లోని వత్యవత్(30) సాయంత్రం ఏడు గంటలకు ఇల్లు తాళం వేసి తమ్ముడు ఇంట్లో పడుకున్నది ఉదయం వచ్చి చూసే సరికి ఇంటి తలుపులు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పగలకొట్టి ఇంట్లో బీరువాను కూడా పగలగొట్టి ఇంట్లో గల 20వేల రూపాయలు, 15 తులాల కాల పట్టీలు దొంగతనం చేశారు. ఇట్టి విషయం మీద ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా ఇదే మండలం పరిధిలోని ఏదుట్ల గ్రామానికి చెందిన సంఘన ముని శివ (35) ఆదివారం సాయంత్రం తన వ్యవసాయ పొలం దగ్గర అన్నం తిని ఇంట్లో పడుకొని ఉంటే ఇంటిముందు నిలిపిన తన ఫ్యాషన్ ప్రో %ుూ 22్గ% 0702 బైకు అలాగే తన మొబైల్ ఫోను ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారు అని కంప్లీట్ చేయడంతో కేసు నమోదు చేయడమైనదని పోలీసులు తెలిపారు. అలాగే ఇదే మండలానికి సంబంధించిన బుద్ధారం గ్రామానికి చెందిన లలితమ్మ (45)20-9-2025 సాయంకాలం 6 గంటలకు తన తల్లి గారి గ్రామమైన పెబ్బేరు కెళ్ళి సోమవారం రోజు మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటికి వచ్చి చూసుకోగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి యొక్క తాళం అలాగే బీరువా తలుపులు విరగ్గొట్టి బీరువాలో గల రెండు తులాల నాను, బుట్ట కమ్మలు, పట్టీలు, నాలుగు జతల కాల పట్టిలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారు అని కంప్లైంట్ చేయగా కేసు నమోదు చేయడం అయినదని ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు

# తెలంగాణ మన్ను మనకిచ్చిన దన్ను!



బతుకమ్మ పండుగంటే రోజూ ఆటలూ పాటలూ ఉంటాయి. నలుగురూ ఒక్కచోట కలవడం, ఆనందంగా ముచ్చట్లాడటమూ కనిపిస్తుంది. ఇలా గుంపులుగా నృత్యం, గానం చేయడం అన్నది శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే విషయమనీ నిపుణులు చెబుతున్నారు. మరి తెలంగాణ మన్ను మనకిచ్చిన దన్ను ఏమిటో తెలుసుకుందాం. క్రమబద్ధంగా వంగుతూ, నిలబడుతూ బతుకమ్మ ఆడుతారు. దీనివల్ల నడుముకు కావాల్సిన వ్యాయామం లభిస్తుంది. వెన్నెముక, నడుము సమస్యలు దూరం అవుతాయి. చప్పట్లు కొట్టడం వల్ల అర చేతులలోని నరాల చివరలు ఉత్తేజితం అవుతాయి. ఫలితంగా, చేతులు, కండరాలకు రక్త ప్రసరణ సవ్యంగా సాగుతుంది. రక్తపోటు తగ్గి.. గుండె జబ్బులు రాకుండా ఉంటుంది. ఆడటం వల్ల శరీరంలోని వివిధ కండరాల్లో కదలికలు ఏర్పడతాయి. దాంతో అవి దృఢంగా తయారవుతాయి. అంతేకాదు, ఎముకలు కూడా గట్టి పడతాయి. ఆస్టియోపోరోసిస్‌లాంటి వ్యాధులూ రాకుండా ఉంటాయి. జానపదం, శాస్త్రీయం లేదా వెస్టర్న్ ఇందులో ఏ రకమైన నృత్యం చేయడమైనా సరే మన శరీర సమతుల్యతకు సహకరిస్తుంది. చక్కగా నిలబడేందుకు ఉపయోగపడే బ్యాలెన్సింగ్ వ్యవస్థ మెరుగుపడుతుంది. పాడటం లేదా ఆడటం%ౌ% ఈ రెండింటిలోనూ మనం దమ్మును పట్టి ఉంచాల్సి వస్తుంది. తద్వారా ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. నలుగురితో కలిసి పాడటం, ఆడటం అన్నది మనసును ఉత్తేజితం చేసే ప్రక్రియ. అందుకే ఈ సమయంలో హ్యాపీ హార్మోన్లుగా పిలిచే డోపమైన్, ఎండార్ఫిన్లు విడుదల అవుతాయి. దాని వల్ల ఒత్తిడి, కుంగుబాటులాంటివి దూరమవుతాయి. బృందంతో కలిసి గానం చేయడం, దానికి అనుగుణంగా నృత్యం చేయడం వల్ల మెదడులో వివిధ అంశాలను అనుసంధానం చేసే ప్రక్రియ జరుగుతుంది. మనకు తెలియకుండానే ఎదుటి వ్యక్తులతో అది బంధాన్ని ఏర్పరుస్తుంది. తద్వారా వయసు రీత్యా వచ్చే మతిమరుపులాంటి సమస్యలు చుట్టుముట్టవు. సంగీతం, నృత్యం ఒకదానికి ఒకటి ఎలా అనుసంధానం అవుతాయో%ౌ% వాటిని కలుపుతూ సాగే బతుకమ్మ ఆటకూడా మానసిక, శారీరక ఆరోగ్యాలు రెండింటికీ వరప్రదాయినే!


# అసెంబ్లీ లో రేషన్ డీలర్ల గళం వినిపించాలి!

నిర్మల్ ఎమ్మెల్యేకు జిల్లా రేషన్ డీలర్ల వినతి...




**అక్షరవిజేత మామడ :** రేషన్ డీలర్ల పెండింగ్ కమిషన్ చెల్లించడంతో పాటు ప్రభుత్వం డీలర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చేలా అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ సోమవారం నిర్మల్ ఎమ్మెల్యే, భారతీయ జనత పార్టీ శాసన సభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డికి జిల్లా డీలర్ల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకవెళ్లారు. జిల్లా రేషన్ డీలర్ల అధ్యకుడు పతికె రాజేందర్, ప్రధాన కార్యదర్శి మౌలానా, అనంతుల రాజేందర్, ఆయా మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఉన్నారు.

# సాహితీ శిఖరం, మేరునగధీరం



తెలంగాణ మట్టిలో ప్రభవించిన అమూల్య రత్నం ఎస్వీ రామారావు. తన కలంతో, గళంతో గర్జించి తన అస్తిత్వాన్ని సాహిత్య లోకానికి చాటారు. సంస్థానాల ఖిల్లా అయిన పాలమూరు జిల్లాలోని శ్రీరంగాపురంలో జన్మించిన ఆయన వనపర్తి, హైదరాబాద్‌లలో విద్య నభ్యసించారు. ఉస్మానియా వర్సిటీలో ఆచార్యులుగా, శాఖాధిపతిగా, పాఠ్యప్రణాళికా విభాగపు అధ్యక్షులుగా, ఉత్తమ అధ్యాపకులుగా, పరిశోధకులుగా, విశిష్ట విమర్శకులుగా, తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలు చేశారు. అంతేకాదు, విమర్శనా విన్యాసంతో తన విశ్వరూపాన్ని ప్రదర్శించిన ప్రతిభా పరుసవేది ఆయన.నడిగడ్డ పులిబిడ్డ అయిన సురవరం ప్రతాపరెడ్డి స్ఫూర్తితో తెలంగాణ కవితాశక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన అపరచాణక్యుడు రామారావు. గడియారం రామకృష్ణ శర్మ గాంభీర్యాన్ని, విద్వత్ గద్వాల కవుల వైదుష్యాన్ని కూలంకషంగా గర్భీకరించుకున్న సుప్త చైతన్య విమర్శనా సూర్యుడై తెలుగు నేలను పులకింపజేశారు. ఆకారంలో వామనుడైనా విద్వత్తులో త్రివిక్రమార్కుడిగా విజృంభించి తెలంగాణ సాహిత్య శక్తిని బలంగా, సోదాహరణంగా ఆధారాలతో నిరూపించిన పరిశోధనా పారంగతుడు. సాహిత్య విద్యార్థులు సాధారణంగా కవిత్వం వైపు పరుగులు తీస్తుంటే రామారావు మాత్రం విమర్శ వైపు తన దృష్టిని సారించడం ఆయన వ్యక్తిత్వ వైవిధ్యానికి ప్రబల నిదర్శనం. తెలుగు సాహిత్యాభిమానంతో నిరంతరం సాహిత్య అధ్యయనం చేస్తూ పదిహేనేండ్ల వయస్సు నుంచే రామారావు తన రచనా ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. విరివిగా వ్యాసాలు రాస్తూనే, సినిమా విమర్శకులుగా తెలుగు, హిందీ సినిమాలకు చక్కటి సమీక్షలనందించారు. 'అన్వీక్షణం', 'సమవీక్షణం', 'అభివీక్షణం' పేరిట మూడు విశిష్ట వ్యాస సంపుటాలను తెలుగు సాహితీ లోకానికి అందించారు. ఈ వ్యాసాలన్నీ వివిధ సందర్భాలలో సాహిత్యానికి సంబంధించిన విభిన్న అంశాలపై అతనికి గల ప్రతిభా పాటవాలకు అద్దం పడుతున్నాయి. పక్షపాత బుద్ధితో, స్వార్థ చింతనతో తెలంగాణ కవులను కవిత్వాన్ని నిరాదరణకు గురిచేసిన సాహిత్య పరిశోధకుల ప్రాంతీయ వివక్ష వల్ల సిసలైన తెలంగాణ కవితా వైభవ ప్రభావాలు మరుగునపడ్డాయి. అలా మరుగునపడిన మాణిక్యాలను వెలికితీసిన విద్వాంసుడు ఎస్వీ. స్వాభిమానంతో, నిష్పక్షపాత బుద్ధితో తెలంగాణ సాహిత్య విద్వత్తును దేశానికి నిర్మొహమాటంగా ఎలుగెత్తి చాటి తెలంగాణ కవితా కోహినూరు వజ్రాలను పదునుపెట్టి పట్టాభిషేకం చేయించిన ప్రతిభావంతుడు. విశ్వవిద్యాలయంలో విద్యాబోధన సాగిస్తూ, పరిశోధకులకు మార్గదర్శనం చేస్తూనే కవులకు జరుగుతున్న అన్యాయానికి అంతర్మథనం చెంది తర్కబద్ధమైన నిశిత పరిశీలనా దృష్టితో తెలంగాణ సాహిత్య శక్తిని నిర్దిష్టమైన ఆధారాలతో సాహిత్య చరిత్రకు అంకురార్పణ చేశారు. జంట కవులమని వీరంగం తొక్కుతూ, తమను ఎదిరించే కవులే లేరని అహంభావంతో రెచ్చిపోయిన తిరుపతి వేంకటకవులు విద్వత్ గద్వాల సంస్థానానికి చేరి బుక్కపట్నం బాల సరస్వతి చేతిలో శృంగభంగం పొందిన ఉదంతం సాహిత్య లోకానికి సుపరిచితమే. తిరుపతి వేంకటకవుల నెదిరించగలిగిన విద్వాంసుల పుట్టినిల్లయిన గద్వాల ఘనచరిత్ర తెలుగు సాహిత్య చరిత్రలో సువర్ణాధ్యాయం వంటిది. ఆశు కవితా చక్రవర్తులు, అష్టభాషా నిష్ణాతులు, చిత్ర బంధశ్లేష కవితా పారంగతులను పోషించిన గద్వాల సాహిత్య ఘనకీర్తి మకుటాయమానమై విరాజిల్లినది. 'భైరవ తంత్రం' అనే తొలి సంస్కృత గ్రంథాన్ని రాసిన మంథాన భైరవుడు పాలమూరు వాసి అని లోకానికి చాటిన రామారావు అభినందనీయులు. సింహగిరి వచనాలు రాసిన కృష్ణమాచార్యులు పాలమూరు జిల్లావాసి అని తెలియజేయడం రామారావు పారదర్శక పరిశీలనకు సప్రమాణమైన ఉదాహరణ. అన్నం భట్టు అనే పండితులు తర్కశాస్త్ర గ్రంథాన్ని రచించారు. గోన బుద్ధారెడ్డి రంగనాథ రామాయణమనే ద్విపద కావ్యం రాశారు. ఇది తొలి తెలుగు రామాయణం. తొలి తెలుగు రచయిత్రి కుప్పాంబిక పాలమూరు వాసి అని తేల్చిచెప్పిన రామారావు నిశిత పరిశీలనా దృష్టికి నిలువెత్తు నీరాజనం. చిత్రభారతం రాసిన చెరిగొండ ధర్మన్న పాలమూరు వాస్తవ్యులని, ఉత్తర రామాయణం రచించిన కంకంటి పాపరాజు పాలమూరు వాస్తవ్యులని, అప్పకవీయమనే లక్షణ గ్రంథాన్ని రచించిన అప్పకవి పాలమూరు వాస్తవ్యులని రామారావు తేల్చిచెప్పారు. ఒకవైపు వర్సిటీ స్థాయిలో సాహిత్య విద్యార్థులకు పాఠాలను బోధిస్తూనే, పరిశోధన రంగానికి బాటలు వేశారు. పాలమూరు జిల్లా వ్యాప్తంగా సాహిత్య చైతన్య నిర్మాణం కోసం 'జ్యోతిర్మయి' అనే సాహిత్య సంస్థను స్థాపించి సభలు, సమావేశాలు నిర్వహించారు. కవి సమ్మేళనాలు, చర్చాగోష్ఠుల ద్వారా జిల్లా వ్యాప్తంగా సాహిత్య చైతన్య జ్యోతిలా వెలుగులీనుతూ నిరంతరం సృజనాత్మక భావాలను సాహిత్యవేత్తల గుండెలలో మేల్కొల్పుతూ వేగుచుక్కలా దిశానిర్దేశం చేసిన రామారావు సమకాలీన సాహిత్య మార్గనిర్దేశకులని చెప్పడంలో అతిశయోక్తి లేదు. జ్యోతిర్మయి సాహితీసంస్థ ద్వారా ప్రాచీన, అర్వాచీన సాహితీపరులు, కళాకారుల వివరాలను సేకరించడం, జిల్లాలోని పవిత్ర, చారిత్రక స్థలాల సమాచారం సేకరించి ప్రకటించడం ప్రధాన లక్ష్యాలుగా నిర్దేశించుకున్నారు. ప్రతిభావంతులైన ప్రతిష్ఠిత వ్యక్తులతో ప్రేరణాత్మకమైన ప్రసంగాలు ఇప్పించి యువ సాహితీవేత్తలను కవులుగా, కళాకారులుగా మలచడానికి ఎంతో కృషిచేశారు. వనపర్తిలో జ్యోతిర్మయి సంస్థ ప్రథమ వార్షికోత్సవంలో కవితా సంకలనం ఆవిష్కరింపజేశారు. 33 మంది కవుల కవితలను ప్రకటించారు. ఈ కవితా సంచికలో కేశవపంతుల రాసిన రావమ్మ భారతి, రమ్ము జ్యోతిర్మయీ స్వాగత గీతం ప్రచురింపబడింది. ఈ గ్రంథాన్ని నాటి ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రికి అంకితమిచ్చారు. ఈ కవితా సంకలనానికి డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి పీఠిక రాశారు. ద్వితీయ వార్షికోత్సవంలో కథా రచయితలను పరిచయం చేశారు. ఐదు కథల సంపుటిని ఆవిష్కరింపజేశారు. వల్లపురెడ్డి బుచ్చారెడ్డి-'పరాజితులు', కాచిరాజు శేషగిరిరావు-'మాయా మాలవగౌళ', పోల్కంపల్లి శాంతాదేవి-'సమర్పణ', ప్రభాకర్- 'సమానంతర రేఖలు', సి.నాగేశ్వరరావు- 'ఒకటి రెండుల మధ్య' కథల సంపుటాలు ప్రచురితమయ్యాయి. ద్వితీయ వార్షికోత్సవ సభలో సుప్రసిద్ధ కవులు గుంటూరు శేషేంద్రశర్మ, అరిపిరాల విశ్వం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తెలంగాణలో కవులే లేరని ఎగతాళి చేసిన కోస్తా విద్వాంసుల దురహంకారానికి అడ్డుకట్ట వేసి గోలకొండ చరిత పేరు మీదుగా సంకలనాలు వెలువరించి సవాలు విసిరిన తెలంగాణ తేజ విరాజితుడు, తెలంగాణ కవితా మర్మజ్ఞుడు సురవరం ప్రతాపరెడ్డిని, భాషాకోవిదుడు బూర్గుల రామకృష్ణారావును, కవి, సంస్కర్త, నిత్య చైతన్యశీలి గడియారం రామకృష్ణ శర్మను, పాలమూరు మట్టిలో పరిమళించిన తిరుమలరెడ్డి యశోదరెడ్డిని, దిగ్దంతుల వంటి ధీమంతులను కాకలు తీరిన కవి బ్రహ్మలనెందరినో అక్షరబద్ధం చేసిన సేద్యగాడు రామారావు. తెలుగుజాతి ఆయనకు రుణపడి ఉంటుంది. ఆయన సృష్టించిన సాహిత్యం నిత్య నూతనమై, సాహిత్య విద్యార్థులకు పరిశోధకులకు రాచమార్గమై, మార్గదర్శకమై నిలుస్తుందనడంలో సందేహం లేదు. రామారావు అంతర్నేత్రాలతో దర్శించిన అంశాలను నిష్పక్షపాతంగా, నిర్మొహమాటంగా, సూటిగా, సురచిరంగా, సున్నితంగా వివరించిన తీరు అనితర సాధ్యమైనది. రామారావు కీర్తి తెలుగు భాషామతల్లి కిరీటంలో కలికితురాయిగా నిలిచి కవులకు, పరిశోధకులకు, రచయితలకు నిరంతరం ప్రేరణగా నిలుస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. విలువైన సాహితీ సంపదను వెలికితీసి, వెలుగులోకి తెచ్చిన నిత్య తపస్వి. సాహితీప్రియుల మనసును చూరగొన్న ధన్యజీవికి హృదయపూర్వక నివాళులు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com